1 . 02. 2026

# వెలుతురు

VELTHURU TELUGU DAILY

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 238 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలి

గతంలో లాగా కాకుండా కేటాయింపులు పెరగాలి

అన్యయాం జరిగితే బిజెపి ఎంపిలదే బాధ్యత

మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్,జనవరి31 వెలుతురు:

కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో తెలంగాణను నిర్లక్ష్యం చేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానికి వివక్ష ఉందన్నారు. దానిని సరిదిద్ది

## నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్

ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రసంగం

ప్రవేశ పెట్టనున్న నిర్మలాసీతారామన్

ఆదాయపు పన్ను మినహాయింపులపైనే అందరి చూపు




న్యూఢిల్లీ,జనవరి31 వెలుతురు:

కేంద్రమంత్రి నిర్మలా సీతరామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం కాకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది. అయితే ఆదివారం ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక బ్జడెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బ్జడెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బ్జడెట్ ఉండనుందని సమాచారం. పన్నుల విషయంలో కీలక మార్పులు జరగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2026లో ఆదాయపు పన్ను నిబంధనలో పలు మార్పులు రానున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, సీనియర్ సిటిజన్లకు లాభం చేకూరేలా ఈ మార్పులను కేంద్రం తీసుకువస్తుందని సమాచారం. పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం, పన్ను విషయంలో భారాన్ని తగ్గించడం,

## మున్సిపల్ ఎన్నికలు మా ప్రభుత్వ పాలనకు రిఫరెండం

- పురపాలక ఎన్నికలను సెమీ ఫైనల్స్ గా భావిస్తున్నాం
- పదేళ్ల దొరలపాలనలో పేదలకు ఒరిగింది శూన్యం
- ఖమ్మం, మహబూబాబాద్, జనగాం జిల్లాల్లో విస్తృత ప్రచారం
- తొర్రూరు మున్సిపాల్టీని దత్తత తీసుకుంటా
- మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్/పాలేరు వెలుతురు జనవరి 31:

రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న పురపాలక ఎన్నికలను కాంగ్రెస్ ప్రభుత్వం సెమీ ఫైనల్స్‌గా భావిస్తోందని, ఈ ఎన్నికల్లో తమకు సరైన పోటీయే లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికల నేపథ్యంలో మంత్రి పొంగులేటి శనివారం కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. పాలేరు నియోజకవర్గంలోని ఏదులాపురం నుంచి ప్రారంభించి, మహబూబాబాద్ జిల్లా తొర్రూరు, వర్ధన్నపేట జనగాం మున్సిపాలిటీల్లో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. తొలుత ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 3, 4, 5, 6, 25వ వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల శంఖారావం పూరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై తీవ్రస్థాయిలో



## గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టిక్కెట్లు

స్థానికంగా గెలిచే వారికే పార్టీ అండ

రెబల్స్ బెడద లేకుండా చూసుకోండి

కాంగ్రెస్ నేతలకు సూచించిన సిఎం రేవంత్

హైదరాబాద్,జనవరి31 వెలుతురు:

మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలను కోరారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించింది. ఈ జూమ్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు

## గోదావరి పుష్కరాలకు సిద్ధం కండి

- పుష్కరఘాట్లు, రహదారుల విస్తరణపై దృష్టి
- త్వరితగతిన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి
- దేవాలయాల్లో వసతులపై దృష్టి పెట్టి ముందుకు సాగాలి
- రాష్ట్రంలో రోడ్ల నిర్వహణ మరమ్మత్తులకు పెద్దపీట
- 2036 ఒలింపిక్స్ నాటికి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దాలి
- విజన్ 2047 లక్ష్య సాధనలో భాగంగా వివిధ శాఖల అధికారులతో సిఎస్ సమీక్ష



హైదరాబాద్,జనవరి31 వెలుతురు:

వచ్చే సంవత్సరం జరిగే గోదావారి పుష్కరాలకు పుష్కర ఘాట్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ఇతర మౌలిక వసతుల కల్పనకు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. గోదావారి నది తీరంలో దాదాపు 69 ప్రాంతాలలో 74 పుష్కర ఘాట్లను గుర్తించామని అధికారులు తెలిపారు. త్వరితగతిన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి తగు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను సి.ఎస్ ఆదేశించారు. విజన్ 2047 లక్ష్య సాధనలో భాగంగా ఈ రోజు రెవెన్యూ, దేవాదాయ, పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీస్ లు, రవాణా, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలపై డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర



## కరీంనగర్ మేయర్, 3 చైర్మన్ పీఠాలు బీజేపీవే

- అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడమే మా లక్ష్యం
- గెలిచే చోట కార్యకర్తలకే సీట్లు ఇస్తున్నాం
- గెలిచే అవకాశం లేనిచోట మాత్రమే ప్రత్యామ్నాయ నేతలకు టిక్కెట్లు
- టిక్కెట్ రాని వారికి నామినేటెడ్, పార్టీ పదవులతో న్యాయం చేస్తాం
- తొందరపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు
- తప్పుడు ప్రచారాలు నమ్మకండి
- డివిజన్లలో అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి పార్టీని గెలించండి
- కరీంనగర్ కార్పొరేషన్ డివిజన్ ఇంఛార్జీలు, కన్వీనర్లు, కో కన్వీనర్ల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

కరీంనగర్ వెలుతురు జనవరి 31:

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠంతోపాటు 3 మున్సిపాలిటీల్లో చైర్మన్ స్థానాలను బీజేపీ విజయం కైవసం చేసుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని సర్వేల్లో వెల్లడైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

## సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘించిన పోలీసులు



- నందినగర్ ఇంటికి నోటీసులు ఎలా అతికిస్తారు
- అయినా మీకు విచారించే అధికారం లేదు
- ఎర్రవెల్లిలో అందుబాటులో ఉంటానని చెప్పాను
- నేరుగా నోటీసులు ఇవ్వకుండా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడ్డారు
- ఎసిపికి తనను విచారించే అధికారమే లేదు
- జూబ్లీహిల్స్ ఎసిపికి మాజీ సిఎం కెసిఆర్ లేఖ
- నేటి విచారణకు అందుబాటులో ఉంటానని వెల్లడి

హైదరాబాద్,జనవరి31 వెలుతురు:

జూబ్లీహిల్స్ ఏసీపీకి తనను విచారించే అధికార పరిధి లేదని మాజీ సిఎం కేసీఆర్ పేర్కొన్నారు. నోటీసుల జారీలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పోలీసులు ఉల్లంఘించారని ఆరోపించారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ఆరు పేజీల సుదీర్ఘ లేఖ రాశారు.



## మహా ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణం

శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నిక

కార్యక్రమానికి దూరంగా శరద్ పవార్, సుప్రియా సూలె

అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

## జిహెచ్‌ఎంసి బడ్జెట్కు ఆమోదం

రూ.11,460 కోట్ల బడ్జెట్ ప్రకటన

ఫిబ్రవరి 10తో ముగియనున్న పదవీకాలం




హైదరాబాద్,జనవరి31 వెలుతురు:

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలక మండలి

## మేడారంలో మార్పుకు నాంది, కాంగ్రెస్ ప్రభుత్వంతో సౌకర్యాల జాతర

రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో 'మోడల్ జాతర'గా సమ్మక్కసారలమ్మ

డా. రేఖ బోయలపల్లి ఉపాధ్యక్షురాలు తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్

హైదరాబాద్ వెలుతురు జనవరి 31:



సమ్మక్కసారలమ్మ మహాజాతర ఈసారి కేవలం భక్తి ఉత్సవంగా మాత్రమే కాకుండా, పాలన ఎలా ఉండాలో చూపించే ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచిందని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి అన్నారు. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మేడారం జాతరను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిందని ఆమె స్పష్టం చేశారు. రూ.300 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు మేడారం ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేశాయని, గతంలో ఎప్పుడూ లేని విధంగా

## రాష్ట్రాన్ని ఐదేళ్లు పట్టి పీడించిన జగన్

- పాస్ పుస్తకాలపై, రాళ్లపై జగన్ ఫోటోలు
- అందుకోసం 700 కోట్లు తగలేశారు
- ల్యాండ్ టైటిలింగ్ యక్ట్‌తో నల్లచట్టం
- కుప్పం పర్యటనలో మండిపడ్డ సిఎం చంద్రబాబు



## బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలి

కేటాయింపులు చేయాల్సి ఉంటున్నారు. తెలంగాణపై బడ్జెట్‌లో వివక్షత చూపిస్తే బీజేపీ ఎంపీలే బాధ్యత వహించాలని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఈ పార్లమెంటు తెలంగాణకు వెలుగులు తెస్తుందా..? , చీకటి ఇస్తుందా..? చూడాలని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రతిసారీ తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌లోనైనా తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు, ఉద్యమం పట్ల ప్రధాని నరేంద్రమోదీ వ్యతిరేకత ఉంటున్నారు. రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన వంటి తెలంగాణ ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ విషయంలో కేంద్రానికి, బీజేపీకి వివరిస్తారని గుర్తు చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్ర విద్యాసంస్థల స్థాపనకు మోదీ ప్రభుత్వం సహకరించాలని కోరారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు తెలంగాణకి వస్తే తాము గౌరవంగా కలుస్తున్నామని ప్రస్తావించారు. పక్క రాష్ట్రాలకి నిధులు కేటాయిస్తే తాము తప్పు పట్టడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## కరీంనగర్ మేయర్, 3 చైర్మన్ పీఠాలు బీజేపీవే

కుమార్ చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీజేపీని నమ్ముకుని కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకే టిక్కెట్ల విషయంలో అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. కరీంనగర్ కార్పొరేషన్ లో 80 శాతంపైగా టిక్కెట్లు వారికే నిర్ణయించినట్లు పేర్కొన్నారు. గెలిచే అవకాశం లేని మిగిలిన స్థానాల్లో మాత్రమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఆయా చోట్ల టిక్కెట్లు రాని బీజేపీ కార్యకర్తలు బాధపడాల్సిన అవసరం లేదన్నారు. నామినేటెడ్ పోస్టులతోపాటు పార్టీ పదవులిచ్చి వారికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. తొందరపడి ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని కోరారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు కరీంనగర్ లోని శుభం కన్వెన్షన్ లో కరీంనగర్ కార్పొరేషన్ డివిజన్ ఇంఛార్జీలు, కన్వీనర్లు, కో కన్వీనర్ల సమావేశం జరిగింది. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతామూర్తి, పార్టీ సీనియర్ నేతలు సాయిని మల్లేశం, గుజ్జ శ్రీను, ఇనుగొండ నాగేశ్వరరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులవల్లనేని స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి ఆగకూడదంటే బీజేపీకి ఓటేసి ఆశీర్వదించాలని కోరుతూ ఇంటింటికీ ప్రచారం చేయాలని కోరారు. మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొస్తానని చెప్పారు. కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేసే బాధ్యత కార్యకర్తలదేనన్నారు. టిక్కెట్ ఆశించి భంగపడిన కార్యకర్తలను సముదాయించి డివిజన్ లో బీజేపీ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేసేలా చూడాలని కోరారు.

## గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టిక్కెట్లు

మహేష్‌కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో తదుపరి కార్యాచరణపై పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు, నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వద్దు. భాజపా, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలి. ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే. రెబల్స్ విషయంలో మాట్లాడి సమన్వయం చేసుకోవాలి. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలి' అని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికల సర్వే నివేదికలను టీపీసీసీ చీఫ్ సీఎంకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ 90 శాతం స్థానాలను కైవసం చేసుకోవాలని రేవంత్ రెడ్డి టార్గెట్ నిర్దేశించారు. రెబల్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ఫిబ్రవరి 3 నుంచి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. తెలంగాణలో 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో జీహెచ్ఎంసీకి మినహాయింపునిచ్చారు. మొత్తం 2,996 వార్డులకు పోటీ జరగనుంది. ఈనెల 28 నుంచి ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. శనివారం నాడు నామినేషన్ల పరిశీలన జరుగనుంది. ఫిబ్రవరి మూడున నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. ఆ రోజు ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఫలితాలు వెలువడనున్నాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఫిబ్రవరి 1న హైదరాబాద్‌కు రానున్నారు. ఆయన వచ్చాక పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహించి మున్సిపల్ ఎన్నికలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించనున్నట్లు సమాచారం. ఆపై ఫిబ్రవరి 3 నుంచి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్న సీఎం.. పలు జిల్లాల్లో నిర్వహించే ప్రచార సభల్లో పాల్గొననున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

## మేడారంలో మార్పుకు నాంది,కాంగ్రెస్ ప్రభుత్వంతో సౌకర్యాల జాతర



రహదారులు, పార్కింగ్, దర్శన సౌకర్యాలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఇది కేవలం ఖర్చు కాదు భక్తుల పట్ల ప్రభుత్వ బాధ్యతకు ప్రతీక అని వ్యాఖ్యానించారు. ఆదివాసీ సంస్కృతిపై లోతైన అవగాహన కలిగిన స్థానిక మంత్రి సీతక్క గారి చొరవతో ప్రతి ఏర్పాటూ భక్తులకే కేంద్రంగా సాగిందని పేర్కొన్నారు. ఎండౌమెంట్స్ శాఖ సమర్థ నిర్వహణతో జాతర ప్రాంగణంలో ఎలాంటి అవ్యవస్థలు చోటు చేసుకోలేదన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు, డ్రోన్లు, సీసీటీవీలతో భద్రతను పటిష్టం చేయడం వల్ల లక్షలాది మంది భక్తులు ప్రశాంతంగా జాతరలో పాల్గొన్నారని చెప్పారు. మహిళా భద్రతకు తీసుకున్న చర్యలు తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్యాలను స్పష్టంగా చూపిస్తున్నాయని అన్నారు. "భక్తిని రాజకీయంగా వాడుకునే పాలన కాదు , భక్తులకు సేవ చేసే పాలన కాంగ్రెస్ పాలన. మేడారం జాతరలో అదే స్పష్టంగా కనిపించింది" అని డా. రేఖ బోయలపల్లి పేర్కొన్నారు.

## జిహెచ్ఎంసి బడ్జెట్కు ఆమోదం

2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. గ్రేటర్ పదవీకాలం ఫిబ్రవరి 10తో ముగియనుంది. ఈ నేపథ్యంలో శనివారం చివరి కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో వివిధ పార్టీల కార్పొరేటర్ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కేసీఆర్ హయాంలో జీహెచ్ఎంసీ అప్పుల పాలైందని, అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళన చేశారు. అయితే మేయర్ గద్వాల విజయలక్ష్మి నచ్చచెప్పడంతో ఇరు పార్టీల కార్పొరేటర్లు సర్దుమణిగారు. అనంతరం 2026-27 బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోద ముద్ర వేసింది. బడ్జెట్ పద్దుల్లో జీహెచ్ఎంసీకి వివిధ మార్గాల్లో వచ్చిన ఆదాయం : రూ.6,441కోట్లుగా చూపారు. ఇందులో జీహెచ్ఎంసీ ఖర్చు : రూ.4,057కోట్లు, రెవెన్యూ మిగులు : రూ.2,384 కోట్లు, జీహెచ్ఎంసీ రెవెన్యూ గ్రాంట్స్ : రూ.400 కోట్లుగా చూపారు. కొత్తగా విలీనమైన మున్సిపాలిటీల కోసం కేటాయింపులు: రూ.2,260 కోట్లుగా చూపారు. విలీనమైన 27 మున్సిపాలిటీల నుంచి వచ్చిన రెవెన్యూ : రూ.1,860 కోట్లుగా ప్రకటించారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ.. 'ఇది మా చివరి సమావేశం. భావోద్వేగంతో కూడుకున్నది. ప్రతి నిర్ణయం వెనుక మీ బాధ్యత కనిపించింది. ఉద్యోగులు, సిబ్బంది సమర్థంగా పని చేశారు. నగర అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిది. అంతా కలిసికట్టుగా పని చేశారు. ప్రజలకు మెరుగైన సేవల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. జాతీయ స్థాయిలో అవార్డులు, రివార్డులు లభించాయి. పదవి ముగిసినా నా బాధ్యత మరువను. నగరం మరింతగా అభివృద్ధి చెందేందుకు నా వంతు కృషి చేస్తాను' అని విజయలక్ష్మి వెల్లడించారు.

# మున్సిపల్ ఎన్నికలు మా ప్రభుత్వ పాలనకు రిఫరెండం

ధ్వజమెత్తారు. "గత దొరల పాలనలో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఆనాటి పాలకులు తమ అకౌంట్లు నింపుకోవాలని చూశారే తప్ప, సామాన్యుల సంక్షేమాన్ని గాలికొదిలేశారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని కుమ్మరించి, కేవలం కమిషన్ల కోసం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నేడు కళ్లముందే కూలిపోతోంది. ఇది వారి అవినీతికి నిదర్శనం కాదా?" అని ప్రశ్నించారు. రెండు సార్లు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను వంచించిన చరిత్ర వారిదని ఎద్దేవా చేశారు. గతంలో పంచాయితీ రాజ్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మంచి ఆధిక్యత వచ్చిందని, అదే ఫలితం ఇప్పుడు పురపాలికల్లో కూడా పునరావృతం కాబోతోందని అన్నారు. ప్రజలతో కలిసి మెలిసి మమేకమై పనిచేసే వారికే కాంగ్రెస్ టిక్కెట్లు ఇస్తున్నామని అన్నారు. తమతో కలిసి వచ్చే పార్టీలకు కాంగ్రెస్ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని అన్నారు. గతంలో ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు ప్రతి ఎన్నికను ప్రభుత్వ పనితీరుకు రిఫరెండం అని ప్రకటించి భంగపడ్డారని, ప్రతి ఎన్నికలలోను ప్రజలు వారిని తిరస్కరించారని గుర్తు చేశారు. ఈసారి కూడా ఆ దొరవారు భంగపడితే ఏం చేస్తారో చెప్పాలని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి



వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే మాటను నిలబెట్టుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. "మేము మాటలు చెప్పేవాళ్లం కాదు.. పనిచేసే వాళ్లం. రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టాం. అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలంతో పాటు రూ. 5 లక్షల సాయం అందిస్తాం" అని భరోసా ఇచ్చారు. ఉచిత బస్సు ప్రయాణం, 500లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయని, ఇవే తమ ప్రభుత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళు ,, రెవెన్యూ సంస్కరణలు మరియు సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలోకి వెళ్లాలంటే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పట్టు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పన, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ మరియు పౌర సేవలను వేగవంతం చేయడం కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతోనే సాధ్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తున్నాయని, ఈ ఎన్నికల్లో పార్టీ క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని జోస్యం చెప్పారు.

### తొర్రూరు మున్సిపాల్టీని దత్తత తీసుకుంటా: మంత్రి పొంగులేటి

ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తొర్రూరు మున్సిపాల్టీ పరిధిలో పర్యటిస్తూ ఈ తొర్రూరు మున్సిపాల్టీని తాను దత్తత తీసుకుంటానని ప్రకటించారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా ఉన్న తాను తన నియోజకవర్గంతో సమానంగా ఈ మున్సిపాల్టీని అభివృద్ధి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్నిసంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ ఎమ్మెల్యే, ఎంపీతో సహా అందరూ కాంగ్రెస్ వారేనని తొర్రూరు పురపాలికలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే ప్రగతి పథకాల అమలు మరింత సులువు అవుతుందన్నారు. ప్రభుత్వం పేదల పక్షపాతి అనే విషయం గడచిన రెండేళ్లలో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పాటు వివిధ పథకాలు స్పష్టం చేస్తున్నాయని చెబుతూ కాంగ్రెస్ అభ్యర్థి శ్రవణ్‌ను గెలిపించాలని మంత్రి పొంగులేటి కోరారు.

# సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘించిన పోలీసులు

క్రైమ్ నంబర్ 243/2024 విచారణకు సంబంధించి తన వివరణను ఈ లేఖలో వివరించారు. ముఖ్యంగా నందినగర్ నివాసం గోడపై నోటీసు అతికించడంపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. చట్ట విరుద్ధంగా నోటీసులు అతికించడం రాజ్యాంగ విరుద్ధమని కేసీఆర్ స్పష్టం చేశారు. 65 ఏళ్లు దాటిన వ్యక్తులను.. వారి నివాసం వద్దే విచారించాలని చట్టం చెబుతోందని గుర్తు చేశారు. తాను ప్రస్తుతం ఎర్రవల్లి నివాసంలో ఉంటున్నానని, అక్కడే విచారణ జరపాలని పోలీసులకు స్పష్టంగా తెలిపారు. ఈ సందర్భంగా సతేందర్ కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ కేసు తీర్పును లేఖలో ఉటంకించారు. ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న చిరునామాకు, సీఆర్పీసీ సెక్షన్ 160 కింద జారీ చేసే నోటీసులకు ఎలాంటి సంబంధం లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం నివసిస్తున్న చిరునామాలోనే విచారణ జరపాలని పార్లమెంట్ చట్టం స్పష్టంగా చెబుతోందని తెలిపారు. హరీష్ రావుకు జారీ చేసిన నోటీసుల విషయంలో పోలీసులు వేర్వేరు ప్రమాణాలు పాటిస్తున్నారని కేసీఆర్ విమర్శించారు. ఈ తరహా చర్యలు కోర్టు ధిక్కరణ కిందకు వస్తాయని హెచ్చరించారు. పోలీసుల తీరు తన వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బాధ్యతాయుతమైన పౌరుడిగా, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తి సహకారం అందిస్తానని కేసీఆర్ వెల్లడించారు. ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నందినగర్ నివాసంలోనే విచారణకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. అక్రమ పద్ధతిలో జారీ చేసిన నోటీసులను విస్మరించే హక్కు తనకు ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో తనకు సంబంధించిన నోటీసులన్నీ ఎర్రవల్లి చిరునామాకే పంపాలని పోలీసులకు సూచించారు. అలాగే ఏపీ హైకోర్టులోని వీడీ మూర్తి కేసు తీర్పును కూడా లేఖలో ప్రస్తావించారు. చట్టపరమైన అభ్యంతరాలున్నా తాను విచారణలో సిట్‌కు సహకరిస్తానని చెప్పారు. సిట్ పోలీసుల వైఖరి కోర్టు ధిక్కారం కిందకే వస్తుందని తెలిపారు. పోలీసుల తీరు నా వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించే విధంగా ఉందని వెల్లడించారు. కేసీఆర్ లేఖలో ఏం రాశారంటే.. 'సిట్ అధికారులు వ్యవహరించిన తీరు చట్టాలకి వ్యతిరేకం. సుప్రీంకోర్టు తీర్పులను తుంగలో తొక్కిన సిట్ అధికారుల తీరు. సిట్ అధికారులకి నోటీసు ఇచ్చే అధికారమే లేదు. ఇది నా రాజ్యాంగ హక్కులను కాలరాయడమే. మొన్న రెండుసార్లు సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులు చట్టవిరుద్ధం, చట్టాలను అతిక్రమించి ఇచ్చారు. మీరు ఇచ్చిన మొదటి నోటీసుకు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిజీగా ఉండటంవల్ల వేరే రోజు విచారణకు తేదీ ఇవ్వాలని చెప్పాను. దాంతోపాటు 65 ఏళ్ల పైబడిన వ్యక్తులను వారు నివసించే చోటనే విచారించాలని చెప్పే సెక్షన్ 160 అసఖఅ నిబంధనలను మీ దృష్టికి తెచ్చాను' అని పేర్కొన్నారు. 'తదుపరి నోటీసులన్నీ కూడా ఎర్రవల్లిలోని నా నివాసానికే పంపాలని చెప్పాను. కానీ, ఇది చెప్పిన తర్వాత కూడా గుర్తుతెలియని వ్యక్తులు మీ సంతకంతో ఉన్న లేఖను రాత్రి 9 గంటలకు నందినగర్ నివాసంలోని మా ఇంటి గోడకు అతికించినట్లు తెలుస్తోంది. ఆ లేఖ మీరే పంపినట్లయితే, మీ సూచనల మేరకే అతికించినట్లయితే, ఆ లేఖను తీవ్రంగా ఆక్షేపిస్తున్నాను. ఇది భారత రాజ్యాంగం, చట్టం, గౌరవ సుప్రీంకోర్టుల పట్ల మీకు ఏమాత్రం గౌరవం లేదు అనే విషయాన్ని సూచిస్తుంది. గతంలో సుప్రీంకోర్టు 'సతేంద్ర కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ' అనే కేసులో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వాట్సాప్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా నోటీసులు పంపడం చట్టబద్ధమైన పద్ధతి కాదని, చట్టం నిర్దేశించిన రీతిలోనే నోటీసులు ఇవ్వాలని పేర్కొంది. నోటీసులను వ్యక్తిగతంగా అందజేయాలి. కానీ మీరు కావాలనే చట్టాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారు. ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది' అని కేసీఆర్ తన లేఖలో సూచించారు. 'భవిష్యత్తు నోటీసులన్నీ ఎర్రవల్లికే పంపాలని చెప్పినప్పటికీ మీరు దాన్ని విస్మరించారు. కాబట్టి మీరు ఇచ్చిన రెండో నోటీసు చట్టబద్ధంగా అందలేదు, అది చెల్లదు. మీరు ఇచ్చిన నోటీసు నా రాజ్యాంగబద్ధ హక్కులను ఉల్లంఘించడమే. నేను మీ పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ, పొరుగు పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ నివసించడం లేదు. కాబట్టి మీకు నోటీసు ఇచ్చే అధికార పరిధి లేదు. ఈ నోటీసుతో నన్ను కట్టడి చేసే అధికారం లేదు. ఎలక్షన్ అఫిడవిట్‌లో, అసెంబ్లీ రికార్డులో ఉన్న అడ్రస్ ఆధారంగా ఎర్రవల్లిలో విచారించలేమని మీరు చెప్పడం సరికాదు. నోటీసు ఇచ్చే సమయానికి వ్యక్తి ఎక్కడ నివసిస్తున్నారు అన్నదే ముఖ్యం. నేను కొన్ని సంవత్సరాలుగా ఎర్రవల్లిలో నివసిస్తున్నాను అన్నది నిర్వివాద అంశం. అక్కడే నా స్టేట్‌మెంట్ రికార్డ్ చేయవలసిన బాధ్యత మీపై ఉన్నది' అని పేర్కొన్నారు.

# గోదావరి పుష్కరాలకు సిద్ధం కండి

సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ఉన్నతాధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. దేవాదాయ శాఖ పరిధిలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధి, సౌకర్యాల కల్పన, పరిపాలన వ్యవస్థ పై సమీక్షించారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. రాష్ట్రంలోని ఇతర ప్రముఖ దేవాలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, భక్తులకు అందిస్తున్న వసతులు, భద్రత, పారిశుద్ధ్యం, ప్రసాదాల పంపిణీ, రవాణా సౌకర్యాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా యాదగిరిగుట్ట, వేములవాడ, భక్తుల రద్దీ ఉండే ఇతర ఆలయాల్లో దర్శన క్యూల నిర్వహణ, పార్కింగ్, త్రాగునీరు, టాయిలేట్స్, పరిసరాల పరిశుభ్రత నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా చేనేత కళాకారులకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సహించాలని సూచించారు. రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ల శాఖ సమీక్షా సమావేశంలో భూ భారతి రికార్డుల నిర్వహణ, రైతులకు అందిస్తున్న సేవలు, భూ సర్వేలు, సబ్ రిజిస్ట్రార్ల కార్యాలయ భవనాల నిర్మాణం, ఇ-ఫైలింగ్, లైసెన్స్డ్ సర్వేయర్లు, 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యసాధన, తదితర అంశాలపై సమీక్షించారు. క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, సెట్విన్, రాష్ట్ర మ్యూజియమ్స్ అభివృద్ధి, ఆయా శాఖల పనితీరుపై సి.ఎస్ సమీక్షించారు. ప్రస్తుత కార్యక్రమాల అమలు స్థితి, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికల, తెలంగాణ 2047 విజన్ లక్ష్య సాధన పై విస్తృతంగా చర్చించారు. ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో రాబోయే 2036 ఒలింపిక్స్ నాటికి రాష్ట్రంలో అంతర్జాతీయ క్రీడాకారులను అధిక సంఖ్యలో తయారు చేసే విధంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ విధంగా క్రీడల అభివృద్ధికి యువతను గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడల వైపు మరింత ఆకర్షించే విధంగా విధానాలను రూపొందించాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. యువజన సర్వీసులు శాఖ ద్వారా అమలు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ శిక్షణ, యువత సంక్షేమ కార్యక్రమాలు లక్ష్య సాధనలో ఉండేలా పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. ముఖ్యంగా యువతలో క్రీడా ప్రతిభను గుర్తించి, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రోత్సహించే విధంగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. క్రీడాకారులకు అందిస్తున్న శిక్షణ, కోచింగ్ సదుపాయాలు, ప్రోత్సాహకాలు, అవార్డులు, ఆర్థిక సహాయంపై సమీక్ష జరిపి ప్రతిభావంతులైన క్రీడాకారులను మరింతగా ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎం కప్ వాట్సాప్ యాప్ ను ఆవిష్కరించారు. పర్యాటక రంగంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న చారిత్రాత్మక ప్రదేశాలను అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించాలని అన్నారు. రవాణా, రోడ్లు భవనాలు శాఖ సమావేశంలో రాష్ట్ర రహదారుల నిర్మాణం, నిర్వహణ, ప్రభుత్వ భవనాల నిర్మాణ పురోగతి, నాణ్యత ప్రమాణాలు, ప్రజలకు అందిస్తున్న సేవల సామర్థ్యం తదితర అంశాలపై ప్రధాన కార్యదర్శి సమగ్రంగా సమీక్షించారు. రహదారుల అభివృద్ధి రాష్ట్ర ఆర్థిక వృద్ధికి కీలకమని, ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలను అనుసంధానించే రహదారుల పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ విభాగంలో చేపట్టిన పలు ప్రభుత్వ ఆసుపత్రులు వరంగల్, ఎల్.బి.నగర్, ఆల్వాల్, సనత్ నగర్, న్యూ ఉస్మానియా, హైకోర్టు నూతన భవనం, భవన నిర్మాణ పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రవాణా శాఖకు సంబంధించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించాలని, వాహనాల నమోదు, డ్రైవింగ్ లైసెన్సులు, రహదారి భద్రత చర్యల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, సెర్ప్, మిషన్ భగీరథ శాఖల పనితీరు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, గ్రామ పంచాయతీల పనితీరు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పథకం అమలు పురోగతి, గ్రామీణ రహదారుల అభివృద్ధి, మహిళ సంఘాల బ్యాంక్ లింకేజ్, తదితర అంశాలపై సి.ఎస్ సమీక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. పథకాల అమలులో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పారదర్శకతను పాటించాలని అన్నారు. గ్రామాల్లో రానున్న వేసవి కాలంలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, వికాస్ రాజ్, ముఖ్యకార్యదర్శులు శైలజా రామయ్యర్, సందీప్ కుమార్ సుల్తానియా, ఎన్. శ్రీధర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, సెర్ప్ సీఈఓ దివ్య, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ శృతి ఓఝా, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హన్మంతు, దేవాదాయశాఖ డైరెక్టర్ ఎస్. హరీష్, డైరెక్టర్ స్పోర్ట్స్ సోనిబాలా దేవి, డైరెక్టర్ కల్చర్ నరసింహారెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్ లు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## కెసిఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు

- పోలీసుల అత్యుత్సాహం ఎవరి కోసం
- తెలంగాణ తెచ్చిన పెద్దాయననే అవమానిస్తారా
- ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

**హైదరాబాద్, జనవరి31 వెలుతురు:** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ రెండోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసును నందినగర్‌లోని ఆయన నివాసం గోడకు అతికించడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. తెలంగాణ సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంటి? కేసీఆర్ స్వయంగా తానుంటున్న నివాసం చిరునామాతో పోలీసులకు సమాధానం ఇచ్చిన తర్వాత కూడా.. ఆయన లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గోడకు నోటీసులు అంటించి పైశాచిక ఆనందం పొందడం దారుణం. ఇది అహంకారం కాకపోతే మరేమిటి! 65 ఏళ్లు దాటిన వ్యక్తులను వారుంటున్న నివాసం వద్దే విచారించాలన్న నిబంధనను కూడా పోలీసులు అతిక్రమిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అసలు పోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మీద అవగాహన ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. లేదా ముఖ్యమంత్రి చేతిలో కీలుబొమ్మల్లా ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులన్నీ ఛేదిస్తామని.. ప్రతి తప్పుడు పనిని వెలికితీసి తెలంగాణ ప్రజల ముందు పెడతామని తెలిపారు. బీఆర్ఎస్



ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ కొనసాగిస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సిట్ అధికారులు నోటీసులిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గేటుకు నోటీసులు అంటించి.. పైశాచిక ఆనందం పొందడం దారుణం' అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఇది కేవలం 'పైశాచిక ఆనందం' పొందడమేనని కేటీఆర్ విమర్శించారు. చట్టం, న్యాయంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, అక్రమ కేసులను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి చేస్తోన్న ప్రతి తప్పుడు పనిని ప్రజల ముందు పెడతామని, సమయం వచ్చినప్పుడు ప్రజలే బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు.

# ఉపాధ్యాయుల హక్కుల కోసం బిజెపి రాజీలేని పోరాటం


- పెండింగ్ డీఏ, పీఆర్సీ లను తక్షణమే ప్రకటించాలి
- రిటైర్మెంట్ ప్రభుత్వ ఉద్యోగుల ప్రయోజనాలను విడుదల చేయాలి
- తపస్ నూతన సంవత్సర క్యాలెండర్ 2026 ఆవిష్కరణలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య



**హైదరాబాద్ వెలుతురు జనవరి 31:**
హైదరాబాద్ నగరంలోని విద్యానగర్‌లో ఉన్న తపస్ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య శనివారం సహచర ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాట్లాడుతూ, తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పనిసరిగా పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. గత ఏడాది కాలంగా ప్రజాక్షేత్రంలోనూ, శాసనసభతో పాటు శాసనమండలిలోనూ బిజెపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పలుమార్లు గౌరవ స్పీకర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి ఉపాధ్యాయుల సమస్యలను తీసుకెళ్లామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్సీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ విడుదల వంటి కీలక అంశాలపై ఇటీవల హైదరాబాద్ ఇందిరా పార్కులో మహాధర్నా నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడే వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, మున్ముందు మరింత తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపట్టి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి బిజెపి అండగా నిలుస్తుందని ఎమ్మెల్సీ మల్క హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అధ్యక్షులు వోడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్యతో పాటు తపస్ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఈసారి తగ్గేదేలే..

**బరిలో దిగుతున్నాండ చావో రేవో చూసేస్తాం..!**
**మున్సిపోరులో నామినేషన్ల హవా**
**ప్రతి వార్డులో 6- 8 పోటీ దారులు**
**దూకుడు పెంచిన స్వతంత్రులు**
**మేమేం తక్కువ కాదంటున్న యువత**
**2,996 మున్సిపల్ వార్డులు**
**20,313 మంది అభ్యర్థులు**
**29,694 నామినేషన్లు దాఖలు**
**కాంగ్రెస్ పార్టీ 10,024**
**బీఆర్ఎస్ పార్టీ 7,556**
**భాజాపా- 5,457**
**ఎంఐఎం 576**
**బీఎస్పీ 326,**
**సీపీఎం 228**
**స్వతంత్రులు- 3745**




**హైదరాబాద్ వెలుతురు జనవరి 31:**
"ఈసారి తగ్గేదేలేడ పోటీలో దిగామంటే చావో రేవో చూసేదాక వెనకడుగు వేసేదేలే" అన్నట్టుగా రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల పోరు కొనసాగుతోంది. నామినేషన్ల దాఖలుతో రాష్ట్ర రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అధికారప్రతిపక్ష పార్టీలతో పాటు స్వతంత్రులు పెద్ద సంఖ్యలో బరిలోకి దిగడంతో, మున్సిపోరు ఉత్కంఠభరితంగా మారింది.

### నామినేషన్ల దాఖలివే

రాష్ట్ర వ్యాప్తంగా 2,996 మున్సిపల్ వార్డులకు గాను 20,313 మంది అభ్యర్థులు పోటీకి సిద్ధమయ్యారు. మొత్తం 29,694 నామినేషన్లు దాఖలు కావడంతో ఈ సారి పోరు ఎంత ఉత్కంఠ గా ఉండబోతుందో ఊహించనక్కర్లేదు. ఒక్కో వార్డులో సగటున 6 నుంచి 8 మంది అభ్యర్థులు పోటీ పడుతుండటంతో, ప్రతి చోట త్రిముఖచతుర్ముఖ పోరు తప్పదనే పరిస్థితి నెలకొంది. అధికార పార్టీలు అభివృద్ధి చేస్తామంటూ ఓట్లను తమవైపు మల్లించుకునే ప్రయత్నం ముమ్మరంగా సాగుతోంది. ప్రతిపక్షాలు మేమేం తగ్గం, ఎండగట్టి ఒడగొడతామంటున్నాయి.

### పార్టీల మధ్య నువ్వా- నేనా అన్న పోరు

ప్రధాన రాజకీయ పార్టీలు తమ బలాన్ని చాటుకునే ప్రయత్నంలో భారీగా నామినేషన్లు దాఖలు చేశాయి. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 10,024 నామినేషన్లు, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ 7,556 నామినేషన్లు,భారతీయ జనతా పార్టీ 5,457 నామినేషన్లు, అదే సమయంలో చిన్న పార్టీలూ తక్కువేం కాదన్నట్టుగా బరిలో నిలిచాయి. ఆల్ ఇండియా మజ్లిస్-ఇ-ఇత్తెహాద్-ఉల్-ముస్లిమీన్ (ఎంఐఎం) 576,బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) 326, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) (సీపీఎం) 228 నామినేషన్లతో పోటీని మరింత ఉత్కంఠ భరితంగా మార్చాయి.

### అభ్యర్థులకుగానూ యువతకే పెద్దపీట

యువత రాజకీయాల్లోకి రావాలనే ధృడ సంకల్పం యువతలో బలంగా నాటుకుంది. ఇదే తరుణంలో పార్టీలు తమకు మద్దతు ఇవ్వకున్న పోటీలో నిలబడతామని ముందుకు వస్తున్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో యువ ప్రతినిధుల సంఖ్య గణనీయంగా పెరగడం రాజకీయ వర్గాలను ఆకర్షించింది. అదే ట్రెండ్ మున్సిపల్ ఎన్నికల్లోనూ కొనసాగనుందని అంచనా. ఈసారి బరిలో నిలిచే అభ్యర్థుల్లో యువత సంఖ్య అధికంగా పెరిగింది. స్థానిక సమస్యలు, గత రాజకీయ నాయకుల పాలన యువతలో పోటీకి అధికంగా ప్రేరేపించాయనే వార్తలు వినిపిస్తున్నాయి.

### స్వతంత్రుల దూకుడు

ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థుల హవా స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 3,745 మంది స్వతంత్రులు నామినేషన్లు దాఖలు చేయడం గమనార్హం. ఇతర రిజిస్టర్డ్ పార్టీల నుంచి మరో 1,645 నామినేషన్లు అందాయి. స్థానిక సమస్యలు, వ్యక్తిగత పట్టుబలం ఆధారంగా పోటీ జరుగుతుందన్న సంకేతాలు స్పష్టమవుతున్నాయి.

### నామినేషన్ల పరిశీలన అప్పీల్ ఛాన్స్

నేడు నామినేషన్ల పరిశీలన చేపట్టనునట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) వెల్లడించింది. తిరస్కరణకు గురైన నామినేషన్లపై అభ్యర్థులకు అప్పీల్ చేసే అవకాశం కల్పించింది. రేపు అప్పీల్‌లు స్వీకరించి, ఫిబ్రవరి 2న పరిశీలన, ఫిబ్రవరి 3న తుది అభ్యర్థుల జాబితా విడుదల చేయనుంది.

### మున్సిపోరు హాట్‌టాపిక్

నామినేషన్ల సంఖ్య, అభ్యర్థుల ఉత్సాహం చూస్తే ఈసారి మున్సిపల్ ఎన్నికలు కేవలం స్థానిక పాలనకే కాదు, పార్టీల ప్రతిష్ఠకు పరీక్షగా, భవిష్యత్ రాజకీయాలకు దిశానిర్దేశం చేసే పోరుగా మారనుంది.

### పోటీలో దిగిన ప్రతి అభ్యర్థి నోట వినిపిస్తున్న మాట ఒక్కటే

"చావో రేవోడ ఈసారి గెలవాల్సిందే..! నని చెబుతున్నారు. ఎంత ఖర్చయినా వెనకడుగు వేసేదేలే బరిలో నిలవాల్సిందే అంటున్నారు. పోటీలు ఎవరిని వరిస్తాయి. ఏ పార్టీకి పట్టం కట్టబోతున్నారన్నది ఫిబ్రవరి 13 వరకు వేచి చూడాల్సిందేనని నిపుణులు చెబుతున్నారు.

# నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్

పారదర్శకత, డిజిటల్ పన్ను వ్యవస్థను ఎంచుకోవడానికి ఎక్కువ మందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బడ్జెట్ ఉండనుందన్న వార్తలు వస్తున్నాయి. పాత ఆదాయపు పన్ను చట్టం 1961 నుంచి.. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 వరకు సరళమైన పరివర్తనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. సత్వర పన్ను వాపసులు, సరళీకృత సమ్మతి కీలక లక్ష్యాలుగా ఉండనున్నాయని సమాచారం. వార్షిక సమాచార ప్రకటన, పన్ను చెల్లింపుదారుల సమాచార సారాంశం వంటి వ్యవస్థలు పన్ను దాఖలును సులభతరం చేశాయి. డిజిటల్ వ్యవస్థను మరింత నమ్మదగినదిగా, పారదర్శకంగా మార్చడంపై బడ్జెట్ 2026 దృష్టి సారించే అవకాశముంది. ఏఐని సరిగ్గా ఉపయోగించినట్లయితే పన్ను రిటర్న్‌లను ఆటోమేటిక్‌గా దాఖలు చేయొచ్చని, లోపాలను తగ్గించవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడు తున్నారు. పన్ను వాపసుల కోసం రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ కూడా సాయపడనుంది. ఆదాయపు పన్ను కేసుల వేగవంతమైన పరిష్కారంపై ప్రాధాన్యం, క్రిప్టో, డిజిటల్ ఆస్తులపై స్పష్టమైన నియమాలకు ఉపయోగ పడుతుంది. మరోవైపు.. కొత్త పన్ను విధానం వచ్చినప్పటికీ కొన్ని అంశాల్లో పాత పన్ను విధానం అందుబాటులో ఉంటుందని సమాచారం. ముఖ్యంగా గృహ రుణాలు, బీమా ప్రీమియంలు, పదవీ విరమణ పొదుపులు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన పన్ను తగ్గింపులకు సంబంధించి పాత విధానాలే ఉంటాయని తెలుస్తోంది. బాగా పన్ను రాయితీ కలిగిన వారు పాత పన్ను విధానం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగించవచ్చు. అయితే తక్కువ పన్ను మినహాయింపులు ఉన్న వ్యక్తులు కొత్త విధానాన్ని మరింత ఆకర్షణీయంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు. సరైన విధానాన్ని ఎంచుకోవడం ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఒక ముఖ్యమైన నిర్ణయం అవుతుంది. విద్యా, గృహ ఖర్చులు, రోజువారీ జీవన వ్యయాలను నిర్వహించే కుటుంబాలకు ఈ మార్పులు ఆర్థికంగా ఊపిరి పీల్చుకునే అవకాశాన్ని అందించవచ్చు. 2026లో ఆదాయపు పన్ను నియమాల మార్పు నుంచి సీనియర్ సిటిజన్లు కూడా ప్రయోజనం పొందవచ్చు. ముఖ్యంగా పెన్షన్ ఆదాయం, వాటి వడ్డీ ఆదాయాలపై సరళీకృత పన్ను విధించడం ద్వారా పన్ను దాఖలును సులభతరం చేస్తాయి. ఏది ఏమైనప్పటికీ.. ట్యాక్స్ ప్లేయర్లకు కేంద్రం శుభవార్త చెప్పనుందని ఆర్థిక నిపుణులు బలంగా చెబుతున్నారు. గత సంవత్సరం ప్రవేశ పెట్టిన పన్ను విధానం పెద్దగా ప్రయోజనకారిగా లేదన్న విమర్శలు వచ్చాయి.

# మహా ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణం

**ముంబై,జనవరి31 వెలుతురు:**
నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత, రాజ్యసభ ఎంపీ, దివంగత అజిత్ పవార్ సతీమణి సునేత్ర పవార్ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా శనివారంనాడు ప్రమాణస్వీకారం చేశారు. ముంబైలోని లోక్‌భవన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, మరో ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, మహాయుతి మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఎన్‌సీపీ నేతలు శరద్ పవార్, ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. సునేత్ర పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో రాష్ట్రంలో ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె గుర్తింపు పొందారు. అజిత్ పవార్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించడంతో ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం పగ్గాలను సునేత్ర చేపట్టారు.విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్ ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు. రాజ్యసభ ఎంపీ అయిన ఆమె శనివారం ఉదయం ముంబైలోని విధాన్ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ ఎన్సీపీ ఎమ్మెల్యేలతో సునేత్రా పవార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమెను ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజ్యాంగం ప్రకారం శాసన సభ లేదా శాసన మండలికి ఎన్నిక కాని వ్యక్తి కూడా మంత్రి పదవి చేపట్టవచ్చు. అయితే ఆ వ్యక్తి ఆరు నెలల్లోగా శాసనసభ సభలేదా శాసనమండలి సభ్యుడిగా ఎన్నికవ్వాలి. దీనికి ముందు, శనివారం ఉదయం ఎన్‌సీపీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర పవార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లెజిస్లేటివ్ బిల్డింగ్‌లో జరిగిన సమావేశంలో సునేత్ర పేరును ఎమ్మెల్యే దిలీప్ వాల్సే పాటిల్ ప్రతిపాదించగా, ఎన్‌సీపీ మంత్రి ఛగన్ భుజ్‌బుల్ బలపచారు. అనంతరం ఏకగ్రీవంగా పార్టీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర ఎన్నికయ్యారు. సునేత్ర పవార్ డిప్యూటీ సీఎం పదవితో చేపట్టంతో అజిత్ పవార్ చేపట్టిన శాఖలను కూడా ఆమెకు అప్పగించనున్నారని తెలుస్తోంది. అయితే అజిత్ పవార్ చేతిలోని ఆర్థిక శాఖను మాత్రం ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తన వద్దే ఉంచుకోనున్నారని, దీనికి బదులుగా మరో శాఖను ఆమెకు అప్పగిస్తారని తెలుస్తోంది. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సునేత్ర పవార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఈ బాధ్యతలు చేపట్టిన తొలి మహిళగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, దివంగత అజిత్‌దాదా పవార్ కలలను సాకారం చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తారనే నమ్మకం తనుకుందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# శంషాబాద్‌లో భారీగా గంజాయి స్వాధీనం

**హైదరాబాద్,జనవరి31( వెలుతురు):**
శంషాబాద్ విమానాశ్రయంలో డీఆర్ఐ అధికారులు శనివారం మధ్యాహ్నం భారీగా విదేశి డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేసిన అధికారులు వారి వద్ద నుంచి రూ. 9.5 కోట్ల విలువైన 27 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ట్రాలీ బ్యాగుల్లో ఉంచి తరలిస్తుండగా పట్టుకున్నారు. నలుగురు విదేశాల నుంచి వచ్చిన నలుగురితో పాటు గంజాయిని తీసుకు వెళ్లేందుకు వచ్చిన మరో ముగ్గురిని డీఆర్ఐ అధికారులు అరెస్టు చేశారు. వీరిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బంతిపూల వనంలో గంజాయి మొక్కలు

- దేవాలయ ప్రాంగణలంలో పెంచుతున్న పూజారి

**సంగారెడ్డి,జనవరి31( వెలుతురు):**
ఆయన ఒక పూజారి. అయితేనేం...ఏకంగా బంతిపూల వనంలో గంజాయి మొక్కలు పెంచాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆ బంతిపూల వనంపై రైడ్ చేసి పట్టుకున్నారు. బంతి మొక్కల నడుమ ఉన్న గంజాయి మొక్కలను చూసి ఖంగుతిన్నారు. ఆ గంజాయి మొక్కలు అన్నింటినీ పీకి విలువ కట్టారు. వాటి విలువ సుమారుగా రూ.70 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని పంచగం గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని దేవాలయం ప్రాంగణంలోగల బంతిపూల మొక్కల్లో పూజారి ఈ గంజాయి మొక్కలను పెంచారు.



# సంపాదకీయం..

# బడ్జెట్ అంటేనే..పన్నులు, రాయితీలు..కోతలు..!

బడ్జెట్ అంటేనే..పన్నులు, రాయితీలు..కోతలు..కేటాయింపులు అన్న సంగతి తెలిసిందే. అయితే ఎన్ని బడ్జెట్లు వచ్చినా సగటు భారతీయుడి బతుకుమారడం లేదు. ఉద్యం రాక కొందరు, చేసిన అప్పులు తీర్చ లేక కొందరు..పంటలకు గిట్టుబాటు లేక కొందరు రైతులు..పంటల కోసం చేసిన అప్పులు తీర్చలేక మరికొందరు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశంలో మౌళికంగా మార్పులు తీసుకుని వచ్చేలా బడ్జెట ప్రభావం చేయలేకపోతోంది. అనేక విధాలుగా చేసే అవకావం ఉన్నా ప్రభుత్వాలు అచేతనంగా ఉంటున్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోని బడ్జెట్లు ఎన్ని ప్రవేశ పెట్టినా భారత్ ఆర్థిక ప్రగతి గొర్రతోక బెత్తెడే అన్న చందంగా ఉండిపోతోంది. యన అరథిక వ్యవస్థలను అర్థం చేసుకోలేక పోతున్నారు. వచ్చే సంపదను వృధా చేస్తున్నారు. ప్రధానంగా రాజకీయంగా వారి దుబారా ఖర్చులకు ఎక్కువ మొత్తం వృదా అవుతోంది. రాజకీయ నేతల జీతాలు, పెన్షన్ల, విమాన ప్రయాణాలు, అద్దెలు, అలవెన్సులు ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాండంత జాబితా తయారవుతుంది. వీటిలో కోతపెట్టే పని ఏ బడ్జెట్ చేయలేక పోయింది. మోడీ గత 12 ఏళ్లుగా కూడా ఈ పనిచేయలేదు. ఇకముందు చేస్తారన్న గ్యారెంటీ లేదు. రాజకీయ నాయకుల విలాసాలకు ప్రజల డబ్బు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ప్రజలేమో అధికర ధరలు, పన్నులు, అప్పులతో తిప్పలు పడుతున్నారు. ఇక బడ్జెట్ విషయానికి వస్తే...గతంలో.. సంప్రదాయకంగా ఫిబ్రవరి చివరి రోజున సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను ప్రవేశపెట్టేవారు. ఇంగ్లాండ్, భారత్ లలో ఒకేసారి ప్రకటనలు చేయగలిగే వలసరాజ్యాల యుగం నాటి సంప్రదాయంగా ఈ సమయం ఉంది. అయితే భారతదేశం లండన్ సమయం కంటే 4 గంటల 30 నిమిషాలు ముందుంది. కాబట్టి ఇండియాలో సాయంత్రం 5




గంటలకు బడ్జెట్ ను సమర్పించడం వల్ల యూకేలో మరుసటి రోజు ఉదయం పూట జరుగుతుంది. అయితే 1999లో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా ఉదయం 11 గంటలకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి.. తొలిసారి సమయాన్ని మార్చారు. అప్పటి నుంచి బడ్జెట్‌లను ఉదయం 11 గంటలకు ప్రవేశపెడుతున్నారు. ఒకప్పుడు బడ్జెట్‌ను ఫిబ్రవరి నెల చివరి రోజున ప్రవేశపెట్టేవారు. ఇది బ్రిటీష్ కాలం నుంచి వస్తున్న ఆచారం. అయితే 2017లో మోదీ ప్రభుత్వం ఈ పాత సంప్రదాయాన్ని మార్చేసింది. నాటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. మన దేశంలో కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న మొదలవుతుంది. ఫిబ్రవరి చివరలోబడ్జెట్ ప్రవేశపెడితే, దానిపై చర్చలు ముగిసిన.. నిధులు విడుదలయ్యే సరికి మే లేదా జూన్ నెల వచ్చేది. దీనివల్ల కొత్త పథకాలు ప్రారంభం కావడానికి ఆలస్యమయ్యేది. అందువల్ల ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెడితే.. ఏప్రిల్ 1 నాటికి అన్ని పక్రియలు పూర్తవుతాయి. 2017 నుంచి ఈ కారణంతోనే ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశ పెడుతున్నారు. ఇకపోతే దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆదివారం నాడు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. ఫిబ్రవరి 1 ఆదివారం అయినా సంప్రదాయం మేరకు బడ్జెట్ ప్రతిపాదనలకు పార్లమెంట్ సిద్దంగా ఉంది. వరుసగా 9వసారి ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ ను ప్రవేశపెడతారు. ఆదాయపు పన్ను స్లాబ్‌లలో ఏవైనా మార్పులు ఉంటాయా? అని మధ్యతరగతి ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని పెంచుతారని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రకటనలు మీ భవిష్యత్తు పొదుపు, పన్ను బాధ్యతలపై నేరుగా ప్రభావం చూపుతాయి. గ్యాస్ సిలిండర్ ధరల సవరణ ప్రతి నెల ఒకటో తేదీన ఆయిల్ కంపెనీలు ఎల్‌పీజీ ధరలను సమీక్షిస్తాయి. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరల్లో వస్తున్న మార్పుల వల్ల ఫిబ్రవరి 1 ఉదయం 6 గంటలకే కొత్త ధరలు వెల్లడికానున్నాయి. కమర్షియల్ సిలిండర్లతో పాటు డొమెస్టిక్ గ్యాస్ ధరలు తగ్గుతాయా లేదా పెరుగుతాయా అనేది నేడు తేలిపోతుంది.బ్యాంకింగ్, సేవింగ్స్ ఖాతాల్లో మార్పులు ఫిబ్రవరి 1 నుంచి ఐసీఐసీఐ , హెచ్‌డిఎఫ్‌సి వంటి ప్రధాన బ్యాంకులు తమ సేవా రుసుములను మార్చుతున్నాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్లు, రెంట్ పేమెంట్స్‌పై అదనపు ఛార్జీలు , మినిమమ్ బ్యాలెన్స్ మెయింటెనెన్స్ నియమాలు మారబోతున్నాయి. కొన్ని బ్యాంకులు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను కూడా సవరించే అవకాశం ఉంది. ఇవన్నీ ఇలావుంటే దేశ ద్రవ్యలోటు 2025 డిసెంబరు చివరకు రూ.8.55 లక్షల కోట్లుగా నమోదైంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు, జీడీపీలో 4.4శాతం లేదా రూ.15.69 లక్షల కోట్లుగా ఉండొచ్చని కేంద్రం అంచనా వేసింది. ఈ అంచనాల్లో తాజా గణాంకాలు 54.5 శాతానికి సమానం. 2024-25 ఇదే సమయంలో ద్రవ్యలోటు బడ్జెట్ లక్ష్యంలో 56.7 శాతంగా ఉంది. ప్రభుత్వ ఆదాయ, వ్యయాల వ్యత్యాసాన్ని ద్రవ్యలోటుగా పరిగణిస్తారు. కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ గణాంకాల ప్రకారం.. డిసెంబరు చివరకు ప్రభుత్వానికి రూ.25.25 లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. బడ్జెట్ అంచనాల్లో ఈ మొత్తం 72.2 శాతానికి సమానం. ఇందులో రూ.19.39 లక్షల కోట్లు పన్నుల రూపేణ, రూ.5.39 లక్షల కోట్లు పన్నేతర ఆదాయంగా లభించింది. రుణ రహిత పెట్టుబడి సాధనాల్లో రూ.46,047 కోట్లు సమకూరాయి. ఏప్రిల్- డిసెంబరు నెలల్లో పన్ను ఆదాయంలో వాటా రూపేణ రాష్ట్రాలకు రూ.10.38 లక్షల కోట్లు బదిలీ చేశారు. 2024-25 ఇదే కాలంలో బదిలీ చేసిన మొత్తం కంటే ఇది రూ.1.37 లక్షల కోట్లు అధికం. ఏప్రిల్-డిసెంబరులో మొత్తం ప్రభుత్వ వ్యయాలు రూ.33.8 లక్షల కోట్లకు చేరాయి. బ్జడెట్ అంచనాల్లో ఇవి 66.7 శాతానికి సమానం. ఇందులో రూ.25.93 లక్షల కోట్లు రెవెన్యూ వ్యయాలు కాగా.. రూ.7.87 లక్షల కోట్లు పెట్టుబడి వ్యయాలు. రెవెన్యూ వ్యయాల్లో రూ.9.11 లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకు, రూ.3.17 లక్షల కోట్లు ప్రధాన రాయితీలకు వెచ్చించారు. ఇంతగా లోటు ఉన్నప్పటికీ ఆదాయం బాగానే ఉంటోంది. అంటే వృధా ఖర్చుల కారణంగా ద్రవ్యలోటు పెరుగుతోంది. దీనికి నిర్మలమ్మ సమాధానం బడ్జెట్‌లో లభిస్తుందా లేదా అన్నది చూడాలి. వృధాఖర్చుల, అనవసర పథకాలు వంటివన్నీ పక్కన పెడితే తప్ప దేశం గట్టెక్కదు.

## సొంతింటి కల ఎలాగటూ లేదు

**- అద్దె వ్యవస్థలో అయినా మార్పులు ఆశించవచ్చా**


**- బడ్జెట్ లో వెసలుబాటుకు సామాన్యలు ఎదురుచూపు**

**న్యూఢిల్లీ,జనవరి31( వెలుతురు):**

మన దేశంలో సొంత ఇల్లు కొనడం అనేది ఒక కల. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగ రీత్యా ఒక నగరం నుండి మరో నగరానికి మారే వారి సంఖ్య పెరుగుతోంది. అందుకే ఇప్పుడు అందరి చూపు 'రెంటల్ హౌసింగ్' పై పడింది. రాబోతున్న బడ్జెట్ పై సామాన్యుల నుండి డెవలపర్ల వరకు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ముఖ్యంగా అద్దె ఇళ్ల మార్కెట్ ను ఒక పద్ధతిలోకి తీసుకురావడానికి కేంద్రం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందనేది ఇప్పుడు చర్చగా మారింది. దీనికితోడు దేశంలో గృహనిర్మాణరంగ వ్యయం విపరీతంగా పెరిగింది. స్టీల్, సిమెంట్, ఇతర వస్తువుల ధరల కారణంగా సొంతింటి కల సామాన్యుడు నెరవేర్చుకోలేక పోతున్నాడు. దీంతో అద్దె ఇళ్లే గతవుతున్నాయి. ఈ అద్దెలు నగరాల్లో విపరీతంగా ఉంటున్నాయి. ప్రస్తుతం మన దేశంలో అద్దె ఇళ్ల మార్కెట్ అంతా అసంఘటితంగా ఉంది. దీనిని ఒక ప్రొఫెషనల్ బిజినెస్ గా మార్చాలని నిపుణులు కోరుతున్నారు. 'బిల్డ్-టు-రెంట్' ప్రాజెక్టు లకు బడ్జెట్లో ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తారని బిల్డర్లు ఆశిస్తున్నారు. నిర్మాణ రంగంలో వాడే మెటీరియల్‌పై ఉ÷ తగ్గించడం ద్వారా అ÷-దదె ఇళ్ల ధరలు తగ్గే అవకాశం ఉంది. దీనివల్ల సామాన్యులకు తక్కువ ధరకే మంచి వసతులున్న ఇళ్లు లభిస్తాయి. ఈ సారి బడ్జెట్ లో ఈ పన్ను విధానాన్ని సరళతరం చేస్తే.. సామాన్యులు కూడా ధైర్యంగా పెట్టుబడులు పెడతారు. దీనివల్ల డెవలపర్ల వద్ద నగదు లభ్యత పెరిగి, మరిన్ని అద్దె ఇళ్ల ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయి. అద్దె కడితే లోన్ రావడం ఈజీ అవుతుందా? చాలా మంది యువ వృత్తి నిపుణులు తమ సంపాదనలో 30 నుండి 40 శాతం అద్దెకే ఖర్చు చేస్తారు. ఇకపోతే గృహనిర్మాణ రంగానికి భారీగా రాయితీలు ఇవ్వాల్సి ఉంది. అప్పుడే సొంతింటి కల నిజం అవుతుంది.

## నేటి బడ్జెట్ నిర్మలమ్మకు ప్రత్యేకం

**- ఒకే ప్రధాని దగ్గర ఆర్థిక మంత్రిగా రికార్డు**



**న్యూఢిల్లీ,జనవరి31( వెలుతురు):**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న ఆదివారం కేంద్ర బడ్జెట్ 2026-27ను ప్రవేశపెట్టనున్నారు. ఈ ఏడాదితో ఆమె వరుసగా తొమ్మిదో సారి బడ్జెట్ ప్రవేశ పెట్టడం ద్వారా మహిళా ఆర్థికమంత్రిగా రికార్డు సాధించనున్నారు. ఇది భారతదేశ పార్లమెంటరీ, ఆర్థిక చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయి. గతంలో మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ అత్యధిక బడ్జెట్లను(10) ప్రవేశపెట్టిన రికార్డును కలిగి ఉన్నారు. అయితే ఆయన వరుసగా కాకుండా.. వేరు వేరు ప్రధానుల హయాంలో ప్రవేశపెట్టారు. అయితే నిర్మలమ్మ బడ్జెట్‌లో మెరుపులు ఉంటాయా...కొరడా దెబ్బలు తప్పవా అన్న దాని కోసం దేశం ఎదురు చూస్తోంది. ప్రపంచ ఆర్థిక మందగమనం నేపథ్యంలో బడ్జెట్‌పై ఊహాగానాలు చెలరేగుతున్నాయి. 1959-64లో ఆర్థిక మంత్రిగా మొరార్జీ దేశాయ్ మొత్తం 6 బడ్జెట్ లను, 1967-69 మధ్య 4 బడ్జెట్ లను సమర్పించారు. మాజీ ఆర్థిక మంత్రులు పి.చిదంబరం తొమ్మిది, ప్రణబ్ ముఖర్జీ ఎనిమిది బడ్జెట్ లను సమర్పించారు. వీరిద్దరూ వేరు వేరు ప్రధానుల హయాంలలో ఈ బడ్జెట్ లను ప్రవేశ పెట్టారు. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో వరుసగా 9బడ్జెట్ లను ప్రవేశపెట్టి.. ఒకే ప్రధాని హయాంలో అత్యధిక బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రిగా సీతారామన్ చరిత్ర సృష్టించనున్నారు. 2020 ఫిబ్రవరి 1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రజెంటేషన్ 2 గంటల 42 నిమిషాల పాటు చేసి అత్యంత పొడవైన బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డును నెలకొల్పారు. ఆ సమయంలో ఇంకా రెండు పేజీలు మిగిలి ఉండగానే తన ప్రసంగాన్ని ముగించారు. 1977లో హిరుభాయ్ ముల్జీభాయ్ పటేల్ చేసిన తాత్కాలిక బ్జడెట్ ప్రసంగం ఇప్పటివరకు అతి చిన్నదిగా ఉంది. ఇందులో 800 పదాలు మాత్రమే ఉంటాయి.

## కలికితురాయి ఆమె మనోధైర్యానికి మారుపేరు

**- నిజాయితీకి నిప్పు కనిక, చెదరని చిరునవ్వుకు కలల్ని కట్టిన స్వప్నం.**

**- గుండె ధైర్యానికి మానవరూపం,**

**- సాయానికి మదర్ తెరిసా, ఉద్యమానికి ఉక్కుకనిక**

**- పోరాటానికి పుట్టిన యోధురాలు**

**- గజ్జె కడితే కళారూపిణి, పాట పాడితే గానకోకిల, అమ్మతనానికి నిలువుటద్దం, సహనానికి జీవ సాక్ష్యం.**

**- గాయాలను ఓర్చిన సహనశీలి, కన్నీళ్లను కవితలుగా మలిచిన శక్తి, నవ సమాజానికి ఆదర్శనీయంగా నిలిచిన నడిచే ఉద్యమం.**

**- నిలువెత్తు పోరాటాలే ఆమె స్వప్నం, గుండె పగిలి నెత్తురోడ్డినా వెనుకడుగేయని ధైర్యం, నమ్మిన వారికి వెన్నంటే గుణం.**

**- ఆమె ఒక పేరు కాదు, ఒక తత్వం, ఒక ఉద్యమం, ఒక స్ఫూర్తి!**

**- ఆమె రజిని సాయిచంద్.**



ఆమె పోరాటాప్రతిమకు ఎంతమంది అయినా సలాం కొట్టాల్సిందే.. ఒంటరితనంతో తాను పోరాడే తత్వం ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తుంది. ఆడదంటే అబల కాదు, సబల అని నిరూపిస్తున్న ధీర వనిత. రజిని సాయిచంద్ ప్రేమ కోసం కులాన్ని కాదని, ఉద్యమ పాటతో ఏకమై ప్రపంచాన్నే మేలుకొలిపింది. కులం కుళ్ళుతో కుళ్ళిపోయిన సమాజానికి ఆమె వివాహం ఒక ఆదర్శనీయం. నేడు నా వెంట నీవు లేకున్న నీ ఆశయాలతో నేనున్నానంటూ నడుంబిగించింది. తన ప్రయాణంలో ఒక అక్కగా, అమ్మగా, చెల్లిగా, బిడ్డగా ఓదార్చింది. చెమట చుక్కలనే కళ్ళాపిగా పోసి పూల బాట వేసింది. చుక్కల్లో చంద్రుడై పాటకు ప్రతిరూపంగా ప్రతిబింబించే సాయిచంద్ జీవిత ప్రయాణంలో భాగస్వామిగా తన జీవితాన్ని ఆయన లక్ష్యం వైపు తీసుకెళ్తూ సేవాపదంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంటూ ఎంతో మంది మన్ననలు పొందుతుంది. తెలంగాణ ఉద్యమ సాంస్కృతిక రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన నృత్యకారిణి వేద రజిని. మలిదశ తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక వేదికలపై గజ్జెకట్టి నాట్యంతో ప్రజల్లో చైతన్యం నింపిన కళాకారిణిగా ఆమె పేరు మార్మోగింది.

***జననం:-***

1986 మార్చి 4న మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలో జన్మించిన వేద రజిని, జడ్చర్లలోని నాగార్జున హైస్కూల్‌లో పాఠశాల విద్యను పూర్తిచేశారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించారు. విద్యార్థి దశ నుంచే కళల పట్ల ఆసక్తి కలిగిన ఆమె, ఉద్యమ కాలంలో నాట్యాన్ని ఆయుధంగా చేసుకుని ప్రజల్లో ఉద్యమ సందేశాన్ని తీసుకెళ్లారు. ప్రజల్లో ప్రజల మనిషిగా మారారు. ఆమెకు తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ గాయకుడు సాయిచంద్‌తో పరిచయం ఏర్పడింది. ఉద్యమ వేదికలపై ఇద్దరూ కలిసి పాటలు, నృత్యాలతో ప్రజలను ఉత్తేజపరిచారు. ఆ పరిచయం ప్రేమగా మారి, పెద్దల అంగీకారంతో 2012లో వివాహం జరిగింది. వీరికి కుమారుడు చరీష్ (చెర్రీస్), కూతురు నది ఉన్నారు. అమ్మా అంటే తోడు విడువని బంధంగా వారిని ఎల్లప్పుడూ సంతోషంగా ఉంచాలని నిత్య పోరాటం చేస్తూ.. అటు ప్రజా సేవకు..ఇటు మాతృత్వాన్ని సమపాళ్ళలో నడిపిస్తుంది. ఆమె అమ్మగా, కాళీ మాతగా, కల్కిగా, మారింది.

***రాజకీయ ప్రస్థానం..***

2023 జూన్ 29న ఆమె భర్త సాయిచంద్ గుండెపోటుతో తననుండి దూరమవ్వటం రాష్ట్రవ్యాప్తంగా విషాదాన్ని మిగిల్చింది. ఆయన ఆట, పాట గుర్తులు ఆమెను చెక్కిన శిల్పంగా మార్చాయి. బాధ్యతలను గుర్తు చేస్తూ నేనున్నాను తోడు అంటూ సాయితో రోజు మాట్లాడేది. అదే బాధ్యతగా వేద రజినిని తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా నియమిస్తూ 2023 జూలై 7న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె జూలై 20న అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. 2023 జూలై 7 నుంచి డిసెంబర్ 7 వరకు చైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ప్రభుత్వాలు పనితనాలు మారుతున్నాయి. అధికార వ్యామోహాలు ఏ రోజు చెంతకు చేరనివ్వలేదు. ప్రజాబాటే తన బాటగ, పార్టీ పిలుపే తన కర్తవ్యంగా, కేసీఆర్ నమ్మిన లీడర్ గా తన జీవితాన్ని పార్టీ కోసం కష్టపడుతూ వచ్చింది. మీ కేం ఇష్టం అక్కా అని అడిగితే... పని తప్ప మరేం ఆశించని చెప్పిన గొప్ప మనసున్న మరో మనిషి.. ఇప్పుడు కూడా తాను బాధ్యత గానే భావిస్తూ, నమ్మకాన్ని నిలబెట్టేందుకు పయనమైంది. ఆమనగల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కార్యకర్తలను ఏకం చేస్తూ పుర పోరుకు సిద్ధమైంది. ఎన్ని దెబ్బలు తగిలినా, విరగని మనసు, ఎన్ని అవమానాలు ఎదురైనా వెనక్కి తగ్గని స్వభావం, కష్టాల్లోనూ నిలబడే అచంచల ధైర్యం నేడు వేద రజిని సాయిచంద్ ఒక లికలికితురాయిలి గా మన ముందుకు వచ్చింది..

**రచన - రాహుల్ కశ్యప్**

Ph..9951184676

## బిల్‌గేట్స్‌కు సెక్స్ వ్యాధులు

**- రష్యన్ అమ్మాయితలో సంబంధాలు**

**- ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం వెల్లడి**

**- తీవ్రంగా ఖండించిన బిల్‌గేట్స్ బృందం**

**న్యూయార్క్,జనవరి31( వెలుతురు):**



మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌కు సంబంధించి ఓ సంచలన విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. రష్యన్ అమ్మాయిలతో బిల్‌గేట్స్‌కు లైంగిక సంబంధాలు ఉన్నాయని, అందువల్లే ఆయన సుఖ వ్యాధుల బారిన పడ్డారనే ఆరోపణ బయటకు వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తిస్తోన్న ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం విచారణకు సంబంధించి 30 లక్షల పేజీలను అమెరికా న్యాయశాఖ విడుదల చేసిన సంగతి తెలిసిందే. 2013లో తనకు తాను రాసుకున్న ఈ-మెయిల్‌లో ఎప్‌స్టీన్ ఈ విషయాన్ని ప్రస్తావించినట్టు సమాచారం. రష్యా అమ్మాయిలతో గేట్స్ శృంగార సంబంధాలు సాగించారని, ఫలితంగా ఆయన లైంగిక వ్యాధుల బారిన పడ్డారని ఎప్‌స్టీన్ పేర్కొన్నారు. ఆ విషయం బయట పడకుండా ఉండడం కోసం తన భార్య మిలిందాకు గేట్స్ రహస్యంగా యాంటీబయాటిక్స్ ఇవ్వాలనుకున్నారని, తనను ఆ మాత్రలు అడిగారని ఎప్‌స్టీన్ తెలిపారు. ఆ తర్వాత తనతో స్నేహాన్ని గేట్స్ తెంచుకున్నారని కూడా అదే మెయిల్‌లో ఎప్‌స్టీన్ పేర్కొన్నారు. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లోని ఆరోపణలను గేట్స్ బృందం తీవ్రంగా ఖండించింది. ఇవి పూర్తిగా అసంబద్ధమైనవని, తనతో స్నేహం కొనసాగించకపోవడం వల్లే ఎప్‌స్టీన్ నిరాధార ఆరోపణలు చేశారని పేర్కొంది. అంతేకాదు, టెస్లా అధినేత ఎలన్ మస్క్‌కు సంబంధించిన అంశాలు కూడా ఎప్‌స్టీన్ ÷ల్స్‌లో ఉన్నాయి. వర్జిన్ దీవులలోని తన ఐల్యాండ్‌ను సందర్శించాలని తాను మస్క్‌ను ఆహ్వానించానని, అయితే తన ఆహ్వానాన్ని మస్క్ పలుసార్లు తిరస్కరించారని కూడా ఎప్‌స్టీన్ పేర్కొన్నారు.

# కేసీఆర్ చరిత్రకు మరక అంటించే కుటిల బుద్ధి

**- ఉద్దేశపూర్వకంగానే వేధింపులకు గురిచేస్తున్నారు**

**- తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 31:** కేసీఆర్ చరిత్రకు మరక అంటించే కుటిల బుద్ధి, ఉద్దేశపూర్వకంగానే వేధింపులకు గురిచేస్తున్నారని తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ ఉద్యమ రథ సారధి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే వేధిస్తున్నదని తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ అన్నారు. ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న రేవంత్ రెడ్డి ఆయన పట్ల అమానుషంగా ప్రవర్తిస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర సాధకుడు కేసీఆర్ చరిత్రకు మరక అంటించాలనుకునే నీచ, నికృష్ట ప్రయత్నమే సిట్ విచారణ నోటీసులు అని అభివర్ణించారు. కేసీఆర్ గారు విచారణకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం అవమానకరంగా వ్యవహరించే దోరణిలో చిల్లర రాజకీయం చేస్తున్నారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేని అసమర్థ, నయవంచక, అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ప్రజాక్షేత్రంలో చీల్చి చెండాడుతున్నందుకు కక్షసాధింపు చర్యలకు పూనుకుంటున్నది. టెలిఫోన్ ట్యాపింగ్ పేరిట కట్టుకథలు సృష్టించి, సిట్ (రా×ు) విచారణ నోటీసుల పేరిట నీచమైన రాజకీయాలు చేస్తున్నది. శిఖరంలాంటి కేసీఆర్ పై అత్యంత దిగజారుడు రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుంది. రెవంత్ రెడ్డి ప్రభుత్వం దాష్టీకాన్ని తెలంగాణ సమాజం అంతా గమనిస్తున్నది.

# ఓయూలో ఘనంగా గద్దరన్న 78వ జయంతి కార్యక్రమం

**- అంస అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన బీసీ జేపసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 31:** ప్రజాయుద్ధ నౌక గద్దరన్న 78వ జయంతి కార్యక్రమాన్ని ఆల్ మాల స్టూడెంట్ అసోసియేషన్ ఓయూ అధ్యక్షులు నామ సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమాని ముఖ్యఅతిథిగా పాల్గొని బీసీ జేపసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల కోసం బాగు కోసం,వారి యొక్క అర్థనాదాలను కవితల,పాటల రూపంలో తీసుకువచ్చిన వ్యక్తి గద్దరన్న.అలాగే తెలంగాణ ఉద్యమంలో కూడా తన పాత్ర అమోఘం.ఈ కార్యక్రమంలో నిజ్జన రమేష్ ముదిరాజ్ దర్శనం జాన్ ఆంజనేయులు ముదిరాజ్ రవీందర్ గౌడ్ బూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ రాజి రెడ్డిని కలిసిన టీజీవో నేతలు...



**హైదరాబాద్ వెలుతురు జనవరి 31:**
తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టి జి ఓ ) హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు హైదరాబాద్ జిల్లా ఎం.బి. కృష్ణ యాదవ్ శనివారం రోజున హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ కార్యాలయంలో చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ ఎం. రాజి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు, టి.ఎన్.జి.ఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, ఎస్. విక్రమ్ కుమార్, హైదరాబాద్ జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ కె. శ్రీనివాస్ , పి పేరయ్య జిల్లా సంయుక్త కార్యదర్శి. బి శ్రీనివాస్. ట్రైనింగ్ ఆఫీసర్ సిద్ధిపేట జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ జి. తనూజ కు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా 2026 డైరీలను, క్యాలెండర్లను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఉద్యోగుల సంక్షేమం, జిల్లా స్థాయిలో వారు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి సమగ్రంగా చర్చించారు. నగరంలోని సివిల్ సప్లై విభాగానికి, టి.ఎన్.జి.ఓ యూనియన్‌కు మధ్య ఉన్న సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ముఖ్యంగా హైదరాబాద్ జిల్లాలో గెజిటెడ్ అధికారుల సేవలను, సంఘం బలోపేతానికి తాము తీసుకుంటున్న చర్యలను కృష్ణ యాదవ్ ఈ సందర్భంగా అధికారులకు వివరించారు.

# ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరు తొలగింపునకు కాంగ్రెస్ నిరసన




**కూకట్ పల్లి, జనవరి 31 వెలుతురు:**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS) నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ టీపీసీసీ లేబర్ సెల్ శేర్లింగంపల్లి అధ్యక్షుడు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో హైదర్ నగర్‌లో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ సంజీవ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే విధంగా చర్యలు తీసుకుంటోందని ఆరోపించారు. పథకం అమలులో కేంద్రం 60 శాతం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు అందించాల్సి ఉండగా, పథకాన్ని నిర్వీర్యం చేసేలా కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. మహాత్మా గాంధీ పేరు ఉపాధి హామీ పథకం నుంచి తొలగించడం చారిత్రాత్మక విలువలను అవమానించే చర్య అని సంజీవ రెడ్డి పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో గాంధీజీ స్ఫూర్తిని ప్రజలకు గుర్తు చేసే ఈ పథకానికి ఆయన పేరు ఉండటం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ సెల్ హైదర్‌నగర్ అధ్యక్షుడు ఎండి ఫయాజ్, సాద టిడిపి మహేష్, సాజిద్ పాషా తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలకు బీఫామ్ లు ఇవ్వకపోతే మూడు పార్టీలకు మూడినట్టే

**- మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు ఏ రాజకీయ పార్టీ ఎన్ని టికెట్లు ఇస్తుందో స్పష్టంగా ప్రకటించాలి**

**- బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ వాటా కల్పించని పార్టీలు బీసీ ద్రోహులు**

**- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 31:** ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్ లు, కార్పొరేటర్లుగా కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి లు మూడు పార్టీలు బీసీలకు బీఫామ్ ఇవ్వకపోతే ఆ పార్టీలకు ముడినట్టేనని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేడు తీవ్రంగా హెచ్చరించారు నేడు హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో లోని ఆర్ట్స్ కాలేజీ వద్ద బీసీ సామాజిక వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కాంపాటి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వకుండా మున్సిపల్ ఎన్నికలకు వెళ్తుంటే ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన ప్రతిపక్ష టిఆర్ఎస్ , బిజెపి పార్టీలు కూడా ఎన్నికలకు సై అంటున్నాయని, పార్టీల పరంగా నైనా బీసీలకు జనాభా దామరస్ ప్రకారం రాజకీయ అవకాశాలు కల్పిస్తామని ఏ పార్టీ కూడా ప్రకటించకపోవడం చాలా సిగ్గుచేటు అన్నారు. జనరల్ స్థానాలలో ఇప్పటికే నామినేషన్ వేసిన బీసీలకు బీఫాం లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జనరల్ స్థానాలు అంటే రెడ్డి, రావులవి మాత్రమే కావని జనరల్ స్థానాలలో బీసీలకు అవకాశం కల్పిస్తేనే జనాభా దామాషా ప్రకారం రాజకీయ వాటా దక్కుతుందని ఆయన తెలిపారు. బీసీలను రాజకీయంగా అణిచి వేయడానికి అగ్రకుల రాజకీయ పార్టీలు సర్వేల పేరుతో బీఫామ్ లు ఇవ్వకుండా కుట్ర చేస్తున్నాయని, సర్వేల పేరుతో బీసీలకు టికెట్లు ఇవ్వడానికి నిరాకరిస్తే కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ వాటా కల్పిస్తామని ప్రధాన రాజకీయ పార్టీలు స్పష్టమైన తమ విధాన నిర్ణయాన్ని ప్రకటించాలని, లేనిపక్షంలో బీసీ ద్రోహుల పార్టీలుగా చరిత్రలో మిగిలిపోతారని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా బీసీ సామాజిక వేదిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఓయు ప్రొఫెసర్లు కొండా నాగేశ్వర్, చలమల్ల వెంకటేశ్వర్లు డాక్టర్ పరంధాములు బీసీ విద్యార్థి సంఘాల నాయకులు డాక్టర్ వట్టికుటి రామారావుగౌడ్, డాకర్ సాంబశివగౌడ్, నిజ్జన రమేష్ ముదిరాజ్, జాజుల లింగంగౌడ్, స్వామిగౌడ్,నాగేశ్వరరావు, ఆర్ ఎల్.మూర్తి, సైదులు యాదవ్, దునుకు వేలాద్రి, డాక్టర్ జీవన్ మరియు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్య శాఖ ఉద్యోగుల ఆత్మగౌరవంపై దాడి సహించబోం బి. రవి ప్రకాశ్

**మెడ్చల్ వెలుతురు జనవరి 31:**
మెడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న తీవ్రమైన అవమానాలు, అన్యాయాలపై ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ / తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, మెడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు బి. రవి ప్రకాశ్ గారి అధ్యక్షతన, కుత్బుల్లాపూర్ యూనిట్ అధ్యక్షురాలు నజీమా ఆధ్వర్యంలో షాపూర్‌నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న ఆరోగ్య శాఖ ఉద్యోగులు పాల్గొని, తమపై మోపబడుతున్న అధిక పనిభారం, విధుల కంటే మించిన ఒత్తిడి, మానసిక వేధింపులు, బహిరంగ అవమానాలుపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కుత్బుల్లాపూర్ (దుండిగల్) ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న పరిస్థితులు పూర్తిగా ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని తుంగలో తొక్కేలా ఉన్నాయని ఉద్యోగులు స్పష్టంగా పేర్కొన్నారు. ఉద్యోగులు వెల్లడించిన వివరాల ప్రకారం, సంబంధిత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తన పరిధిని మించి వైద్యాధికారిలా ప్రవర్తిస్తూ, ఫీల్డ్ సిబ్బందిపై దూషణాత్మక వ్యాఖ్యలు, అవమానకరమైన మాటలు ఉపయోగిస్తున్నారని తెలిపారు. దీనివల్ల ఫీల్డ్ స్థాయి సిబ్బంది తీవ్ర మానసిక ఒత్తిడికి



గురవుతూ, విధులు నిర్వర్తించడం కూడా కష్టసాధ్యంగా మారిందనివారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, ఒక ఏఎన్ఎమ్‌ను ప్రత్యేకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా నియమించడం, ఆమె ద్వారా ఆన్‌లైన్ పనుల పేరిట ఇతర సిబ్బందిని అవమానించడం, పనిలో అనవసర జోక్యం చేయడం తీవ్ర అసంతృప్తికి కారణమవుతోందని ఉద్యోగులు పేర్కొన్నారు. ఇది పూర్తిగా సేవా నియమాలకు విరుద్ధంగా ఉండటమే కాకుండా, క్రమశిక్షణలను భంగం చేస్తున్నదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బి. రవి ప్రకాశ్ మాట్లాడుతూ "ఏ ఉద్యోగి యొక్క ఆత్మగౌరవం, సేవాభావంపై దాడి జరిగితే దానిని ఉద్యోగ సంఘం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఫీల్డ్ సిబ్బందిని రక్షించాల్సిన బాధ్యత కలిగిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వారిపట్ల అవమానకరంగా ప్రవర్తించడం తీవ్రంగా ఖండనీయం. ఒక ఏఎన్ఎమ్‌ను ప్రత్యేకంగా ఎందుకు



నియమించారు? ఆమెకు ఇంత అధికాధికారం ఎవరు ఇచ్చారు? ఇతర ఉద్యోగులను పక్కనపెట్టి కొందరికే ఎందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు?" అని ఆయన ప్రశ్నించారు. ఈ అంశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేస్తూ, సంబంధిత అధికారులు స్పందించకపోతే ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వరకు తీసుకెళ్లడంలో వెనుకాడబోమని స్పష్టంగా హెచ్చరించారు. ఉద్యోగుల గౌరవం, భద్రత, న్యాయ హక్కుల పరిరక్షణ కోసం సంఘం చివరి వరకు పోరాడుతుందని ఆయన ఉద్యోగులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి యూనిట్ కార్యదర్శి శ్రీమతి అరుణ గారు, కుత్బుల్లాపూర్ యూనిట్ కార్యదర్శి శ్రీమతి సత్యజ్యోతి గారు పాల్గొని ఉద్యోగుల సమస్యలపై తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ ఉద్యోగులు రవి ప్రకాష్ గారికి వినతి పత్రాన్ని సమర్పించారు.

## నల్గొండ జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాలలో పని చేస్తున్న అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు 2025-26 సంవత్సరమునకు గాను రెన్యువల్ చేస్తూ మరియు పెండింగ్లో ఉన్న జీతం ఇప్పించాలి

***మాసబ్ ట్యాంక్ లోని సంక్షేమ శాఖ భవన్లో బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యనిర్వాహణాధికారి అలోక్ కుమార్ గారిని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ జేపసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్***



**హైదరాబాద్ వెలుతురు జనవరి 31:**
నల్గొండ జిల్లాలో బీసీ సంక్షేమ శాఖలో హాస్టల్ లో పనిచేయుచున్న ఔట్సోర్సింగ్ వర్కర్లకు 2025 . 2026 సంవత్సరం నకు రెన్యువల్ కాలేదు మరియు ఏప్రిల్ నుండి 9 నెలల జీతాలు పెండింగ్ లో ఉన్నవి.కావున వెంటనే నిధులు విడుదల చేసి ఆ కుటుంబాలను ఆదుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాదుల లింగం గౌడ్ ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవన్లో బిసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యాల నిర్వహణ అధికారి హలో కుమార్ గారిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ నిధులు సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల కుటుంబాలు గడవటం ఇంటికి కిరాయిలు నిత్యవసర సరుకులు అనారోగ్య సమస్యలు పిల్లల ఫీజులు కట్టలేక ఇబ్బంది పడుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మానవత దృక్పథంతో రెన్యువల్ చేపించి పెండింగ్ లో ఉన్న ఏప్రిల్ నుండి 9 నెలల జీతాలు ఇప్పించగలరు. ఈ కార్యక్రమంలో లక్ష్మి , సైదమ్మ , లలిత, నాగలక్ష్మి , శైలజ , లలిత , హుసేని , బుజ్జి , బాబు, రాము, చాంద్ పాషా, శ్రీనివాస్ , మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

# కుషాయిగూడ ట్రాఫిక్ సిబ్బందికి విజ్ఞప్తి

## మొత్తం మార్గంలో బార్కెట్లు ఏర్పాటు చేయాలి స్థానికుల గట్టి డిమాండ్



**కాప్రా, జనవరి 31 వెలుతురు:**
శ్రీనివాస్ నగర్ కాలనీ పరిధిలోని హై టెన్షన్ లైన్ రోడ్డుపై ఈరోజు కుషాయిగూడ ట్రాఫిక్ సిబ్బంది నాలుగు బార్కెట్లు మాత్రమే ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఇది సమస్యకు పూర్తి పరిష్కారం కాదని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. నాలుగు బార్కెట్లు పెట్టి చేతులు దులుపుకోవడం కాదని, మొత్తం మార్గంలో చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఈ హై టెన్షన్ లైన్‌లో మూడునాలుగు షాపింగ్ మాల్స్, సాయి గంగా ఫంక్షన్ హాల్ ఉండగా, వీటికి సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడం తీవ్ర ఇబ్బందులకు దారితీస్తోంది. మాల్స్‌కు వచ్చే వాహనాలు అన్నీ రోడ్డుపైనే పార్క్ కావడంతో స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, ముఖ్యంగా పాదచారులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దఇది పూర్తిగా జీహెచ్ఎంసీ వైఫల్యమేనని వారు ఆరోపిస్తున్నారు. ఎందుకంటే నేతాజీ నగర్ చౌరస్తా నుంచి గాంధీనగర్ రోడ్డు వరకు డివైడర్లు ఏర్పాటు చేసిన అధికారులు, శ్రీనివాస్ నగర్ నుంచి రాధికా వైపు వెళ్లే హై టెన్షన్ లైన్ రోడ్డును మాత్రం సంవత్సరాలుగా



పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. డివైడర్ లేకపోవడంతో ఈ మార్గం ప్రమాదాలకు కేంద్రంగా మారిందని, ట్రాఫిక్ గందరగోళం నిత్యకృత్యంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. అయినా జీహెచ్ఎంసీ అధికారులు మాత్రం ఇప్పటివరకు శాశ్వత డివైడర్ గానీ, స్పష్టమైన ట్రాఫిక్ నియంత్రణ చర్యలు గానీ తీసుకోలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ నేపథ్యంలో స్థానికులు కుషాయిగూడ ట్రాఫిక్ సిబ్బందికి ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నారు. ఈరోజు వేసిన నాలుగు బార్కెట్లు సరిపోవని, గాంధీనగర్ రోడ్ నుంచి రాధికా వైపు వెళ్లే హై టెన్షన్ లైన్ మొత్తం మార్గంలో, శ్రీనివాస్ నగర్ కాలనీ పరిధిలో ఎక్కడా గ్యాప్ లేకుండా బార్కెట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.జీహెచ్ఎంసీ శాశ్వత డివైడర్ నిర్మించే వరకు ఈ బార్కెట్లను అలాగే కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు మేల్కొని, శ్రీనివాస్ నగర్ హై టెన్షన్ లైన్ రోడ్డుపై శాశ్వత డివైడర్ నిర్మాణానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని,అలాగే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఈ నిర్లక్ష్యానికి ముగింపు పలకాలని స్థానికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్ జన్మదిన వేడుకలు

***పాల్గొన్న సంస్థాన్ నారాయణపురం గ్రామసర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్***



**సంస్థాన్ నారాయణపురం వెలుతురు జనవరి 31:**
సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గంమైనార్టీ నాయకుడు యండి రహీంషరీఫ్ జన్మ దినం సందర్భంగా సంస్థాన్ నారాయణపురం బస్టాండ్ చౌరస్తాలోయండి రహీం షరీఫ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాసంస్థాన్ నారాయ ణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మిలింగస్వామి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ మాధగోనిజంగయ్యగౌడ్ హాజరై కేక్ కట్ చేయించి శాలువాతో ఘనంగా సన్మానించి రహీంషరీఫ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్ర మంలోమంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గరాములు ముదిరా జ్ సంస్థాన్ నారాయణ పురం గ్రామ మాజీ సర్పంచ్ కోటిరెడ్డి నరసింహ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బైకని నరేందర్ యాదవ్ ఎస్టీ సెల్ మండలంనాయకుడు ఆంబోతురాము నాయక్ మహమ్మద్ వాజిద్ మహమ్మద్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు

## మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐకి కుదరని దోస్తీ

**కొత్తగూడెం వెలుతురు జనవరి 31:**
ఫిబ్రవరిలో జరగనున్న మునిసిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్, మిత్రపక్షం సీపిఐకి పొత్తు కుదరలేదు. కొత్తగూడెంలో సీపీఐ డిమాండ్లకు కాంగ్రెప్ ఒప్పుకోకపోవడంతో మొత్తం 60కి 60 డివిజన్లలో సీపీఐ అభ్యర్థులు నామినేషన్లు వేసారు. 60 డివిజన్లు ఉన్న కొత్తగూడెంలో సీపీఐ 30 డివిజన్లు ఇవ్వాలని కోరగా, కాంగ్రెస్ 20 మాత్రమే ఇచ్చేందుకు సుముఖత వక్తం చేసింది. దీంతో శుక్రవారం నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో మొత్తం 60 డివిజన్లలోనూ సీపీఐ అభ్యర్థులు నామినేషన్లు వేసారు. ఇల్లందులో సైతం కాంగ్రెస్, సీపీఐ మధ్య దోస్తీ కుదరలేదు. పాలేరు నియోజకవర్గంలోని.. ఏదులాపురం మునిసిపాలిటీలో మొత్తం 32 వార్డులుండగా, 15 వార్డుల్లో సీపీఐ, మొత్తం 32 వార్డుల్లో కాంగ్రెస్ నామినేషన్లు దాఖలు చేసాయి. ఇక మధిర మున్సిపాలిటీలో 22 వార్డులుండగా.. పొత్తు కుదరకపోవడంతో సీపీఐ ఐదు చోట్ల నామినేషన్ వెయ్యగా మొత్తం అన్ని చోట్లా కాంగ్రెస్ నామినేషన్లు వేసింది.

## జనం నుంచి వనప్రవేశానికి బయలుదేరిన సమ్మక్క సారక్క

**- భక్తజన సంద్రంలో ముగిసిన మినీ మహా జాతర**





**గుండాల,జనవరి 31 (వెలుతురు):**
గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో నిర్వహించిన మినీ సమ్మక్క సారలమ్మ మహాజాతర శనివారంతో ఘనంగా ముగిసింది. ఈ నెల 28వ తేదీన ప్రారంభమైన జాతర జనవరి 31తో ముగియగా చివరి రోజున అమ్మవార్లు జనం నుంచి తిరిగి వనంలోకి వనప్రవేశం చేశారు. బుధవారం మాసన్‌పల్లి నుంచి సారలమ్మ గద్దెపైకి చేరుకోగా, 29వ తేదీన ఎర్రబోళ్ల నుంచి సమ్మక్క తల్లిని ప్రధాన గద్దెలపై ప్రతిష్ఠించారు. గద్దెలపై తల్లులు కొలువుదీరడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. చివరి రోజున సమ్మక్క సారలమ్మ వనప్రవేశం సందర్భంగా భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి సాష్టాంగ నమస్కారాలు చేస్తూ అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ విధంగా భక్తజన సంద్రంలో మినీ మహా జాతర ఘనంగా ముగిసింది.

## సీతారాంపురంలో మినీ సమ్మక్కసారలమ్మ దేవతల దర్శనం చేసుకున్న పాఠశాల విద్యార్థులు





**గుండాల, జనవరి 31(వెలుతురు):**
గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో మినీ సమ్మక్క సారలమ్మ దేవతలను మడిపడిగా పాఠశాల విద్యార్థులు భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులు వనదేవతలకు పూజలు నిర్వహించి చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ దర్శన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సమ్మక్క సారలమ్మ దేవతల చరిత్ర, వారి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు దేవతల దర్శనంతో ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తూ, భక్తి భావంతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు యాదగిరి, గ్రామ గూడెపు నవనీత, పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామ సభ

**- పౌరుల హక్కుల పరిరక్షణే లక్ష్యం-సర్పంచ్ అలకుంట్ల సుధాకర్**




**గుండాల, జనవరి 31(వెలుతురు):**
పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గుండాల మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఎస్సీ కమిటీ హాల్ సమీపంలో గ్రామ సభ సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ అలకుంట్ల సుధాకర్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ అలకుంట్ల సుధాకర్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు ప్రతి ఒక్కరికీ సమానంగా అందేలా కృషి చేయడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని పేర్కొన్నారు పౌరుల హక్కుల పరిరక్షణే తన ప్రతి అడుగు లక్ష్యమని తెలిపారు గ్రామంలో అన్ని వర్గాల అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తూ పాలన కొనసాగిస్తున్నామని అన్నారు గ్రామ సభలో తాగునీరు పారిశుధ్యం రహదారులు విద్యుత్ సరఫరా సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చ జరిగింది గ్రామస్తులు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో ఎంపీడీవో చండీరాణి ఎంపీఓ సలీం ఆర్ఐ శ్రీనివాసరావు జీపీఓ సైదులు పంచాయతీ కార్యదర్శి సోఫియా ఉప సర్పంచ్ పూల పెద్దిరాజు ఏపీఓ ఇమ్మానుయేల్ వార్డు సభ్యులు అట్ల రంజిత్ గవ్వల శారద చుక్కల లింగయ్య ముత్యం సోమయ్య కారోబార్ శ్రీను ఐసీడీసీ సూపర్‌వైజర్ యాకుపాషా బేగం ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు మహిళలు యువకులు గ్రామ ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేశారు.

## పాఠశాలలో క్రీడా దుస్తుల పంపిణీ






**గుండాల,జనవరి 31 (వెలుతురు):**
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అనంతారంలో శనివారం క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు కి.శే.తుమ్మ మరి రెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు శ్రీ తుమ్మ సురేందర్ రెడ్డి విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేశారు ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు పి రజనీ కుమారి సమక్షంలో జరిగింది ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే లక్ష్యమని క్రీడల ద్వారా శారీరక మానసిక వికాసం సాధ్యమవుతుందన్నారు ప్రధానోపాధ్యాయురాలు రజనీ కుమారి మాట్లాడుతూ దాత సురేందర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు పిల్లల సర్వతోముఖ అభివృద్ధికి పాఠశాల పూర్తి స్థాయిలో తోడ్పడుతుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం సుధాకర్ స్వీపర్ ఎన్ రమేష్ స్కావెంజర్ ప్రమీల అంగన్వాడీ ఆయా నాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బోర్ వెల్స్ నూతన కార్యవర్గం ఎన్నిక



**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 31:**
నార్కట్ పల్లి బోర్ వెల్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షుడిగా కొమ్మన బోయిన మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా శ్రీధర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మునుగోడు రోడ్డులో గత 15 రోజుల నుండి బోర్ వెల్స్ బండ్లను నిలుపుదల చేసి, బోరుబండ్లకు సంబంధించిన సామాగ్రి బిట్లు, హైమర్లు, కేసింగ్ ల రేట్లు అధికంగా పెరగడం వలన, శనివారం రేట్ల పట్టికను నిర్ణయించి, నూతన రేట్ల పట్టిక తో బోర్వెల్ ఆఫీస్ ను ప్రారంభించామని తెలుపుతూ.. రైతులు మరియు బిల్డర్స్ అసోసియేషన్కు సహకరించాలని, నేను గత 15 సంవత్సరాల నుండి మోటార్ ఫీల్డ్ లో ఉంటూ, ప్రవృత్తిగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రజలకు సేవ చేసినందుకు గాను గ్రామ సర్పంచ్గా గెలిపిస్తే ఎక్కడ రాజీ పడకుండా, అభివృద్ధి తో పాటు ప్రజా సంక్షేమం వైపు బాటలు వేయడం జరిగింది. బోర్వెల్ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు, నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టుపల్లి రవీందర్ రెడ్డి, సూదిని నరసింహారెడ్డి, పోలు వెంకటరెడ్డి, కందిమల్ల వెంకటరెడ్డి, ఇమ్మడి వెంకన్న, భూమయ్య, మహేష్, అర్జున్, శ్రీను, కర్ణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## క్రిష్ణవేణీలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 31:**
మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వివిధ పాత్రలు పోషించి అందరిని ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు పాత్రలో తరగతి గదులలో తమ తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి, తమ ప్రతిభా నైపుణ్యాలను ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ గా రింషా సదాఫ్, డిప్యూటీ కలెక్టర్ గా కె. గీతాంజలి, డి ఈ వో గా ఉమేమా బుస్రా, డిప్యూటీ డి ఈ వో గా అంతుల్ హాది, ఎండిఓ గా బి. ప్రతీక్ చారి, ఎమ్మార్వో గా ఎన్. జస్వంత్, కరెస్పాండెంట్ గా ఎం. రిషిత, ప్రిన్సిపాల్ గా బి. చైత్ర తమ పాత్రలను పోషించారు. అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె వి



ఎన్ ఎస్ మణి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రషీద్, మురళి, శ్రీనివాస్,మల్లేష్, అలీం, సత్తయ్య, ఉమారాణి, మహాలక్ష్మి, పూనం దాస్, వినోద, లావణ్య, ఫారియా, విజయలక్ష్మి, కరుణ, కళ్యాణి, శ్వేతా, మమత, శ్రీలత, సంధ్య , మాధవి, ఎస్. ఉమారాణి, టి. లావణ్య, రేణుక, కవిత, అనూష, నజియా, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## మునిపంపుల గ్రామంలో 46,47,48 మూడు బూతులలో అధ్యక్షులు నియామకం

**- బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి**

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 31:**
బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి మునిపంపుల గ్రామానికి సంబంధించినటువంటి 3 బూతులు 46వ బూతు మామిళ్ళ నరేందర్ 47వ బూతు సద్దల వెంకన్న 48 రావుల నరేష్ ల కి గాను బూతు అధ్యక్షులని నియమించడం జరిగింది. వీరు మాట్లాడుతూ రాబోయే రోజులలో మునిపంపుల గ్రామంలో బిజెపి జెండా ఎగరేయడమే లక్ష్యంగా గ్రామంలో బిజెపి బలోపేతానికి కృషి చేస్తూ ఎంపీటీసీ ఎన్నికలలో బీజేపీ గెలుపు కొరకై కృషి చేస్తూ గ్రామంలో కూడా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ బిజెపి చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను భారతదేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి నీ ప్రజలకు వివరిస్తూ దేశ అభివృద్ధిలో మునిపంపుల గ్రామము కూడా ఆదర్శవంతంగా ఉండాలని యువతకి పిలుపునివ్వడం



జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ నెంబర్ వనం అంజయ్య బిజెపి సీనియర్ నాయకులు డోగిపర్తి సుభాష్ కట్ట యాదయ్య, మన్నెం పద్మా రెడ్డి, జిల్లా యువ మోర్చా కార్యదర్శి అక్కెనపల్లి సైదులు, నీల రాజేష్, ఏలూరి శ్యామ్, మేకల మల్లారెడ్డి, సురువు జాంగిర్, మిరియాల శ్యాంసుందర్, మామిళ్ళ సుధీర్, చింత రమేష్, మిరియాల శ్రీధర్, పోగుల నవీన్,మామిళ్ల జలంధర్, ఆకుల వీరేష్, బోగిని రమేష్, దామరి నాగేష్, కొమ్మిరి ప్రశాంత్, పీట్ల రమేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మరో గ్రంథాలయ ఉద్యమం జరపాల్సిన ఆవశ్యకత నేటి సమాజానికి అవసరం

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 31:**
రిటైర్డ్ ఆంగ్ల ఉపాధ్యాయులు కస్తూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో రేపటినుండి "హైదరాబాద్ " లో మొదలు కొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి వరకు నిర్వహిస్తున్న" మరో గ్రంథాలయ బస్సు యాత్ర " పోస్టర్ ఆవిష్కరణ జరుపుతూ శ్రీ హిందూ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పనకంటి భాస్కర్ రావు మాట్లాడుతూ నేటి సమాజం లో సెల్ ఫోన్, ఇంటర్నెట్ వల్ల మానవీయ విలువలు తగ్గి పోతు న్నాయని, ఇవాళ పిల్లల్లో నైతిక విలువలుపెంపొందించే పుస్తక పఠనం తగ్గిపోయింది అని అన్నారు. మానవాళి లో ఆలోచన రేకెత్తించేది అక్షరం అయితే, ప్రపంచ గతిని మార్చేది పుస్తకం మాత్రమే అన్నారు. నేడు సమాజానికి మరిన్ని గ్రంథాలయాలను స్థాపించాల్సిన అవసరం ఉందని, రేపటి నుండి ప్రారంభం అయ్యే " మరో గ్రంథాలయ బస్సు యాత్ర " ను టీచర్స్,కవులు, రచయితలు, మేధావులు, తల్లిదండ్రులు, జర్నలిస్టులు దిగ్విజయం చేయాల్సిన అవసరం వుందన్నారు. రేపు పద్మశ్రీ కూరెళ్ల విఠలా చార్య గ్రంథాలయం వెళ్ళంకి కి




వస్తున్న బస్సు యాత్ర ను అందరూ ఆహ్వానం పలకాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లోసాహితీ మిత్ర మండలి ప్రధాన కార్యదర్శి బాసరాజు యాదగిరి, వేముల సైదులు, లెక్చరర్స్ డి.శ్రీదేవి, ఎం .లింగస్వామి, వెన్నెల, కళ్యాణి, సునీల్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎస్ డి బాసరాజు యాదగిరి

## చేనేత కార్మికుల రుణమాఫీ నిధులను వెంటనే విడుదల చేయాలి

**- తెలంగాణ చేనేత కార్మిక సంఘం**
**రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్**

**మోత్కూరు జనవరి 31(వెలుతురు న్యూస్) :**
చేనేత కార్మికుల పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం 49.27 కోట్లకు 33 కోట్ల రూపాయలు విడుదల చేసిందని మిగతా 16 కోట్ల 27లక్షలు రూపాయలను విడుదల చేయడంలో అలత్వతం ప్రదర్శిస్తుందని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ విమర్శించారు. శనివారం నాడు మోత్కూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శాంతి కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలలో లబ్ది కోసం మున్సిపాలిటీలో ఉండే చేనేత కార్మికులకు ఋణ మాఫి అమలు చేయడం దారుణమన్నారు. ఎన్నికల ముందు. చేనేత కార్మికులకు రావాల్సిన 49 కోట్ల రూపాయలకు నెరవేర్చడానికి ముఖ్యమంత్రి కి ఏడాదిన్నర సమయం పట్టిందని, అది కూడా ఎన్నికల తాయిలాల లాగానే విడుదల చేయడం నిసిగ్గుగా ఉందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికులందరికీ ఋణ మాఫీ చేయకుండా కేవలం ఒక్క



మున్సిపాలిటీలలో ఉండే చేనేత కార్మికులకు ఋణ మాఫీ చేసి, గ్రామీణ ప్రాంతాలలో నివసించే చేనేత కార్మికులకు ఋణ మాఫీ చేయక పోవడం మున్సిపాలిటీలో ఓట్లను కోనుగోలు చేయడమేనని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న చేనేత కార్మికులకు ఆదుకునేందుకు పెండింగ్ లో ఉన్న 16 కోట్లు నిధులను తక్షణమే విడుదల చేయాలని శాంతి కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట నర్సు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూరపాటి రాములు, స్థానిక నాయకులు పసునూరి యాదయ్య, చేనేత నాయకులు వంగరి బుగ్గ రాములు, వేముల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొక్కో క్రీడల్లో నెక్సస్ టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 31**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండల పరిధిలోని తహసీల్దార్ మైదానంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడాపోటీల్లో నెక్సస్ టెక్నో స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. కొక్కో విభాగంలో పాఠశాల విద్యార్థినులు ప్రథమ స్థానం, విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నరేష్‌కుమార్ చారి మాట్లాడుతూ, మండల స్థాయిలో విద్యార్థులు ఇలాంటి ప్రతిభను




కనబరచడం గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులందరికీ ఆయన అభినందనలు తెలిపారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కిషన్, ప్రిన్సిపాల్ నిర్మల, పీఈటీ వంశీ, గీత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గౌడ హక్కుల సాధన కొరకు కృషి చేయాలి



**మోత్కూరు జనవరి 31 (వెలుతురు న్యూస్ ) :**
గౌడ హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని గౌడ అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు యమగాని బుగ్గయ్య పిలుపునిచ్చారు. శనివారం నాడు స్థానిక శ్రీకాంతాచారి చౌరస్తా వద్ద గౌడ అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన 2026 క్యాలెండర్ ను ఆయన స్థానిక గౌడ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు . ఈ సందర్భంగా బుగ్గయ్య మాట్లాడుతూ గీత కార్మికులు ,విద్య పరంగా రాజకీయ పరంగా వెనుకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన గీత కార్మికులలో ఉన్న విద్యార్థి, యువత, మేధావులు రాజకీయాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, స్థానిక గీత కార్మికులు బత్తిని శ్రీనివాస్, అంబటి సోమయ్య ,లోడే యాదయ్య, సూదగాని ముత్యాలు, బుర్ర నర్సయ్య , గనగాని చంద్రయ్య, బుంగ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మహా పడిపూజ





**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 31 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలోని చారిత్రాత్మక కాశీ నాథ్ ఆలయంలో గురు స్వాముల శివ స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. కార్యక్రమంలో భాగంగా ద్వాదశ జ్యోతిర్లింగాల అభిషేక,గణపతి పూజ,మహా రుద్ర,శివపంచాక్షరీ మంత్రాలతో ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ గురురాజ్ శర్మ, వెంకట్ పంతులు కాశీనాథ్ ఆలయ,శివ స్వాముల మండల దీక్ష విశిష్టత తెలియజేశారు. పడి పూజలో భాగంగా బ్రహ్మం భక్త బృందం శంకరుని పాటలతో హోరెత్తించగా వివిధ గ్రామాల నుండి వచ్చిన శివ స్వాములు నృత్యం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ లీడర్లు నగేష్ షెట్కర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గుర్రపు మచ్చేందర్, నియోజకవర్గ వివిధ గ్రామాల శివ స్వాములు, కాశీనాథ్ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రావి ఆకుపై వనదేవతల చిత్రాలు



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 31 :**
సంగారెడ్డి జిల్లా :- ఆసియాలోని అతిపెద్ద గిరిజన జాతర, తెలంగాణ కుంభమేళా రెండేళ్లకు ఒకసారి కోట్ల మంది భక్తులతో జాతర కొనసాగుతుంది. కాకతీయుల పన్నులకు వ్యతిరేకంగా పోరాటం వీరమరణం పొందిన పడిగడ్డ రాజు,సమ్మక్క, సారక్క,జంపన్న, చిలకలగుట్టపై కుంకుమ భరణిగా అంతర్ధానం. మొదటిరోజు సారలమ్మ పడిగడ్డ రాజు గోవిందరాజులు రాక, రెండవ రోజు సమ్మక్క కుంకుమ భరణిగా గద్దె పైకి రాక, మూడో రోజు భక్తులచే బంగారం బెల్లం తులభారం సమర్పణం అమ్మవార్ల వన ప్రవేశంతో నాలుగో రోజు జాతర ముగుస్తుంది. అన్యాయాన్ని ఎదిరించి ప్రజారక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనితల స్మృతి ప్రతి ఒక్కరికి సమ్మక్క సారలమ్మ జాతర శుభాకాంక్షలు తెలియజేస్తూ.. రావి ఆకుపై సమ్మక్క సారలమ్మ గద్దెల చిత్రాలను వేసి ప్రత్యేకంగా వినూత్నంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

## రాచకొండ గాలిబ్ బాబా హజ్రత్ దర్గా ఉర్సు ఉత్సవాల వాల్ పోస్టర్ విడుదల చేసిన సంస్థాన్ నారాయణపురం గ్రామసర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం వెలుతురు జనవరి 31:**
సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో మహమ్మద్ సులేమాన్ ఉస్మాన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాచకొండ గాలిబ్ బాబా హజ్రత్ దర్గా ఉర్సుఉత్సవాల వాల్ పోస్టర్ విడుదల చేసిన సంస్థాన్ నారాయణపురంగ్రామసర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి సందర్భంగామహమ్మ ద్ సులేమాన్ ఉస్మాన్ మాట్లాడుతూ ఫిబ్రవరి నెల 13వ తేదీ శు క్రవారం రోజు రాచకొండ గాలిబ్ బాబా హజ్రత్ దర్గాఉర్సుఉత్సవాలు ప్రారంభంఅవుతాయి శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సంస్థాన్ నారాయణపురం గ్రామం నుండి రాచకొండ దర్గావరకు గంధం ఊరేగింపు కార్యక్రమం ఉంటుంది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల పెద్దలు పత్రిక విలేకరులు గంధం ఊరేగింపులో పాల్గొంటారు అని అన్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ము ను గోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీంషరీఫ్ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ సంస్థాన్ నారాయణపురం గ్రామమాజీ సర్పంచ్ కోటిరెడ్డి నరసింహ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బైకనినరేందర్ యాదవ్.ఎస్టీ సెల్ మండలం నాయకుడు ఆంబోత్ రామునాయక్ మహమ్మద్ రియాజ్ షరీఫ్ గ్రామప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## ఆరుట్ల గ్రామంలో శ్రీశ్రీ శ్రీ వేణుగోపాలస్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి

*అగ్ని ప్రతిష్టాపన హోమం ధ్వజ రోహణం గరుడ మూద పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు*



**మంచాల వెలుతురు జనవరి 31:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ గోపాలస్వామి జాతర బ్ర హ్మోత్సవాల సందర్భంగా శనివారం రోజున అగ్ని ప్రతిష్టాపన హోమం ధ్వజరోహణం గరుడ మూద పూజలు ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలోముఖ్య అతిథితులుగా గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్ వార్డు స భ్యులు హోమం ముందు కూర్చొని ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలోవార్డు సభ్యులు ఆ నంగళ్ళ జగన్నాథం మాడుగుల బాలమని కృష్ణగౌడ్ మంకు మమత వినోద్ పున్నంరాము దంప తులు మంద మాధవి మోహన్ మొర్రిపద్మ ఐలయ్య మాజీ ఎంపీటీసీ కావాలి శ్రీనివాస్ ముదిరా జ్ ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ మాజీ డైరెక్టర్ కోంగర జనార్దన్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగ య్యగౌడ్ పెద్దలు కొంగరవెంకట రెడ్డి దంపతులు దంటు మధు సూ దన్ రెడ్డి దంపతులు పెద్దలు వెదిరె రమణారెడ్డి.రావుల భాష వైయస్సార్ మాధగోని సిద్ధగొని రమేష్ గౌడ్ సుంకరి ప్రవీణ్ గౌడ్ ఎండి జానీ పాషా కోటచారి దంపతులు మాడపాకులరాజు పు ణ్య ముత్తి సత్త య్యయాదవ్ దంపతులు ఇంద్రోజ్ నరసింహచారి వేణు గోపాలస్వామి దేవాలయం పురోహితులు తదిత రులుపాల్గొన్నారు

## ఆరుట్లలో జోరుగా యూత్ కాంగ్రెస్ టోర్నమెంట్

- రెండో రౌండ్ విజేతలకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అందజేసిన ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్



**మంచాల వెలుతురు జనవరి 31:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో వేణుగోపాలస్వామి జాతరబ్రహ్మోత్సవాలసందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ లో రెండో రౌండ్ పూర్తి అయినా యిరెండో రౌండ్ విజే తలుగా నిలిచిన జట్లకు ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అ వార్డులను అందజేశారు ఈ కార్యక్ర మంలో వార్డు సభ్యులు మహమ్మద్ ఇమ్రాన్ అనంగల్ల జగన్నాథం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సి కిందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ ఆరుట్ల అధ్యక్ష కార్యదర్శులు బుడి గల పరమేష్ చీమర్లగణేష్ నాయ కులువెదిరే రమణారెడ్డి మానిపాటి వెంకటేష్ ఎన్నిదుల సురేష్ బుట్టి కృష్ణ మార లక్ష్మణ్ దాసరమోని అశోక్ చెనమోని శంకర్ పంబాలశివ జోగు జగన్ తవిటి యాదగిరి ఆడెపు మధు జిలమోని శ్రీనివాస్ ఆమంచ జగన్ తదితరులు పాల్గొన్నారు.



## వెలుతురు క్యాలెండర్ ఆవిష్కరణ

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 31 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలో 2026 సంవత్సర వెలుతురు నూతన క్యాలెండర్ ని డాక్టర్ ఓం ప్రకాష్, ముబారక్పూర్ సర్పంచ్ విట్టల్, డీలర్ విట్టల్, బాయిని శ్రీనివాస్ మిత్రులతో కలిసి శనివారం ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలుతురు దినపత్రిక అనతి కాలంలోనే పాఠకుల మన్ననలను పొందుతుందని నిజాన్ని నిర్భయంగా రాస్తూ అనేక సమస్యల పరిష్కారానికి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వేదికగా మారిందన్నారు. కార్యక్రమంలో వెలుతురు పత్రిక ప్రతినిధి సునీల్, మిత్రులు పాల్గొన్నారు...

## కేసీఆర్ పై విచారణ పేరిట కాంగ్రెస్ చిల్లర వేషాలు మానుకోవాలి

- జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేయాలని పిలుపు
- బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం వెలుతురు జనవరి 31:**
ఇబ్రహీంపట్నం ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ పై వివిద వి చారణల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీ యాలు చేస్తున్నదని జిల్లా బిఆర్ఎ స్ పార్టీ అ ధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మండిపడ్డారు మున్సిపల్ ఎన్నికల సమయంలో కావాలనే కేసీఆర్ కేటీఆర్ హరీశ్ రావులను సిట్ విచారణ పేరుతో వేధిస్తున్నారని దీనికి నిర సనగా ఈ రోజు ఆదివారం జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలునిర్వహించాలని ఆయన పార్టీ శ్రేణులకు తెలంగాణ వాదులకుపిలుపునిచ్చారుకాళేశ్వరం మీద కమీషన్లు వేసి కేసీఆర్ మీద బురద చల్లడానికి చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టాయని చెప్పారు. ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో జరుగుతున్న తతంగాన్ని తె లంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు సు ప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా సిట్ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు సీఆర్పీసీ 160 కింద సాక్ష్యాలుగా విచారణకు పిలి చి గంటలు గంటలు కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్టుగా విచారణ చే స్తున్నారని అన్నారు రెండేళ్లుగా ఈ కేసులో సాదించింది ఏమీ లేదని కే వలం కాంగ్రెస్ హామీలపై ప్రజల దృ ష్టి మళ్లించేందుకే ఇదంతా చేస్తున్నా రని మండిపడ్డారు సెలవు రోజుల్లో విచారణలు కూల్చివేతలు చేయవ ద్దని హైకోర్టు ఎన్నిమార్లు మొట్టికా యలు వేసినా మొండిగా వ్యవహా రించడం సరికాదన్నారు చట్టాలను గౌరవించడం న్యాయస్థానాల ఆదేశాలను పాటించడం కాంగ్రెస్ పాలకులకు అలవాటు లేదని చెప్పారు టెలి గ్రాఫిక్ చట్టం పరిధిలోనే జరిగిన విషయాలను కావాలనే సిట్ విచారణ పేరిట ఏండ్లుగా సాగదీసి డైవర్ష న్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శిం చారు. తెలంగాణ జాతిపిత కేసీఆర్ మీద జరుగుతున్న కుట్రలు తెలంగాణ ప్రజల మనసులను గాయపరి చాయని చెప్పారుదీని ఫలి తాలను తగు రీతిలో కాంగ్రెస్ నాయకులకు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన ప్రభుత్వా న్ని హెచ్చరించారు. రెండు నెలల క్రి తం ఇవ్వవలసిన రైతుబంధు ఊసె త్తకుండా ఉండడం కోసం చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ వి చారణ పేరుతో జరుగుతున్న కుట్రలకు వ్యతి రేకంగా జిల్లా వ్యాప్తంగా మండల మున్సిపాలిటీ కేంద్రాల్లో ఆదివారం బైక్ ర్యాలీలు నిరసనలు శాంతియు తంగా జరపాలని ఆయన పిలుపు ని చ్చారు.

## గ్రామ ప్రజలతో,పంచాయతీ కార్యదర్శులతో,మమేకమైన రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 31**
గ్రామ ప్రజలతో మమేకమైన పంచాయితి కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, సెల్ఫ్ అండ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు బాల్య వివాహాలు అరికట్టడం, చిన్నారులకు పోషకాహారం అందించడం , అవగాహన కల్పించడం లో ముఖ్యపాత్ర :వహించాలి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి , తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్య నిర్వాహక చైర్మన్ జస్టిస్ పి. సామ్ కోషీ శనివారం జిల్లా కేంద్రం లోని కళాభారతి లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కామారెడ్డి , మహిళ శిశు సంక్షేమ శాఖ వారి సంయుక్త ఆధ్వర్యం లో మహిళలు , పిల్లల రక్షణ సామాజిక బాధ్యత అనే అంశంపై గ్రామ సెక్రటరీలు, కమ్యూనిటీ పెద్దలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు , కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి , తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యనిర్వాహక చైర్మన్ గౌరవనీయులు జస్టిస్ పి. సామ్ కోషీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే కామారెడ్డి జిల్లా పరిపాలనా న్యాయమూర్తి గౌరవనీయులు శ్రీ జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ అతిథి గౌరవంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవనీయ అతిథులను జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎం. సుష్మ వేదిక పైకి ఆహ్వానించారు. అనంతరం దీప ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్వాగత ఉపన్యాసం ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి డా.చి.వి.ఆర్.ఆర్. వరప్రసాద్ అందించారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ,అదనపు జిల్లా కలెక్టర్ వి. విక్టర్ , బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్ , జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల తమ ప్రసంగాల్లో మహిళలు, పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నివారించడంలో సమాజం కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అతిథి గౌరవంగా హాజరైన జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ మాట్లాడుతూ, బాల్య వివాహాల నివారణ, మహిళలపై వేధింపుల నిరోధానికి చట్టాలపై అవగాహన ప్రతి ఒక్కరికీ అవసరమని తెలిపారు. ముఖ్య అతిథి గౌరవనీయులు జస్టిస్ పి. సామ్ కోషీ మాట్లాడుతూ, బాల్య వివాహాలు సమాజానికి శాపంగా మారాయని, ఇవి చట్టరీత్యా నేరమని బాల్య వివాహాల వల్ల









బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్ తీవ్రంగా దెబ్బతింటుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండని బాలికకు, 21 సంవత్సరాలు నిండని బాలుడికి వివాహం చేయడం చట్ట విరుద్ధమని, దీనికి పాల్పడిన తల్లిదండ్రులు, పెద్దలు, మధ్యవర్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. బాల్య వివాహాలను అడ్డుకోవడంలో ప్రతి పౌరుడు బాధ్యత వహించాలని, ఇలాంటి ఘటనలు గమనించిన వెంటనే చైల్డ్ లైన్ 1098 లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బాలికల హక్కులను కాపాడటానికి, వారి విద్యను ప్రోత్సహించడానికి సమాజం మొత్తం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. POSH చట్టం , బాల్య వివాహాల నిషేధ చట్టాల అమలులో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రజల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. మహిళలు, పిల్లల హక్కుల పరిరక్షణలో న్యాయ సేవల సంస్థలు అందిస్తున్న సేవలను వివరించారు. ఈ సందర్భంగా మళ్ళీ వచ్చే ఏడాది సమావేశం లో కామారెడ్డి జిల్లాలో ఎలాంటి కేసులు ఉండకుండా జిల్లాను ముందుంచాలని అన్నారు. ఈ సందర్భంగా POSH చట్టం , బాల్య వివాహాల నిషేధంపై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. బాల్య వివాహాల నుంచి రక్షించబడిన పిల్లలు (3), కేజీబీవీ పాఠశాలల ప్రత్యేక అధికారులు (6), బాన్సువాడ కమ్యూనిటీ మధ్యవర్తిత్వ వాలంటీర్లు (5) సోషల్ మీడియా అవగాహన కార్యక్రమాల్లో కృషి చేసిన ఉపాధ్యాయుడికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇద్దరు వృద్ధులకు వీల్ చైర్లు, "పీపుల్ ఫర్ ఇండియా డెవలప్మెంట్ సెంటర్" అనే ఎన్జీఓ ద్వారా ఐదుగురు మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పోలీస్ కళాజాత బృందం మహిళలు, పిల్లల రక్షణపై అవగాహన కలిగించే స్కిట్ను ప్రదర్శించింది. చివరగా సీనియర్ సివిల్ జడ్జి డా. సుర సుమలత వందన సమర్పణ అనంతరం న్యాయ సేవా కార్యాలయం లో మధర్ ఫీడింగ్ క్యాబిన్ ప్రారంభించి, బార్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సామాజిక సేవ పురస్కారం అందుకున్న జిల్లా వాసి శ్రీకాంత్







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి(వెలుతురు) జనవరి 31**
తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలు పురస్కరించుకొని పలు పాఠశాలలో రోడ్డు భద్రత కార్యక్రమాల పై విద్యార్థులకు ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినందుకు శనివారం నాడు జాతీయ రోడ్డు భద్రత ముగింపు కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ చేతుల మీదుగా ఉత్తమ సామాజిక సేవ పురస్కారం అందుకోవడం జరిగిందని తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ఉత్తర తెలంగాణ జోన్ సెక్రెటరీ చెల్లాపురం శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలోని విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల జీవితంలో రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటిస్తారని అందుకే పిల్లల్లో ఒక చైతన్యాన్ని తీసుకురావడం జరిగిందని ఈ కార్యక్రమం లో తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్ లు సిగ్గా,కృష్ణ తేజ,ఉదయ్, శ్రావణ్,మధుకర్,శంకర్,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## చదువే బంగారు భవిష్యత్తు.. ప్రతి చిన్నారి చదువుకోవాలి..

- బాలల హక్కుల పరిరక్షణకు నిరంతర పోరాటం
- అవగాహన సదస్సులో ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి బాధ్యులు





**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 31 :**
సంగారెడ్డి జిల్లా :- చదువే బంగారు భవిష్యత్తని ప్రతి చిన్నారి చదువుకోవాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓంప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. ఖైసర్ అన్నారు. శనివారం వీధి బాలల దినోత్సవం సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని విజ్ఞాన్ టాలెంట్ స్కూల్లో విద్యార్థుల హక్కులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. విద్య బాలల హక్కు అని, విద్యతోనే పిల్లల భవిష్యత్తు వెలుగులు నిండుతాయని, చదువే సమాజాన్ని సరైన దిశలో నడిపించే శక్తి అని పేర్కొన్నారు. బాలలపై ఎలాంటి వివక్ష, బాల కార్మిక వ్యవస్థ ఉండకూడదని, పిల్లలకు విద్య, ఆరోగ్యం, భద్రత వంటి హక్కులు తప్పనిసరిగా కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం గైనికాడి సురేష్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జహీరాబాద్‌లో రైల్వే అండర్ బ్రిడ్జ 83A రోడ్ తాత్కాలిక మూసివేత

**జహీరాబాద్ వెలుతురు జనవరి 31:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ఆర్టీసీ బస్టాండ్ వైపు నుంచి హౌసింగ్ బోర్డ్ కాలనీ వైపు వెళ్లే రైల్వే అండర్ బ్రిడ్జ్ రోడ్ (నంబర్ 83ఏ) మరమ్మత్తుల కారణంగా తాత్కాలికంగా మూసివేయనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే వికారాబాద్ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ అధికారిక ధృవ పత్రం ద్వారా జహీరాబాద్ తహసీల్దారుకు సమాచారం అందించారు. రహదారి వెంటనే మరమ్మత్తులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడినందున, ఫిబ్రవరి 1 నుంచి 3వ తేదీ వరకు మూడు రోజులపాటు ఈ రోడ్డులో వాహన రాకపోకలను పూర్తిగా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ మూడు రోజులు ప్రయాణికులు మరియు వాహనదారులు శాంతినగర్ కాలనీ వైపు ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జ్ 83దీ మార్గం ద్వారా ప్రయాణించాలని సూచించారు. ప్రజలు సహకరించి ట్రాఫిక్ నియమాలను పాటించాలని రైల్వే అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ఫిబ్రవరి 12 దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి...**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 31:**
దేశంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు కార్మిక వర్గాన్ని తీవ్రంగా నష్టపరుస్తున్నాయని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి అన్నారు. కార్మికులను మోసం చేస్తూ, వారిని ఆధునిక బానిస వ్యవస్థ వైపు నెట్టే కుట్రలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా విధానాలు అమలు చేస్తోందని ఆమె ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని శ్రామిక్ భవన్‌లో జరిగిన సీఐటీయూ జహీరాబాద్ ఏరియా విస్తృత స్థాయి సమావేశంలో కాసు మాధవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి, కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం పాత కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే కార్మికులకు ఉన్న కనీస హక్కులు కూడా దూరమవుతాయని, ఉద్యోగ భద్రత కోల్పోయే ప్రమాదం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా సీఐటీయూ తో పాటు ఇతర కార్మిక సంఘాలు ఉద్యమాలు చేపడుతున్నాయని, అందులో భాగంగానే ఫిబ్రవరి 12న దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు తగిన గుణపాఠం చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్, వివిధ రంగాల యూనియన్ల నాయకులు దశరథ్, నరేష్, నందమ్మ, గౌరమ్మ, శశికళ, ఆనంద్, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ కు టికెట్ ఇవ్వొద్దంటు మహిళల నిరసన



**జహీరాబాద్ వెలుతురు జనవరి 31:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని 37వ వార్డులో రాజకీయ ఉత్కంఠ కొనసాగుతోంది. స్థానిక మహిళలు మాజీ కౌన్సిలర్ రాములు నేతకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వరాదు అని శనివారం రోడ్డెక్కి నిరసన తెలిపారు. వార్డుకు చెందిన పలువురు మహిళలు మాట్లాడుతూ, రాములు నేత తనకే టికెట్ ఖాయమైందని ప్రచారం చేస్తున్నదానికి వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తపరిచారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి కౌన్సిలర్‌గా గెలిచినప్పటికీ, రాములు నేత వార్డులో ఏకంగా పనులు చేయలేదని, స్థలాలను కబ్జా చేసుకోవడం తప్ప ప్రజలకు మేలు చేయలేదని వారు ఆరోపించారు. మహిళలు రాములు నేతకు టికెట్ ఇచ్చినట్లయితే ఒడిస్తామని హెచ్చరించారు. అలాగే, రాములు నేత కాకుండా మంచి వ్యక్తికి టికెట్ ఇవ్వబడితే గెలిపిస్తామని స్పష్టంగా తెలిపారు. నిరసనలో పాల్గొన్న మహిళలు, స్థానిక పార్టీ నాయకులను సానుకూలంగా స్పందించమని డిమాండ్ చేశారు. ఈ సంఘటనతో 37వ వార్డు మున్సిపల్ ఎన్నికల వాతావరణం మరింత ఉద్రిక్తమవుతోంది.

## ఆనేగుంట గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సమావేశం



**జహీరాబాద్ వెలుతురు జనవరి 31:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆనేగుంట గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ గ్రామీణ ఎస్ఐ కాశీ నాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిందని, వాటిని ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. వివక్ష, అన్యాయాలు ఎదురైనప్పుడు చట్ట పరమైన మార్గాలను ఆశ్రయించాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఎస్సీ బాలుర హాస్టల్ వార్డెన్, ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్, ఆర్ఐతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆధునిక భారతదేశానికి ఆదర్శవంతమైన తొలి దేశీ ప్రజాస్వామ్య పాలకుడు సర్దార్ సర్వాయి పాపన్న

*భారతదేశ చరిత్రలో 'గణతంత్రం' (=వజూబఎశ్రీఱఎ) అనగానే మనకు రాజ్యాంగం అమలులోకి వచ్చిన 1950 గుర్తొస్తుంది. కానీ, రాచరికపు సంకెళ్లలో మగ్గుతున్న 17వ శతాబ్దపు దక్కన్ నేలపై, సామాన్య అణగారిన కులాల ఐక్యతతో ఒక 'ప్రజా రాజ్యాన్ని' నిర్మించి, తొలి గణతంత్ర స్ఫూర్తిని రగిల్చిన ధీశాలి సర్దార్ సర్వాయి పాపన్న. ప్రజాస్వామ్యం అంటేనే ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలతో పాలించబడేది. దక్కనులో ప్రజాస్వామ్యం ఏర్పాటు చేయడానికి పాపన్న గణతంత్ర వ్యూహంలో ఐదు ప్రధానాంశాలు కనిపిస్తాయి. బ్రాహ్మణ భావజాల వ్యతిరేకత, సామ్రాజ్యవాద ధిక్కారం, భూస్వామ్య వ్యతిరేకత, బుద్ధుని సమతావాదం మరియు దళిత బహుజన రాజ్యాధికారం.*


సర్వాయి పాపన్నలో అత్యంత ఆధునికమైన ఆలోచనలు ఉండేవి. సమకాలీన భారతీయ రాజులకు గానీ సామాన్యులకు కానీ ఎవ్వరికీ లేని దార్శనికత ఆయనలో కనిపించేది. ఆనాటి రాజులందరూ బ్రాహ్మణులకు మాన్యాలిచ్చి పోషిస్తే, పాపన్న అందుకు భిన్నంగా అణగారిన వర్గాలకే దేవాలయాల్లో అర్చకత్వ బాధ్యతలు అప్పగించి, సామాజిక సమానత్వానికి పునాది వేశారు. రాజకీయ గణస్వామ్యమే కాదు, సామాజిక ప్రజాస్వామ్యానికీ, సమానత్వానికీ నేటికీ ఇదొక మార్గదర్శక నిర్ణయం.

సమాజ నిర్మాణాన్ని పూర్తిగా అవగాహన చేసుకున్న ఏకైక పాలకుడు సర్వాయి పాపన్న. ఆయన తన సైన్యంలో మాదిగ, మాల, చాకలి, కుమ్మరి, మంగలి, ముత్రాసి, దూదేకుల వంటి అణగారిన, బహుజన కులాలకు భాగస్వామ్యం కల్పించారు. ఉద్యోగస్వామ్యం కాదు. పాలనాస్వామ్యం. ఇది చారిత్రాత్మక నిర్ణయం. ప్రపంచ చరిత్రలో ఎక్కడా ఇలాంటిది లేదు. ప్రజలందరికీ పాలనలో సమాన హక్కును కల్పించాడు. ఆ తరువాత భారతదేశానికి వచ్చిన బ్రిటీషు ఉద్యోగస్వామ్య విధానం పౌరులను బానిసలుగా, దేశాన్ని మతం, కులం, ప్రాంతం, లింగవివక్షత పేర ప్రజలను విడగొట్టి అభివృద్ధి చెందనీయకుండా చేసింది. అంతకు ముందే పాలకుడుగా ఉన్న సర్వాయి పాపన్న చాకలి సర్వన్నను తన ప్రధాన అనుచరుడిగా, ముత్రాసి ఎల్లయ్యను పూజారిగా, మాల కులపు స్త్రీకి సుంకరి వృత్తిని ఇవ్వడం ద్వారా నేటి 'రిజర్వేషన్ల' కన్నా ముందే ప్రాతినిధ్య ప్రజాస్వామ్యాన్ని (Representative Democracy) ఆయన ఆచరించారు. ఇది ఇప్పుడు మనం చూస్తున్న సామాజికతను మించిన సమానత్వం. సౌభ్రాతృత్వం.

భారతదేశ చరిత్రలో సమాజ నిర్మాణాన్ని మానవత్వంతో సమానత్వంతో పూర్తిగా అవగాహన చేసుకున్న ఏకైక పాలకుడు సర్వాయి పాపన్న. సొంతగడ్డ మీద మోసంతో ఆయన చేతుల్లో నుండి అధికారం దక్కించుకున్న అగ్రవర్గాలు నిలబెట్టుకోలేకపోయారు. సమాజాన్ని అర్థం చేసుకోవడంలో, సమాజాన్ని ఐక్యత వైపుకు నడిపించడంలో విఫలమయ్యారు. ఫలితంగా దేశాన్ని బ్రిటీషువారికి అప్పగించారు. వారు ఇక్కడ దేశాన్ని దోచుకోవడానికి ముందుగా రాజులను, ఆ వ్యూహం విజయవంతమవడంతో తర్వాత పౌరులను విడగొట్టారు. పౌరులందర్నీ బానిసలుగా మార్చుకునే కొత్త ఉద్యోగ స్వామి విధానాన్ని ఏర్పాటు చేశారు. శక్తిమంతులను, బుద్ధిమంతులను వారి బానిసలుగా మార్చుకున్నారు.

బ్రిటీష్ ఉద్యోగస్వామ్య విధానం దేశాన్ని మతం, కులం, ప్రాంతం, లింగవివక్షతల పేర ప్రజలను విడగొట్టి దేశం అభివృద్ధి చెందనీయకుండా చేసింది. మన వేలును మన కంట్లో పొడుచుకునే విధంగా తయారు చేశారు.

పాలకుడుగా సర్వాయి పాపన్న పౌరులను ఏకం చేశాడు. పాలన బాధ్యతలను సమాన ప్రాధాన్యత, బాధ్యతగా పౌరులకు అప్పగించాడు. మాతృదేశ ఆత్మగౌరవం, తెగువను కాపాడుకోవడానికి అందరినీ ఏకం చేశాడు. ఆయన తన పాలనలో ఆదర్శవంతమైన ఉద్యోగస్వామ్యంకు చోటు కల్పించాడు. సైన్యంలో మాదిగ, మాల, చాకలి, కుమ్మరి, మంగలి, ముత్రాసి, దూదేకుల వంటి అణగారిన, బహుజన కులాలకు భాగస్వామ్యం కల్పించాడు. అది నిజమైన ఉద్యోగస్వామ్యం. పాలనాస్వామ్యం. ఇది చారిత్రాత్మక నిర్ణయం. ప్రపంచ చరిత్రలో ఎక్కడా ఇలాంటిది లేదు. ప్రజలందరికీ పాలనలో సమాన హక్కును కల్పించాడు.



సర్వాయి పాపన్న గణతంత్ర ఆకాంక్ష సమర్థవంతమైనది. సంపూర్ణమైనది. సర్వాయిపేట, షాపురం, తాటికొండలలో ఆయన నిర్మించిన కోటలు, బురుజులు ఆయన పకడ్బందీ వ్యూహరచనకు సాక్ష్యాలు. షాపురం కోటలో 60 అడుగుల ఎత్తైన బురుజులు, ఏనుగులు నీటిని మోయగలిగేలా నిర్మించిన అతిపెద్ద రహస్య సొరంగ మార్గాలు ఆనాటి ఆయన సాంకేతిక ఆసక్తి, ప్రతిభ, ఆధునికత, దార్శనికతకు అద్దం పడతాయి.

ఒక పాలకుడికి ఉండాల్సిన తెగువ, కారుణ్యం పాపన్నలో స్పష్టంగా కన్పిస్తాయి. వరంగల్ కోటను ఆక్రమించి వేలమంది బందీలను విముక్తం చేయడం ద్వారా ఆయన పీడిత ప్రజల దైవంగా నిలబడ్డారు.

అయితే మొగల్ చరిత్రకారులు పాపన్నను 'బందిపోటు'గా చిత్రించే ప్రయత్నం చేశారు. ఆయన మడులు మాన్యాలు ఇవ్వలేదన్న కోపంతో అగ్రవర్గ చరిత్రకారులు చరిత్రలో ఆయనకు స్థానం లేకుండా చేశారు. ఇంత గొప్ప చరిత్ర కలిగిన బహుజన వీరుడు ఆ వర్గాల్లో ఉన్నాడని ఆ ప్రజలు తెలుసుకుంటే... అధికారంలో వాటా అడుగుతారని, తమ పెత్తనం పోతుందని ఆ వర్గాల పాలకులు కుట్రలు చేస్తూనే ఉన్నారు. నేటికీ కావాలని చరిత్రను మరుగుపరుస్తున్నారు. ప్రజలు తమ వాస్తవ చరిత్రను తెలుసుకుంటే జాతి మేల్కొంటుంది. దేశం బాగుంటుంది. కాబట్టి పాలకులు అభ్యుదయ కోణంలో ఆలోచించి సర్వాయి పాపన్న వంటి వీరుల చరిత్రను మరింత లోతుగా పరిశోధన, అధ్యయనం చేయించాలి. వీరులు త్యాగధనుల చరితను మరవకుండా రేపటి తరానికి బోధించాలి. చరిత్రలో దేశం గతంలో నష్టపోయిన విధంగా నష్టపోకూడదు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర మూలాలు, వాస్తవిక చరిత్ర ఆధారాలు ఇక్కడ కంటే లండన్ మ్యూజియంలో, పాశ్చాత్య దేశాల లైబ్రరీలలో ఉన్నాయి. కాబట్టి ప్రభుత్వం చొరవ చూపి దీన్నంతా వెలికి తీయాలని ప్రార్థిస్తున్నాను. కవులు, కళాకారులు ఆయన వారసత్వం, గొప్పదనం పైన కలాలు, కళాలు కదిలించాలి.

జె.ఎ. బోయెల్ వంటి ఆంగ్లేయులు జానపదుల పాటల ద్వారా పాపన్న అసలైన చరిత్రను వెలికితీశాడు. పాపన్న చారిత్రక ఔన్నత్యాన్ని చాటడానికి ప్రముఖ చరిత్రకారుడు మల్లంపల్లి సోమశేఖర శర్మ అన్నట్టుగా "దుర్గములను సాధించి రాజ్యమును విస్తరించిన వాడు దొర కాక దొంగ ఎట్లగును?..." అన్నట్టుగా ఆయన ముమ్మాటికీ బహుజన దొరే.

ప్రజాస్వామ్యానికి, ప్రజల చేతికి పాలన అందించడానికి సొంత ఆస్తిని సైతం వెచ్చించి, పెళ్లి చేసుకోకుండా నిస్వార్థంగా బహుజనుల కోసం జీవించిన పాపన్న, మరణంలోనూ శత్రువుకు చిక్కని వీరుడు. రాజ్యాధికారం సాధించాలంటే 'కులస్పృహ'తో ఐక్యం కావాలన్న పాపన్న సిద్ధాంతం బహుజనులకు ఒక దిక్సూచి. ఆయన నిర్మించిన కోటలు నేడు శిథిలమై ఉండవచ్చు. కానీ ఆయన రగిల్చిన ఆత్మగౌరవ జ్వాల మాత్రం నేటికీ బహుజన గుండెల్లో ప్రజ్వరిల్లుతూనే ఉంది.

**జై..పాపన్న...**



**బొంగు రఘు గౌడ్**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ సమితి అధ్యక్షులు,

# మెరుగైన పరిపాలన కోసం పిజేఆర్ ఎన్క్లేవ్ ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాల్సిందే

**- అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్**

**అమీన్పూర్ వెలుతురు జనవరి 31:**
మెరుగైన పరిపాలన, అభివృద్ధి, సంక్షేమం కోసం అమీన్పూర్ సర్కిల్ పరిధిలో పిజేఆర్ ఎన్క్లేవ్ ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందార నరసింహా గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని మాధవపురి హిల్స్, జనప్రియ నైల్ వ్యాలీ, RTC సువర్ణ



వ్యాలీ, ఎమీ, వేదిరి. శిల్ప కాలనీలతో నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన దీక్షను సందర్శించి.. ఆయన సంపూర్ణ మద్దతు పలికారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ శరవేగంగా విస్తరిస్తున్న అమీన్పూర్ పరిధిలో 1,20,000 ఓటర్లకు కేవలం రెండు డివిజన్లు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. దీని మూలంగా ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడం సాధ్యం కాదని తెలిపారు.
కిష్టారెడ్డి పేట, పిజేఆర్ ఎన్క్లే పేరుతో నూతనంగా రెండు డివిజన్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని ఐదేళ్లు పట్టి పీడించిన జగన్

**చిత్తూరు,జనవరి31 వెలుతురు:**
ఐదేళ్ల పాటు కొందరు రాష్ట్రాన్ని పట్టి పీడించారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్యాంపర్ చేయలేని విధంగా ఆధునిక టెక్నాలజీ వినియోగించి, పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు'అది మీ భూమి, మీ ఆస్తి.. దానిపై జగన్ ఫొటో ఎందుకు' అని మండిపడ్డారు. కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం శాంతిపురం మండలం తుమ్మిసి వద్ద జరిగిన ప్రజావేదికపై ప్రసంగించారు. ప్రజల ఆస్తుల మీద ఫొటోలు వేసుకున్నారని మండిపడ్డారు. దుర్మార్గం చేసింది చాలక తన పాలనే బెటర్ అంటూ ఇప్పుడు జగన్ మాట్లాడుతున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గెలాక్సీ గ్రానైట్‌తో సర్వే రాళ్లు వేశారని, దానిపై బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు. రాళ్లపై బొమ్మల కోసం రూ. 700 కోట్లు ఖర్చుపెట్టారని ఫైర్ అయ్యారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో నల్లచట్టం తెచ్చారని మండిపడ్డారు. భూ వివాదాలు వస్తే స్థానిక కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా చేశారని ఫైర్ అయ్యారు. ఇంత ఘోరమైన చట్టం చేసి తనదే చాలా గొప్ప చట్టం అంటూ బుకాయిస్తున్నారని దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం చేపట్టిన నల్ల చట్టాన్ని.. తాము అధికారంలోకి రాగానే రద్దు చేశామని.. గత ప్రభుత్వంలో జరిగిన సర్వే తప్పిదాలను సరి చేస్తున్నామని తెలిపారు.. దేశంలోని ఏ రాష్ట్రమూ ఇవ్వనంత స్థాయిలో పెన్షన్ల ద్వారా సంక్షేమం అందిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. 'ప్రతి నెలా రూ. 2,730 కోట్ల మేర పెన్షన్ల పంపిణీ జరుగుతోంది. పెన్షన్ల కోసం తమిళనాడులో రూ. 315 కోట్లు, కర్ణాటకలో రూ. 392 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఏపీలో పేదలకు ఏ స్థాయిలో పెన్షన్ అంద చేస్తున్నామో ప్రజలు ఆలోచించాలి. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయి. ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం ఇచ్చాం. దీపం-2.0 పథకం కింద గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. అన్ని రంగాల్లోనూ మహిళల భాగస్వామ్యం పెరగాలి. ఆడబిడ్డలకు సరైన ప్రాధాన్యం ఇచ్చింది తెలుగుదేశం పార్టీనే. ఆస్తిలో మహిళలకు ఎన్టీఆర్ సమాన హక్కు కల్పించారు. నేను 33 శాతం రిజర్వేషన్‌ను ఉద్యోగాలు, విద్యా రంగంలో అమలు చేశా' అని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. 33 శాతం చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు రాబోతున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. 'భవిష్యత్తులో మహిళలు పెద్ద ఎత్తున ఎంపీలు, ఎమ్మెల్యేలుగా అవుతారు. కుప్పం జలకళను సంతరించు కుంది. హంద్రీ - నీవాతో కాలువ ద్వారా కుప్పంలో అన్ని చెరువులూ కృష్ణా జలాలతో నిండాయి. హంద్రీ - నీవాతో అనంతపురానికి నీళ్లిచ్చాం. 10 లక్షల చెక్ డ్యాంలు నిర్మించాం. హంద్రీ - నీవా, గాలేరు - నగరితో సహా రాయలసీమ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. దేశంలో రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మారింది. ప్రస్తుతం 20 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగు ఉంది. దీన్ని రెట్టింపు చేసి 500 లక్షల మెట్రిక్ టన్నుల సాగు సాధిస్తాం. కూటమి ప్రభుత్వానికి వారసత్వ సమస్యలు ఉన్నాయి' అని సీఎం

# కుప్పంలో 5,555 ఈ-సైకిళ్లు పంపిణీ

- గిన్నిస్ రికార్డుకెక్కిన కార్యక్రమం
- సైకిల్‌పై ప్రజావేదిక వద్దకు చేరిక



**చిత్తూరు,జనవరి31 వెలుతురు:**
కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబురెండో రోజు పర్యటన కొనసాగింది. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. డ్వాక్రా మహిళలకు ఈ-సైకిళ్లు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడారు. నూతన చరిత్రకు కుప్పం నుంచి శ్రీకారం చుట్టాం. కుప్పంలో 5,555 ఈ-సైకిళ్లు పంపిణీ చేసి చరిత్ర సృష్టించాం. గిన్నిస్ రికార్డు వచ్చిందని కాదు.. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోజనాలు ఉంటాయి. ఇంటిపై ఉత్పత్తయ్యే విద్యుత్‌తోనే సైకిల్‌కు ఛార్జింగ్ పెట్టుకోవచ్చు. ఈ సూపర్ సైకిల్.. పైసా ఖర్చు లేకుండానే దూసుకెళ్తుంది. సైకిల్‌కు ఓటేశారు.. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించాం అని సీఎం చంద్రబాబు అన్నారు. అంతకుముందు శివపురం నుంచి ప్రజావేదిక వరకు ఈ-సైకిళ్ల ర్యాలీ



చేపట్టారు. ఈ ర్యాలీలో చంద్రబాబు పాల్గొని దాదాపు 3 కి.మీ ఈ-సైకిల్‌పై వచ్చారు. 5,555 ఈ-సైకిళ్ల పంపిణీ చేపట్టి చిత్తూరు జిల్లా గిన్నిస్ రికార్డు సాధించింది. ఈ మేరకు గిన్నిస్ బుక్ ప్రతినిధులు ప్రకటించారు. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గిన్నిస్ రికార్డు పత్రాన్ని చిత్తూరు జిల్లా కలెక్టర్ అందుకున్నారు. కుప్పంలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన బిజీబిజీగా సాగుతోంది. రెండో రోజు శనివారం ఉదయం కడపల్లిలోని తన నివాసంలో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. అనంతరం ఉదయం 10:00 గంటలకు గుడిపల్లి మండలం బెగ్గిలపల్లెలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసారు. ఆ తర్వాత 11:00 గంటలకు శాంతిపురం మండలం తుమ్మిసి మోడల్ స్కూల్ సమీపంలో 'ఈ-సైకిల్ పంపిణీ-గిన్నిస్ వరల్డ్' కార్యక్రమంలో పాల్గొన్నారు. తుమ్మిసి వద్ద జరిగే బహిరంగ సభ కార్యక్రమం వేదిక వరకు కిలోమీటర్ మేర ఈ-సైకిల్‌పై చంద్రబాబు వెళ్లారు. మధ్యాహ్నం 2:00 గంటలకు ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ కంపెనీల స్టాళ్లను ఆయన పరిశీలించారు..కుప్పం పర్యటన నిమిత్తం.. శుక్రవారమే చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అధికారులు, పార్టీ నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఆదివారం సాయంత్రం కుప్పం నుంచి రాజధాని అమరావతికి బయల్దేరనున్నారు.

# హౌసింగ్ కార్పొరేషన్ కు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల బాధ్యత



**ఖమ్మం, జనవరి31( వెలుతురు):**
పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోన్న సర్కార్.. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని భావిస్తోంది. ఈ మేరకు అన్ని డబుల్ బెడ్ రూం ప్రాజెక్టులను తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ పరిధిలోకి బదిలీ చేసింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులు తాజాగా జారీ అయ్యాయి.తెలంగాణలోని పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు రేవంత్ సర్కార్ ప్రతిష్ఠాత్మక పథకాలు అమలు చేస్తోంది. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల గూడు కోసం రూ. 5 లక్షలు ఆర్థిక సాయం చేస్తోంది. అన్ని నియోజకవర్గాల్లోనూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ఊపందుకుంది. మరో రెండు, మూడు నెలల్లో తొలిదశ ఇండ్ల అందుబాటులోకి రానున్నాయి. ఇక రాష్ట్రంలోని డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలపైనా సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు వివిధ ఇంజనీరింగ్ శాఖల పర్యవేక్షణలో ఉన్న అన్ని డబుల్ బెడ్ రూం ప్రాజెక్టులను ఇక నుంచి తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ పరిధిలోకి బదిలీ చేయాలని డిసైడ్ అయింది. ఈ మేరకు రోడ్లు, భవనాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.ఆయా డబుల్ బెడ్ రూం ఇండ్లను మరింత వేగంగా నిర్మాణాలు చేపట్టే విధంగా.. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయడంలో భాగంగా రేవంత్ సర్కార్ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ముఖ్య కార్యదర్శి జీవో ఎంఎస్ నంబర్ 5ను శుక్రవారం విడుదల చేశారు. గత ప్రభుత్వ హయంలో ఇతర ఇంజనీరింగ్ శాఖలకు అప్పగించిన అన్ని డబుల్ బెడ్ రూం ప్రాజెక్టులను తక్షణమే తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ స్వాధీనం చేసుకోవాలని ఆ ఉత్తర్వుల్లో వెల్లడించారు.ఈ మేరకు అన్ని జిల్లాల్లో ఉన్న డబుల్ బెడ్ రూం ప్రాజెక్టులను ప్రస్తుత ఏజెన్సీల నుంచి సంబంధిత హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లకు ( పీడీలు) బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్లు ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంటుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రాజెక్టులను బదిలీ చేసే బాధ్యతను జీహెచ్ఎంసీ కమిషనర్‌కు అప్పగించారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పూర్తి, కేటాయింపు ప్రక్రియలో గతేడాది మార్చి 22న విడుదల చేసిన జీవో నంబర్ 33లోని పూర్తి మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ ప్రక్రియపై తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌తో పాటుగా జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# డేంజర్ లో మేడిగడ్డ

**కరీంగనర్, జనవరి31( వెలుతురు):**
దేశంలోనే అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్న జలాశయాల జాబితాలో తెలంగాణలోని



మేడిగడ్డ బ్యారేజీ చేరినట్లు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో వెల్లడించింది. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ 2025 తనిఖీల ఆధారంగా దీనిని కేటగిరీ-1 అత్యంత ప్రమాదకరం కింద వర్గీకరించింది. మేడిగడ్డతో పాటు ఉత్తరప్రదేశ్‌లోని లోయర్ ఖజూరి, ఝార్ఖండ్‌లోని బొకారో బ్యారేజీలు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. మరమ్మతులు తక్షణమే చేపట్టకపోతే భద్రతకు పెను ముప్పు పొంచి ఉందని కేంద్రం హెచ్చరించింది. దేశవ్యాప్తంగా 50 ఏళ్లు దాటిన డ్యామ్‌లు 1,681 ఉన్నాయని, డ్యామ్ సేఫ్టీ యాక్ట్-2021 ప్రకారం వీటిపై రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించింది.దేశవ్యాప్తంగా ఉన్న జలాశయాల భద్రతపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో కీలక గణాంకాలను వెల్లడించింది. తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ (లక్ష్మి) బ్యారేజీ దేశంలోనే అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్న మొదటి మూడు డ్యామ్‌ల జాబితాలో చేరడం ఆందోళన కలిగిస్తోంది. లోక్‌సభలో ఎంపీలు అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) 2025 వర్షాకాలం తర్వాత నిర్వహించిన తనిఖీల్లో మూడు ప్రధాన జలాశయాలను 'కేటగిరీ-1' (అత్యంత ప్రమాదకరం) కింద వర్గీకరించారు. అందులోతెలంగాణలోని మేడిగడ్డ బ్యారేజీ, ఉత్తరప్రదేశ్‌లోని లోయర్ ఖజూరి డ్యామ్, ఝార్ఖండ్‌లోని బొకారో బ్యారేజీ.ఈ జలాశయాల భద్రత విషయంలో తక్షణమే నివారణ చర్యలు , మరమ్మతులు చేపట్టకపోతే భారీ రిస్క్ పొంచి ఉందని కేంద్రం స్పష్టం చేసింది. మేడిగడ్డ విషయంలో తలెత్తిన లోపాలను సరిదిద్దేందుకు మరియు బ్యారేజీ రక్షణ కోసం ఎన్‌డీఎస్ఏ సూచించిన జాగ్రత్తలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది.డ్యామ్ సేఫ్టీ యాక్ట్-2021 ప్రకారం ప్రతి ఏటా వర్షాకాలం ముందు మరియు తర్వాత జలాశయాల భద్రతను తనిఖీ చేయడం తప్పనిసరి. 2025లో వర్షాకాలం ముందు 6,524 డ్యామ్‌లను, వర్షాకాలం తర్వాత 6,553 డ్యామ్‌లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. భారతదేశంలో ప్రస్తుతం 50 ఏళ్లు పైబడిన జలాశయాలు 1,681 ఉన్నాయని కేంద్రం తెలిపింది. ఇవి కాలం చెల్లిన నిర్మాణాలు కావడంతో వీటి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.గతంలో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగిపోవడం, పగుళ్లు రావడం వంటి ఘటనల నేపథ్యంలో కేంద్ర నిపుణుల కమిటీ పర్యవేక్షణ కొనసాగుతోంది. కేటగిరీ-1 కింద వర్గీకరించడమంటే.. నిర్మాణ పరంగా అది తీవ్రమైన వైఫల్యాలను ఎదుర్కొంటోందని అర్థం. మరమ్మతులలో జాప్యం జరిగితే దిగువన ఉన్న గ్రామాలపై దాని ప్రభావం పడే అవకాశం ఉంటుంది. జలాశయాల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించకూడదని, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని నిరంతర పర్యవేక్షణ ఉండాలని కేంద్రమంత్రి సూచించారు

# గోవధ జరుపుతున్నారని గ్రామస్తుల ఫిర్యాదుతో బిజెపి పార్టీ శ్రేణుల ఆందోళన

**ఖమ్మం జనవరి31( వెలుతురు):**
ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం గంగారం పంచాయతీ రామ గోవిందాపురం రేకుల షెడ్ లో కొందరు వ్యక్తులు అక్రమంగా గోవులను బంధించి గోవధ జరుపుతున్నారని గ్రామస్తులు బిజెపి పార్టీ వారికి ఇచ్చిన సమాచారంతో బిజెపి పార్టీ శ్రేణులు ఆందోళనకు దిగటంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు షెడ్ ని పరిశీలించి 35 పైగా ఉన్న ఆవులను,ఎద్దులను,లేగ దూడలను పోలీస్ స్టేషన్ కు వ్యాన్ లలో తరలించారు

# ఎర్రవల్లి వర్సెస్ జూబ్లీహిల్స్

**హైదరాబాద్, జనవరి31( వెలుతురు):**
తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో గురువారం చోటుచేసుకున్న పరిణామాలు అత్యంత వేగంగా, నాటకీయంగా సాగాయి. గురువారం ఉదయం సిట్ అధికారులు నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లి నోటీసులు అందజేయడంతో మొదలైన ఈ ప్రక్రియ, సాయంత్రానికి కేసీఆర్ ఇచ్చిన ఘాటైన సమాధానంతో కొత్త మలుపు తీసుకుంది. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరుకావాలని పోలీసులు కోరగా, కేసీఆర్ మాత్రం తన లిఖితపూర్వక సమాధానంలో చట్టపరమైన అంశాలను ప్రస్తావిస్తూ నో చెప్పారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం చివరి దశలో ఉండటంతో తానే అభ్యర్థులకు బి-ఫారాలు కేటాయించాల్సి ఉందని, అందుకే హాజరుకాలేనని స్పష్టం చేశారు.కేసీఆర్ తన సమాధానంలో కేవలం ఎన్నికల బిజీనే కాకుండా, చట్టంలోని కీలక నిబంధనలను గుర్తు చేశారు. 65 ఏళ్లు దాటిన వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు పిలవకూడదని, వారి నివాసంలోనే విచారించాలని ఉన్న నిబంధనను ఆయన తన రక్షణ కవచంగా మార్చుకున్నారు. తాను ప్రస్తుతం ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనే నివసిస్తున్నానని, అక్కడికే వచ్చి విచారించుకోవచ్చని ఆయన ఆఫర్ ఇచ్చారు. దీంతో పోలీసులు ఆయనను జూబ్లీహిల్స్ ఏసీబీ కార్యాలయానికి రప్పించాలనే ప్రాథమిక ఆలోచనను తాత్కాలికంగా పక్కన పెట్టాల్సి వచ్చింది.కేసీఆర్ ఇచ్చిన సమాధానం కేవలం సమాచారం మాత్రమే కాదు, అందులో లోతైన న్యాయపరమైన అంశాలు ఉన్నాయి. ఆయన నివాస స్థలం ఎక్కడ? విచారణ ఎక్కడ జరపాలి? అనే విషయాలపై స్పష్టత కోసం సిట్ అధికారులు ఇప్పుడు న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటున్నారు. శుక్రవారం విచారణ ఉండదని



స్పష్టమైపోయింది. సిట్ ఈ మేరకు కేసీఆర్ కు సమాచారం ఇచ్చింది. అయితే, తదుపరి నోటీసులు ఎప్పుడు ఇస్తారు? అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఊపందుకునే లోపే విచారణ ముగించాలని ప్రభుత్వం భావిస్తుందా, లేక ఎన్నికల తర్వాతే దీనిపై దృష్టి పెడుతుందా అనేది వేచి చూడాలి.బీఆర్ఎస్ ఈ నోటీసులను రాజకీయ కక్షసాధింపుగా మలిచి సానుభూతి పొందాలని చూస్తుంటే, కాంగ్రెస్ మాత్రం అక్రమాలను బయటపెడుతున్నామనే సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్తోంది. నామినేషన్ల చివరి రోజైన శుక్రవారాన్ని కేసీఆర్ ఎంచుకోవడం వెనుక, క్యాడర్‌లో నైతిక బలాన్ని పెంచే ఉద్దేశం కూడా ఉందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. మొత్తానికి, విచారణ వాయిదా పడటం అనేది ప్రస్తుతానికి కేసీఆర్‌కు తాత్కాలిక ఊరటనిచ్చినప్పటికీ, సిట్ మాత్రం ప తదుపరి నోటీసుల కోసం రంగం సిద్ధం చేస్తోంది. మరో వైపు కేసీఆర్ తన సమాధానంలో కేవలం రాజకీయ కారణాలనే కాకుండా, చట్టంలోని కీలక నిబంధనలను కూడా ప్రస్తావించారు.సీఆర్‌పీసీ సెక్షన్ 160ని ఉటంకిస్తూ, దర్యాప్తు అధికారులు సాక్షులను లేదా విచారించాల్సిన వ్యక్తులను ఎక్కడ విచారించాలనే విషయాన్ని గుర్తు చేశారు. 65 ఏళ్లు పైబడిన వాళ్లను దివ్యాంగులను, నివసించే ప్రాంతం కాకుండా ఇతర చోట్ల విచారణ నిమిత్తం పిలవకూడదని చట్టం చెబుతోందని ఆయన తెలిపారు. చట్టం ప్రకారం 65 ఏళ్లు పైబడిన వ్యక్తిని దర్యాప్తు బృందం వారు నివసించే చోటే విచారించాల్సి ఉంటుందని అన్నారు. ఈ నిబంధన మేరకు తనను విచారించాలనుకుంటే సిద్ధిపేట జిల్లా ఎర్రవల్లి గ్రామంలోని తన నివాసానికి రావాలని పోలీసులకు సూచించారు. అధికారుల వీలును బట్టి మరో తేదీని ఖరారు చేయాలని, ముందస్తు నోటీసుతో తన నివాసానికి వచ్చి విచారణ జరపవచ్చని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేశానని, ప్రస్తుతం ప్రతిపక్ష నేతగా ఉన్నానని కేసీఆర్ తన లేఖలో నొక్కి చెప్పారు. ఈ దేశపు బాధ్యతాయుతమైన పౌరుడిగా దర్యాప్తుకు తన పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా దర్యాప్తు సంస్థలు అడిగే ప్రశ్నలకు సమాధానమిచ్చేందుకు తాను సిద్ధమని, అయితే అది చట్టం కల్పించే వెసులుబాటు మేరకు తన ఇంట్లోనే జరగాలని ఆయన కోరారు. భవిష్యత్‌లో నోటీసులు ఏవైనా ఉంటే తన ఎర్రవల్లి నివాసానికే పంపాలని సూచించారు.

# రిజిస్ట్రేషన్ల శాఖలో కీలక మార్పులు

**నిజామాబాద్, జనవరి31( వెలుతురు):**
తెలంగాణ రిజిస్ట్రేషన్ల శాఖలో దశాబ్దాల నాటి పాత పద్ధతులకు ప్రభుత్వం స్వస్తి పలికింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అధికారులు ఎత్తైన గద్దెలపై కూర్చునే సంప్రదాయాన్ని రద్దు చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇకపై అధికారులు సామాన్యుల తరహాలోనే నేలపై టేబుల్, కుర్చీ వేసుకుని విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రజలకు, అధికారులకు మధ్య దూరాన్ని తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే.. అద్దె భవనాల్లో నడుస్తున్న కార్యాలయాలను తక్షణమే ప్రభుత్వ భవనాల్లోకి తరలించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని అన్ని కేంద్రాల్లో ఇప్పటికే గద్దెలను తొలగించి, సొంత భవనాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేశారు.తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రేషన్ల శాఖలో దశాబ్దాలుగా కొనసాగుతున్న పాత సంప్రదాయాలకు స్వస్తి పలుకుతూ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు చేపట్టింది. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఉన్నతాధికారుల హోదాను ప్రదర్శించే గద్దె సంప్రదాయాన్ని రద్దు చేయడంతో పాటు.. అన్ని కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకే తరలించాలని నిర్ణయించింది. ప్రజలకు, అధికారులకు మధ్య దూరాన్ని తగ్గించి పారదర్శకమైన




పాలన అందించడమే ఈ మార్పుల ప్రధాన ఉద్దేశం. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సబ్ రిజిస్ట్రార్ కూర్చునే చోట ఒక ఎత్తైన గద్దెను నిర్మించి.. దాని చుట్టూ ఎరుపు రంగు వస్త్రం కప్పడం బ్రిటిష్ కాలం నాటి ఆచారంగా వస్తోంది. డాక్యుమెంట్ల పరిశీలన సమయంలో అధికారులు ఎత్తులో కూర్చోవడం వల్ల సామాన్య ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారనే అభిప్రాయం వ్యక్తమైంది. దీనిపై స్పందించిన రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హన్మంతు, రెండు వారాల క్రితమే కీలక ఆదేశాలు జారీ చేశారు. అధికారులు ఇకపై సాధారణ టేబుల్, కుర్చీ వేసుకుని నేలపైనే కూర్చొని విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని అన్ని కార్యాలయాల్లో ఇప్పటికే ఈ గద్దెలను తొలగించారు.రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాల వల్ల ఖజానాపై భారీగా భారం పడుతోంది. దీనిని నివారించేందుకు ఇకపై ఏ శాఖా కార్యాలయం కూడా అద్దె భవనాల్లో ఉండకూడదని ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నిజామాబాద్ అర్బన్, రూరల్, బోధన్, భీమ్‌గల్ వంటి పలు ప్రాంతాల్లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ప్రైవేటు భవనాల్లోనే నడుస్తున్నాయి. వీటన్నింటికీ ప్రభుత్వ భవనాలను కేటాయించాలని జిల్లా రిజిస్ట్రార్ ప్రసూన ఇప్పటికే కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ భవనాల్లోకి మారడం వల్ల కేవలం అద్దె ఆదా అవ్వడమే కాకుండా.. ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించే వీలుంటుంది. పార్కింగ్ సమస్యలు, వెయిటింగ్ హాల్స్ లేకపోవడం వంటి ఇబ్బందులకు తావుండదు. నిజామాబాద్ అర్బన్ వంటి కొన్ని చోట్ల సాంకేతిక కారణాల వల్ల జాప్యం జరుగుతున్నప్పటికీ.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సరళతరం చేస్తూ.. డిజిటల్ సేవలపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది. కార్యాలయాల తరలింపు పూర్తయితే సామాన్యులకు సేవలు మరింత వేగంగా అందుతాయని భావిస్తున్నారు.

# రంగారెడ్డిలో పీఠం...నీదా... నాదా...

**రంగారెడ్డి, జనవరి31( వెలుతురు):**
మున్సిపల్ పీఠం నీదా నాదా అన్నట్లుగా ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటికే ప్రచారం ప్రారంభిం చాయి. జిల్లాలోని వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్ మున్సిపాలిటీలు ఉన్నాయి. కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీల నుండి కౌన్సిలర్ పోటీ చేసేందుకు అభ్యర్థుల నుండి పెద్ద మొత్తంలో డిమాండ్ ఉండటంతో ఈ రెండు పార్టీలు టికెట్లు కేటాయించే విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నాయి. నామినేషన్ల ఘట్టం ముగిసిన కూడా ఇంకా ఎవరికీ అధికారికంగా టికెట్లు కేటాయిస్తునట్లు చెప్పలేదు. కొన్ని చోట్ల మాత్రం ప్రచారం ప్రారంభించుకోవాలని ఆశావాహులకు సూచిస్తున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో బిజెపి, ఎంఐఎం పార్టీలు కూడా తమ బలాన్ని చూపించుకునే ప్రయత్నం చేస్తున్నాయి. గత ఎన్నికల్లో గెలిచిన బిజెపి అభ్యర్థులకు ఈసారి తిరిగి టికెట్ ఇచ్చి గెలిపించుకోవడంతో పాటు జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలో కౌన్సిలర్ సీట్లను ఘననీయంగా పెంచుకోవాలని బిజెపి అధిష్టానం స్థానిక నాయకులను ఆదేశించినట్లు సమాచారం. ఈ మేరకు బిజెపి ప్రయత్నాలు ప్రారంభించింది. ఇక ముస్లిం ప్రాబల్యం ఉన్న ప్రతి చోట ఎంఐఎం అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవాలని ఎంఐఎం అభ్యర్థులు వ్యూహాలు పన్నుతున్నారు. మున్సిపల్ పీఠాన్ని ఆశిస్తున్న ప్రధాన పార్టీలకు మన తోడు తప్పనిసరి అయ్యేలా సీట్లు సాధించాలనే ప్రయత్నంలో ఎంఐఎం నాయకులు ఉన్నారు. వికారాబాద్ మునిసిపల్ చైర్మన్ పీఠం ఈసారి ఎవరు దక్కించుకుంటారనే దానిపై ఓటర్లు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. వికారాబాద్ మునిసిపల్ మొత్తం 34 వార్డులు ఉండగా 58, 117 మంది ఓటర్లు ఉన్నారు. 2020లో వికారాబాద్ మునిసిపల్ చైర్మన్ జనరల్ మహిళకు కేటాయించగా ఈ దఫా ఎస్సీ మహిళకు కేటాయించారు. వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఎస్సీ ఉండటంతో ప్రస్తుతం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ల సన్నిహితుల్లో ఎవరో ఒకరికి ఈ పదవి దక్కనుందని ప్రచారం జరుగుతుంది. చైర్మన్ పదవి దక్కించుకోవడం ఇద్దరూ నాయకులకు సవాలుగా మారిందికాంగ్రెస్ పార్టీ తరఫున చైర్మన్ రేసులో స్పీకర్ కుమార్తె అనన్య ఉన్నట్లు ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చారు. బీఆర్ఎస్ నుండి చైర్మన్ రేస్ లో ఎవరున్నారనే విషయంపై ఇంకా తుది నిర్ణయానికి రాలేదు. బీఆర్ఎస్ మాజీ




ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ సతీమణి డాక్టర్ సబిత పోటీలో ఉంటున్నట్లు ప్రచారం జరుగుతున్నా అధికారికంగా ఎక్కడ ప్రకటించడం లేదు. అయితే బిఆర్ఎస్ ప్రకటించే చైర్మన్ అభ్యర్థి ఎవరనే దానిపైనే గెలుపోటములు నిర్ణయించబడతాయని రాజకీయ విశ్లేషకులు చెబుతు న్నారు. 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వికారాబాద్ బిఆర్ఎస్ చైర్మన్ గిరిని దక్కించుకోగా తదనంతరం చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల కారణంగా చైర్మన్ అభ్యర్థి హస్తం చెంతకు చేరింది.జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలలో తాండూర్ పెద్ద మున్సిపాలిటీ 36 వార్డులు ఉండగా 77,110 మంది ఓటర్లు ఉన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత జరిగిన రెండుసార్లు మున్సిపల్ ఎన్నికల్లో ఇక్కడ మహిళలే చైర్మన్ పీఠంపై కూర్చున్నారు. ఈసారి మాత్రం బీసీ జనరల్ కావడంతో అధికార ప్రతిపక్ష పార్టీల నుండి చైర్మన్ ఆశావాహుల సంఖ్య భారీగా ఉంది. తాండూర్ అసెంబ్లీ నియోజకవర్గం జనరల్ ఉండటంతో అధికార ప్రతిపక్షాల మధ్య ఎప్పుడు రాజకీయ ఆధిపత్య పోరు కొనసాగుతుంది. ఇక్కడ అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ తో పాటు బిజెపి, ఎంఐఎంల కు కూడా బలమైన క్యాడర్ ఉంది. 2020 మునిసిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పదికి పైగా కౌన్సిల్ స్థానాలు గెలిచి అధికార పార్టీకి చెమటలు పట్టించింది.మునిసిపల్ ఎన్నికలను కూడా ప్రస్తుత ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గత రెండుసార్లు బీఆర్ఎస్ బల్దియా పీఠాన్ని దక్కించుకోవడంతో ఈసారి కూడా విజయం సాధించి హ్యాట్రిక్ సాధించాలని చూస్తున్నారు. అయితే అధికార కాంగ్రెస్ మాత్రం ఎలాగైనా మునిసిపల్ చైర్మన్ పదవిని అస్తగతం చేసుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. కాంగ్రెస్ తరపున చైర్మన్ రేస్ లో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. బిఆర్ఎస్ నుండి మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల నర్సింలు, బిజెపి నుండి యు. రమేష్ కుమార్లు పోటీలో ఉన్నారు. వీరిలో చైర్మన్ పీఠం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సి ఉంది.కొడంగల్ మున్సిపల్ 12 వార్డులు, 27,614 మంది ఓటర్లు ఉన్నారు. ఇక్కడ చైర్మన్ జనరల్ కావడంతో అధికార కాంగ్రెస్ లో పోటీ తీవ్రంగా ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో ఎవరు చైర్మన్ అయినా అభివృద్ధి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆశతో అభ్యర్థులు ఉన్నారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ నుండి తాజా మాజీ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి మరోసారి చైర్మన్ పీఠాన్ని ఆశిస్తున్నారు. ఆయన మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి తనయుడు కావడం కొంత కలిసి వచ్చే అవకాశం ఉంది.ఆయనతో పాటు మరో సీనియర్ నాయకుడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా చైర్మన్ పీఠాన్ని బలంగా ఆశిస్తున్నారు. ఈయనకు కూడా రాజకీయ నేపథ్యం ఉంది. ప్రశాంత్ గుప్తా తాత నంద్యాల వెంకటయ్య చిన్నాన్న నందారం సూర్యనారాయణ ఇద్దరు గతంలో కొడంగల్ ఎమ్మెల్యేలుగా పని చేసిన వారే. జగదీశ్వర్ రెడ్డి, ప్రశాంత్ గుప్తులు ఇద్దరు కాంగ్రెస్ వారే కావడంతో అధిష్టానం ఎవరి వైపు ముగ్గు చూపుతుందో వేచి చూడాల్సి ఉంది. బీఆర్ఎస్ నుండి చైర్మన్ పోటీలో ఎవరున్నారనే విషయంపై ఇంకా ఓ నిర్ణయానికి రాలేదు.పరిగి మునిసిపాలిటీ ఈసారి బీసీ జనరల్ కు కేటాయించబడింది. ఈ మునిసిపాలిటీలో 18 వార్డులు ఉండగా 27,614 మంది ఓటర్లు ఉన్నారు. 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. ఈసారి స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎలాగైనా పరిగి మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలనే పట్టుదలతో ఉన్నారు. గెలిచే అవకాశం ఉన్న నాయకులకే కౌన్సిలర్ టికెట్లు ఇస్తున్నట్లు స్థానిక నాయకులు చెబుతున్నారు. గెలుపు వ్యూహం లో భాగంగానే చైర్మన్ అభ్యర్థి ఎవరనే విషయాన్ని గోప్యంగా ఉంచి ఎన్నికలకు పోతున్నారు. ఇది ఇలా ఉండగా బీఆర్ఎస్ పార్టీ సైతం రెండోసారి మున్సిపల్ పీఠాన్ని దక్కించుకునేందుకు అన్ని రకాల ప్రయత్నాలు ప్రారంభించింది. బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థిగా చివన్నోళ భాస్కర్ ను ప్రకటించి ఇప్పటికే ఎన్నికల ప్రచారం ప్రారంభించింది.

# అరచేతిలో బడ్జెట్ అప్ డేట్స్...




**న్యూఢిల్లీ, జనవరి31( వెలుతురు):**
బడ్జెట్ వస్తున్న ప్రతీసారి "నాకేంటి లాభం" అని సామాన్యులు ఎదురు చూస్తుంటారు. ట్యాక్స్ రిలీఫ్‌లు ఉంటాయా? నిత్యవసర ధరల పెరుగుదలపై ప్రభావమెంతా..? ఏయే రంగాలకు ఉపశమనం కలుగుతుంది. ఏ రంగాలపై బాదుడు తప్పదు అన్న ఆసక్తి ఉంటుంది. ఈసారి ద్రవ్యోల్బణం నుండి ఉపశమనం లభిస్తుందా లేదా జేబుపై భారం పెరుగుతుందా? అనేదానిపై దేశ వ్యాప్తంగా బడ్జెట్ ప్రసంగం కోసం ఎదురు చూస్తంటారు. ఈ క్రమంలోనే ఆదివారం ప్రవేశపెట్టనున్న బడ్జెట్ 2026పై అందరి దృష్టి నెలకొంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1, ఉదయం 11 గంటలకు పార్లమెంటులో తన ప్రసంగాన్ని ప్రారంభిస్తారు. ఈ సారి బడ్జెట్‌పై సామాన్యుల నుంచి వ్యాపారవేత్తల వరకు అందరూ భారీ అంచనాలు పెట్టుకున్నారు. టీవలే జీఎస్టీని కేంద్రం తగ్గించడంతో .. ఇప్పుడు బడ్జెట్‌లోనూ ఊరటనిచ్చే అంశాలు ఉంటాయని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గతంలో ఫిబ్రవరి చివరి రోజున బడ్జెట్ ప్రవేశపెట్టారు. కానీ అరుణ్ జైట్లీ ఆ సంప్రదాయాన్ని మార్చి ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టారు. అప్పటినుంచి ప్రతి ఏటా ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు. కానీ ఈసారి దేశచరిత్రలో తొలిసారిగా ఆదివారం నాడు ప్రవేశపెడుతుండడం గమనార్హం. బడ్జెట్ రోజున టీవీలో ప్రత్యక్ష ప్రసారం చూడలేకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీ మొబైల్ ఫోన్‌లోనే బడ్జెట్‌ను ప్రత్యక్షంగా చూడొచ్చుఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగం పూర్తయిన వెంటనే ప్రభుత్వం బడ్జెట్‌ను డిజిటల్ ఫార్మాట్‌లో అందుబాటులో ఉంచుతుంది. మీరు అధికారిక వెబ్‌సైట్ తినిటతిజీఎబీటణవబి.ఇనీల.తిని ని సందర్శించి బడ్జెట్ కాపీలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అంతేకాకుండా యూనియన్ బడ్జెట్ మొబైల్ యాప్‌లో ఖఆఈ ఫార్మాట్‌లో బడ్జెట్ కాపీలు అందుబాటులో ఉంటాయి. బడ్జెట్‌కు ముందు, జనవరి 29న పార్లమెంటులో 2026-27 ఆర్థిక సర్వేను సమర్పించారు. ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక వ్యవహారాల శాఖ ఆర్థిక విభాగం రూపొందించిన ఈ సర్వే 2025-26లో ఆర్థిక పనితీరును సమీక్షిస్తుంది.తదుపరి ఆర్థిక సంవత్సరానికి ఒక అంచనాను అందిస్తుంది.

# అమరావతి చట్టబద్ధతకు లైన్ క్లియర్



**విజయవాడ, జనవరి31( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధతకు లైన్ క్లియర్ అయింది. ఈ ఫైల్‌కు కేంద్ర హోంశాఖ ఇప్పటికే ఆమోద ముద్ర వేసింది. ఇక న్యాయశాఖ, పట్టణాభివృద్ధిశాఖలతో పాటు మరో రెండు శాఖల అభిప్రాయాలు తీసుకున్న అనంతరం కేంద్ర కేబినెట్ ముందుకు రానుంది అమరావతి రాజధాని బిల్లు. కేంద్ర కేబినెట్ ఆమోదం అనంతరం పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో బిల్లు పెట్టేందుకు మోదీ సర్కార్ సిద్ధమవుతుంది. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా రాష్ట్ర రాజధానిగా ఏ ప్రాంతం ఉండాలనేది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాధికారం. ఇందుకు అనుగుణంగా అమరావతిని ఎంపిక చేసి, 2014లో భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాలు కూడా జరిగాయి. ఏపీలో పాలనా మార్పుతో జాప్యం జరిగింది. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం రావడంతో అమరావతి పక్కకు పోయి మూడు రాజధానుల అంశం తెరమీదికి వచ్చిందిమళ్లీ 2024లో టీడీపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో మరోసారి అమరావతిని రాజధానిగా ప్రకటించి పూర్తి స్థాయి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరింది.ఇటీవల జరిగిన అఖిలపక్ష సమావేశంలో కూడా.. ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని టీడీపీ కోరింది. విభజన చట్టం ప్రకారం పదేళ్ల పాటురెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంది. 2024 జూన్ 2తో ఉమ్మడి రాజధాని గడవు ముగియడంతో ఏపీకి ప్రత్యేక శాశ్వత రాజధానిని ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఏ తేదీ నుంచి అమరావతిని రాజధానిగా ప్రకటించాలో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ కోరింది. 2024 జూన్ 2న హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా గడవు ముగిసినందున..ఆరోజు నుంచే అమరావతిని రాజధానిగా ప్రకటించాలని కేంద్రాన్ని కోరింది రాష్ట్రప్రభుత్వం. దీంతో విభజన చట్టానికి నోడల్ ఏజన్సీగా ఉన్న కేంద్ర హోం శాఖ అమరావతిని రాజధానిగా ప్రకటించేందుకు చర్యలు మొదలు పెట్టింది. అన్ని కేంద్ర మంత్రిత్వ శాఖల నుంచి హోం శాఖ అభిప్రాయలు కోరింది.గత ప్రభుత్వం తెచ్చిన మూడు రాజధానుల ప్రతిపాదనతో అమరావతిపై గందరగోళం ఏర్పడింది. దీంతో భవిష్యత్తులో రాజకీయ మార్పులు వచ్చినా రాజధాని మారకుండా ఉండాలంటే పార్లమెంట్ చట్టబద్ధత ఉండాలని భావిస్తోంది కూటమి ప్రభుత్వం. ఈ బిల్లు ఆమోదం పొందితే ఆంధ్రప్రదేశ్ రాజధాని వివాదానికి శాశ్వత పరిష్కారం లభించినట్లే. ఎన్డీఏ ప్రభుత్వానికి ఉభయసభల్లో పూర్తి మెజారిటీ ఉండటంతో బిల్లు ఆమోదం లాంఛనమే. అయితే ఈ బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చినప్పుడు..వైసీపీ ఎటువైపు స్టాండ్ తీసుకుంటుంది అనేది ఆసక్తికరంగా మారింది.

# కోఠి ఏటీఎం లో కాల్పులు..ఆరు లక్షల దోపిడి

**హైదరాబాద్ జనవరి31( వెలుతురు):**
కోఠి ఎస్బీఐ ప్రధాన కార్యాలయం ముందున్న ఏటీఎం వద్ద వ్యక్తిపై కాల్పులు జరిపిన దుండగులు రూ.6 లక్షలు ఎత్తుకెళ్లారు. శనివారం ఉదయం డబ్బులు డిపాజిట్ చేయడానికి వచ్చిన రిషద్ అనే వ్యక్తిపై గన్ తో కాల్పులు జరిపారు. వద్ద ఉన్న రూ.6 లక్షల నగదు ఎత్తుకెళ్లారు. ఘటనలో రిషద్ కాలికి బులెట్ గాయం అయింది. పోలీసులకు స్పాట్లో రెండు బులెట్స్ లభ్యం అయ్ఆయి. బాధితుడిని ఆసుపత్రికి తరలించి, ఘటనా స్థలంలో సీసీటీవీ ఫుటేజ్ ను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఘటనపై ఖైరతాబాద్ జోన్ డిసిపి శిల్పవల్లి వివరణ ఇచ్చారు. కోఠి లోని ఎస్బిఐ ఏటీఎం లో నగదు డిపాజిట్ చేయడానికి బాధితుడు రిషద్ వచ్చారు. రిషద్ డబ్బులు డిపాజిట్ చేయడం పై రెక్కికీ నిర్వహించి దాడి చేసినట్లు తెలుస్తోంది. బాధితుడు నాంపల్లి కి చెందిన బట్టల వ్యాపారి. కాల్పులు జరపడం తో అక్కడే కుప్పకులాడు. ఐదు టీమ్ లతో దుండగులను ,సీసీ టీవీ ఫుటేజ్ ద్వారా గాలిస్తున్నామని అన్నారు. రిష్షద్ ప్రాణమయం లేనట్లు వైద్యులు నిర్దారించారు

# తెలుగు తమ్ముళ్ల మధ్య తగవులు.. పాత నేతలు వర్సెస్ కొత్త లీడర్లు..

**విజయవాడ, జనవరి31( వెలుతురు):**
తెలుగుదేశం తన చరిత్రలోనే ఎన్నడూ లేని రీతిలో అత్యధిక సీట్లను సాధించి ఏపీలో మళ్లీ అధికారంలోకి వచ్చింది. ప్రత్యర్థి వైసీపీను నేలకరిపించడమే కాదు.. కేంద్రంలోనూ అనుకూల వాతావరణం రావడంతో ఆ పార్టీ ఎప్పుడూ లేనంత స్ట్రాంగ్‌గా ఉంది. కానీ పార్టీ కార్యకర్తల్లో ఎక్కడో ఆవేదన.. సీనియర్లలో ఎందుకో అసంతృప్తి. ఆత్మగౌరవ నినాదానికి ప్రతిరూపమైన తెలుగుదేశం సోల్.. దెబ్బతింటోందా.. అన్న ఆలోచన కల్ట్ తెలుగుదేశం అభిమానుల్లో కలుగుతోంది.తెలుగుదేశం? అత్యంత విజయవంతమైన, దేశంలోని అతిపెద్ద రీజనల్ పార్టీ. 44 ఏళ్ల క్రితం ప్రారంభమైన తెలుగుదేశానికి కార్యకర్తలే అసలైన బలం. సైద్ధాంతిక పునాదులతో నిర్మితమైన ఆ పార్టీ కాలానుగుణంగా వస్తున్న మార్పులతో సతమతమవుతోందా అనిపిస్తోంది. కొత్త లీడర్ల ప్రవేశం.. ఇతర పార్టీ నేతల సాంగత్యం.. నేతల్లో తగ్గిపోతున్న ఎమోషన్.. ఇవన్నీ కార్యకర్తలకు కాస్త కష్టం కలిగిస్తున్నట్లుగానే ఉంది. పార్టీలోనే కొందరి సీనియర్ నేతల సణుగుళ్లు కూడా అందుకు నిదర్శనమే..!తెలుగుదేశం అనేది బలమైన భావోద్వేగాలతో నిర్మితమైన ప్రాంతీయ పార్టీ.. కార్యకర్తల్లో ఉద్వేగం.. అంకిత భావం ఎక్కువ. వ్యక్తుల కంటే పార్టీ ఎక్కువ అనే ఫీలింగ్ ఆ పార్టీకి ఇంధనం. అందుకే ఎన్ని ఆటుపోట్లు వచ్చినా తట్టుకుంది. నాలుగు సార్లు ఎన్నికల్లో ఓడిపోయినా ఇంకా నిలబడగలిగింది. అయితే కాలానుగుణంగా వస్తున్న మార్పులు పార్టీ కట్టును తప్పిస్తున్నాయా అనిపిస్తోంది. ముఖ్యంగా ఈసారి ఎన్నికల తర్వాత తెలుగుదేశంలో ఆ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా బయటపార్టీల నుంచి తీసుకున్న నాయకుల వల్లనైతేనేమి.. తెలుగుదేశంలో పైస్థాయి నాయకత్వం నుంచీ కిందిస్థాయి వరకూ కాలక్రమేణా జరిగిన నాయకత్వ మార్పుల వల్లనైతే నేమి ఒకప్పటి గాఢత తగ్గిందనేది వాస్తవం.కోర్ తెలుగుదేశానికి అధికారంలో భాగస్వామ్యం దక్కడం లేదనడానికి ఓ చిన్న ఎగ్జాంపుల్ మంత్రివర్గ కూర్పే. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి మినహా.. 24మంది మంత్రులు ఉన్నారు. వీరిలో మిత్రపక్షాలకు చెందిన నలుగురూ కొత్తమంత్రులే. వారని మినహాయిస్తే.. మిగిలిన 20మంది మంత్రుల్లో పాతవారు కేవలం ఆరుగురు. అంటే మిగిలిన 14మంది కొత్తవారే. ఇందులో ఇతర పార్టీల్లోకి వెళ్లొచ్చిన వాళ్లు.. యాక్టివ్‌గా లేని వాళ్లు ఉండటం తెలుగుదేశం కార్యకర్తలకు అప్పుడే నచ్చలేదు. కొత్త నాయకత్వం పేరుతో పార్టీ ఆజెండు ఏమాత్రం అర్థం చేసుకోని వారికి అప్పగించారనే విమర్శలున్నాయి. ఇక కొంతమంది




మంత్రులు "ఏ కోటాలో" మంత్రి పదవి దక్కించుకున్నారో తెలీదు కానీ .. అసలు వాళ్లకి పార్టీతో కిందిస్థాయిలో కనెక్షన్ లేదు.పార్టీని కాపాడటానికో.. లేక ఆర్థిక పరిపుష్టి కలిగించడానికో.. లేక ప్రత్యర్థి పార్టీని బలహీనపరచాలన్న లక్ష్యంతోనో కొన్ని నిర్ణయాలు జరిగాయి. వీటివల్ల తెలుగుదేశంలో ఎప్పటి నుంచో ఉన్న సీనియర్లు పక్కకు తప్పుకోవలసి వచ్చింది. పార్టీ అధికారంలోకి వచ్చినా.. తాము గెలిచినా కూడా కొంతమంది పార్టీ నేతలు 'త్యాగం' చేయాల్సి వచ్చింది. చాలా నియోజకవర్గాల్లో పొత్తుల వల్ల అడ్జెస్ట్‌మెంట్‌లు, బయట నుంచి తీసుకున్న వారి వల్ల కలిగిన ఇబ్బందులు ఇలా అనేక రూపాల్లో కొన్నాళ్లుగా ప్రతిస్పందనలు వస్తూనే ఉన్నాయి.తెలుగుదేశంలో పార్టీని ఓన్ చేసుకుని ? పార్టీ లైన్‌పై చాలా కచ్చితంగా ఉండే నేతలు కొంతమంది ఉన్నారు. అయ్యన్నపాత్రుడు పార్టీ అధికారంలో లేనప్పుడు.. తన వాయిస్‌ను బలంగా వినిపించారు. ఇతర పార్టీల నేతలకు ప్రాధాన్యం ఇవ్వడాన్ని అంతగా ఇష్టపడరు. ఈ మధ్య ఆయన కుమారుడు కూడా నేరుగా ఇలాగే మాట్లాడారు. "వైసీపీ వాళ్లకి వంగి దండాలు పెట్టాల్సిన ఖర్మ లేదన్నారు.." టీడీపీలో మరో నేత చింతమనేని ప్రభాకర్ ఫైర్‌బ్రాండ్. పార్టీ లైన్ విషయంలో పక్కాగా ఉంటారు. ఆయనకు కూడా ఏలూరు జిల్లాలో సమస్యలు వచ్చాయి. మంత్రి పార్థసారథి కొంతమంది వైసీపీ నేతలను పార్టీలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారంటూ చిరాకుపడ్డారు. పార్టీ పుట్టినప్పటి నుంచీ ఉన్న వాళ్లలో ఇప్పటికీ కొనసాగుతున్న వారిలో అయ్యన్న, బుచ్చయ్య చౌదరి ఉన్నారు. వయసు మీద పడుతున్నా తనకు మంత్రి పదవి రాకపోవడంపై బుచ్చయ్య చాలా సార్లు ఆవేదన చెంది.. ఇక తనకు రాదని డిసైడై పార్టీలో స్తబ్ధుగా ఉంటున్నారు. అయితే ఆయన కూడా ఈమధ్య కొంతమంది "జూనియర్లు" తనకే సలహాలు ఇస్తున్నారంటూ చిటపటలాడారు. పార్టీ పుట్టినప్పటి నుంచీ ఉన్న మరో నేత యనమల కూడా సైడ్‌లైన్ అయిపోయారు. ఆయన కూడా అప్పడప్పుడూ కనిపించీ.. కనిపించనట్లు అసంతృప్తి బయటపెడుతూనే ఉంటారుతెలుగుదేశం అధికారంలో ఉన్నా.. లేకున్నా.. ఆ పార్టీ నాయకత్వం చాలా పటిష్టంగా ఉంటుంది. అధికారంలో ఉన్నప్పుడు దేవేందర్ గౌడ్, ఎర్రన్నాయుడు, యనమల, అయ్యన్న వంటి సీనియర్లు పార్టీకి వెన్నుదన్నుగా ఉండేవారు. 2004-14 ప్రతిపక్షంలో ఉన్నప్పుడు.. పయ్యావుల, ధూళిపాళ్ల, దేవినేని రేవంత్ రెడ్డి లాంటి వాళ్లు పార్టీకి స్ట్రైకింగ్ ఫోర్సుగా ఉండేవారు. కానీ 2014 నుంచే పార్టీ ఫంక్షనింగ్‌లో చాలా మార్పులు వచ్చాయి. సీనియర్లు పార్టీని డిఫెండ్ చేయడం మానేశారు. మంత్రి పదవి రావడం లేదన్న అసంతృప్తి వల్ల ధూళిపాళ్ల రాష్ట్ర కార్యాలయానికి రావడమే మానేశారు. తనను పక్కన పెట్టారని దేవినేని కూడా అంతంత మాత్రంగానే ఉన్నారు. ప్రత్యర్థి పార్టీ నుంచి ఏదైనా విమర్శ వస్తే.. ఇప్పుడు పార్టీ తరపున మాట్లాడటానికి వంగలపూడి అనిత తప్ప ఎవరూ లేరు. ఇంకా ఎంత దైన్యస్థితి అంటే ఏదైనా మంత్రిత్వ శాఖకు సంబంధించిన విషయాలపై ఆరోపణలు వస్తే.. అన్నింటికీ చంద్రబాబో.. లోకేషో ఆన్సర్ చేసుకోవాలి తప్పితే.. ఆ మంత్రుల జాడ ఉండదు.ఇలాంటి పరిణామాలతో పార్టీ కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారు. లీడర్ల కన్నా పార్టీనే నమ్మే కార్యకర్తలు తెలుగుదేశంలో ఎక్కువగానే ఉంటారు. అలా పార్టీతో మమేకం అయిన స్థానిక నాయకత్వంతో వాళ్లు కలవగలుగుతారు కానీ.. మిక్సిడ్ కల్చర్ వాళ్లకు కాస్త ఇబ్బందిగానే ఉంది. ఇంక కొన్ని చోట్ల అయితే పార్టీని పూర్తిగా గాలికొదిలేసి సంపాదించడమే టార్గెట్ గా ఉన్న ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. ఇందుకోసం అప్పటికే వాటిలో పాతుకుపోయిన వైసీపీ వాళ్లలో సెటిల్ చేసుకున్న చెట్టాపట్టాలు వేసుకోవడం టీడీపీ హార్డ్‌కోర్‌కు మింగుడు పడటం లేదు. పార్టీలో జరుగుతున్న పరిణామాల గురించి ఓ పాత నాయకుడిని కదిలిస్తే?" ఇవన్నీ చిన్న సార్‌కు.. పెద్దసార్‌కు తెలీకుండానే జరుగుతున్నాయా.."?అన్నారు.ఏ పార్టీలో అయినా కొత్త నాయకత్వం రాక తప్పదు. అది బయట నుంచైనా రావొచ్చు.. లేక అంతర్గతంగానే మారొచ్చు. కానీ ఆ మార్పు అనేది పార్టీ ఆత్మను దెబ్బతీయకూడదు. ముఖ్యంగా ఆత్మగౌరవ నినాదంతో వచ్చిన తెలుగుదేశంలో..!

# ఆ 26 కులాలకు బీసీ హోదా రద్దు

**హైదరాబాద్, జనవరి31( వెలుతురు):**
తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెడ్డి గాండ్ల సహా 26 ఇతర వెనుకబడిన తరగతుల (ఃఅ) కులాలను బీసీ జాబితా నుంచి తొలగించింది. నకిలీ ధృవీకరణ పత్రాలతో రిజర్వేషన్ల దుర్వినియోగాన్ని అరికట్టడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. మున్సిపల్ ఎన్నికల్లో ఈ సామాజిక వర్గాల వారు బీసీ రిజర్వేషన్ల కింద పోటీ చేసే అవకాశాన్ని నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.తెలంగాణ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. రెడ్డి గాండ్ల సహా మరో 26 ఇతర వెనుకబడిన తరగతుల కులాలను ఆ జాబితా నుంచి తొలగించింది. ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఈ సామాజిక వర్గాల వారు బీసీ రిజర్వేషన్ల కింద పోటీ చేసే అవకాశాన్ని నిలిపివేస్తూ తెలంగాణ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలతో రిజర్వేషన్ల దుర్వినియోగాన్ని అరికట్టడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం.కొంతమంది అర్హత లేని వారు బీసీ సర్టిఫికెట్లను సులభంగా పొంది, రిజర్వేషన్ ప్రయోజనాలను అక్రమంగా వాడుకుంటున్నారని ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో, రెడ్డి గాండ్ల కులానికి చెందిన వారికి బీసీ-బి సర్టిఫికెట్లు జారీ చేయడాన్ని వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. గత పదేళ్లుగా నాలుగు జిల్లాల్లో ఈ కులానికి చెందిన వారికి బీసీ సర్టిఫికెట్లు జారీ చేసేవారు. ఇప్పుడు ఆ పద్ధతిని రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. బీసీ రిజర్వేషన్ల కింద కేటాయించిన స్థానాల్లో పోటీ చేయాలనుకునే ఈ 26




కులాలకు చెందిన అభ్యర్థులను అనర్హులుగా ప్రకటించాలని ప్రభుత్వం సూచించింది. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్హత లేని ఎనిమిది మంది అభ్యర్థులు నకిలీ బీసీ హోదాను ఉపయోగించి వార్డు సభ్యులుగా గెలుపొందినట్లు వెలుగులోకి వచ్చింది. ఇది ఎన్నికల అధికారుల నిర్లక్ష్యాన్ని, అభ్యర్థుల అర్హతలను సరిగ్గా పరిశీలించడంలో ఉన్న లోపాలను బయటపెట్టింది. ఈ క్రమంలోనే ప్రభుత్వం తాజా ఆదేశాలు జారీ చేసింది.తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా లేని కొన్ని సామాజిక వర్గాలు రిజర్వేషన్లను దుర్వినియోగం చేస్తున్నాయని ఆ నివేదిక పేర్కొంది. ఈ క్రమంలో సర్కార్ 26 కులాలకు బీసీ హోదాను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.గాండ్ల కులం వారు సాంప్రదాయకంగా నూనె గింజలు నూరి జీవించేవారు. వీరిని బీసీ-బి వర్గంలో చేర్చారు. అయితే, రెడ్డి గాండ్ల అనే ఉప కులం కూడా ఉంది. వీరిద్దరి వృత్తి ఒకటే అయినా, 'రెడ్డి' అనే పదం వాడకం వల్ల గందరగోళం ఏర్పడుతోందని, దీనిని అడ్డం పెట్టుకుని చట్టబద్ధంగా అర్హత లేని వారు కూడా ప్రయోజనాలు పొందుతున్నారని ప్రభుత్వం అభిప్రాయపడింది.2010లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, మెదక్ జిల్లాల కలెక్టర్లకు రెడ్డి గాండ్ల కులానికి చెందిన వారికి బీసీ సర్టిఫికెట్లు జారీ చేయడానికి అనుమతి ఇచ్చింది. ఇప్పుడు వచ్చిన ఉత్తర్వులు ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాయి. ఆనాటి నిర్ణయం ఒక పొరపాటు అని, అది దుర్వినియోగానికి దారితీసిందని ప్రస్తుత ఉత్తర్వులు పేర్కొన్నాయి.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, 2014లో బీసీ జాబితాను సమీక్షించారు. అప్పుడు కళింగ, తూర్పు కాపు, గవర వంటి 26 కులాలు ప్రధానంగా ఆంధ్ర ప్రాంతంలోనే ఎక్కువగా ఉన్నాయని, తెలంగాణలో వారికి చెప్పుకోదగ్గ సంఖ్యలో స్థానిక ఉనికి లేదని గుర్తించారు. జీవో 3 (ఊ 3), 2014 ద్వారా వీరిని బీసీ జాబితా నుంచి తొలగించారు. ఈ నిర్ణయాన్ని హైకోర్టు 2016లో సమర్థించింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఈ కులాలకు రిజర్వేషన్ల ప్రయోజనం కల్పించకూడదని సర్కార్ నిర్ణయించింది.

# తమిళ నాట పొలిటికల్ హీట్

**చెన్నై, జనవరి31( వెలుతురు):**
తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా కొన్ని నెలల సమయమే ఉంది. ఇప్పుడిప్పుడే పొలిటికల్ సమీకరణాలు ఊహించని విధంగా మారిపోతున్నాయి. ముఖ్యంగా హీరో విజయ్ టీవీకే పార్టీపై ఓ అంచనాకు రాలేకపోతున్నాయట ప్రధాన పార్టీలు. మామూలుగా విజయ్ టీవీకే పార్టీకి పూర్తి స్థాయి రాజకీయ నిర్మాణం లేదు. బూత్ స్థాయి కేడర్ లేదు. అనుభవజ్ఞులైన రాజకీయ నేతల బృందం లేదు. విజయ్ తర్వాత చెప్పుకోదగ్గ మాస్ లీడర్ లేదు. అయినా సర్వేలు మాత్రం టీవీకేకు15 నుంచి 20 శాతం వరకు ఓట్ షేర్ వచ్చే అవకాశం ఉందని చెప్పడమే ప్రధాన పార్టీలకు మింగుడుపడడంలేదు.అంతేకాదు ఉత్తర తమిళనాడులో వీసీకే, పీఎంకే ఓట్లలో చీలిక రావడం జరిగితే పెద్ద పార్టీలకూ నష్టం తప్పదని విశ్లేషకులు చెబుతున్నారు. అందుకే డీఎంకే, ఏఐఏడీఎంకే రెండూ జాగ్రత్తగా పరిస్థితిని గమనిస్తున్నాయి. అలాగే కమ్యూనిటీ ఓట్ల పరంగానూ టీవీకే పార్టీ ప్రభావం కనిపిస్తోందన్న విశ్లేషణలు వస్తున్నాయి. మైనార్టీ ఓటర్లు ఎక్కువగా డీఎంకే వైపే ఉంటారని అంచనా. అయితే క్రిస్టియన్ ఓటర్లలో ఒక వర్గం విజయ్ పట్ల ఆసక్తి చూపుతోందన్న చర్చ జరుగుతోంది. దీనికి తోడు, మొదటిసారి ఓటు వేయబోయే యువత, పట్టణాల్లో సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువకులు, విజయ్ సభలకు తండోపతండాలుగా తరలిరావడం కూడా ప్రత్యర్థులకు చెమటలు పట్టిస్తున్నాయి.ఇక్కడే రాజకీయ పార్టీలకు అసలు సవాల్ ఎదురవుతోంది. డీఎంకేకు ఏఐఏడీఎంకేతో రాజకీయంగా ఎలా పోరాడాలో తెలుసు. బీజేపీతో ఎలా వ్యవహరించాలో తెలుసు. కానీ రాజకీయాన్ని ఒక ఈవెంట్‌లా



చూసే ఓ వర్గాన్ని ఎలా ఎదుర్కోవాలో మాత్రం అర్థం కావడం లేదు. కరూర్‌లో విజయ్ ర్యాలీలో జరిగిన తొక్కిసలాట తర్వాత ఇది స్పష్టంగా కనిపించింది. ఇతర పార్టీల సభల్లో జరిగే ఘటనలపై వెంటనే చర్యలు తీసుకునే ప్రభుత్వం, కరూర్ ఘటనలో మాత్రం రియాక్షన్ చాలా లేట్‌గా కనిపించింది. కారణం విజయ్ పార్టీపై ఓ అంచనాకు డీఎంకే రాకపోవడమే కారణమంటున్నారు విశ్లేషకులు.మామూలుగా విజయ్ సభలకు వచ్చే జనాలు పొలిటికల్ ఇంట్రస్ట్‌తో రావడంలేదు. ఆయనను చూడడానికి మాత్రమే వస్తున్నారు. దగ్గరగా ఉండాలని, వీలైతే ఫోటోలు, గట్రా తీసుకోవాలన్న ఆరాటంతో వస్తున్నారే తప్ప, మరో కారణం లేదన్నది విశ్లేషకుల మాట. వారి మాటల్లో చెప్పాలంటే విజయ్ సభలు, లీడర్ -క్యాడర్ సంబంధంగా కాకుండా , హీరో -ఫ్యాన్ మధ్య సంబంధమే. అది భావోద్వేగంతో మొదలై, జనసమూహంగా మారుతోంది. విజయ్ రాజకీయాల్లోకి సిద్ధాంతాలతో అయితే రాలేదు. ఒక భావోద్వేగంతో మాత్రమే వచ్చారంటున్నారు విశ్లేషకులు. ఇప్పుడిదే తమిళనాడు రాజకీయాల్లో పెద్ద చర్చ గామారింది. అయితే విజయ్ పార్టీ మాత్రం జనసందోహాన్ని చూసి ఎన్నికల్లో తమదే విజయమని చెబుతోంది. ఇక్కడ మరో ఇంట్రస్టింగ్ పాయింట్, విజయ్ తండ్రి చంద్రశేఖర్ మాటలు. ఓవైపు రాబోయే ఎన్నికల్లో టీవీకే పార్టీదే విజయమని చంద్రశేఖర్ చెబుతూనే, కాంగ్రెస్‌తో కలిస్తే చరిత్ర సృష్టిస్తారని చెప్పడం కొసమెరుపు.కాంగ్రెస్ పార్టీకి గొప్ప చరిత్ర ఉంది, సంప్రదాయం ఉంది, వారసత్వం ఉంది. కానీ ఇతర పార్టీలకు మద్దతు ఇస్తూ వచ్చిందనే కారణంతో క్రమంగా తన రాజకీయ బలం కోల్పోయింది. ఆ కోల్పోయిన శక్తిని తిరిగి కాంగ్రెస్‌కు ఇవ్వడానికి విజయ్ సిద్ధంగా ఉన్నాడు. కాంగ్రెస్ ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటే, మరోసారి చరిత్ర సృష్టించే అవకాశం ఉందని టీవీకే అధినేత విజయ్ తండ్రి చంద్రశేఖర్ అంటున్నారు.విజయ్ తండ్రి చంద్రశేఖర్ మాటలపై తమిళనాడులో పెద్ద చర్చైతే జరుగుతోంది. మరోవైపు విజయ్ సినిమాల్లోనే హీరోఅని, రాజకీయాల్లో తాము హీరోలమంటున్నారు అన్నాడీఎంకే అధినేత పళనిస్వామి. కరూర్ ఘటనలో 41మంది చనిపోయారని, వారంతా విజయ్‌ను చూడటానికి మాత్రమే వచ్చారు కానీ, ఆయన రాజకీయ సిద్దాంతాలు నచ్చికాదన్నారు పళనిస్వామి. 'అభిమానులు తండోపతండాలుగా రావచ్చు. అలాగని అతను రాజకీయాల్లో హీరో కాదు. జనానికి సేవ చేయాలన్నా, జనం రావాలన్నా నాతోనే సాధ్యం. టీవీకే పార్టీలా నేను పొత్తుల కోసం అటు ఇటు పరుగెట్టడంలేదు.'అన్నాడీఎంకే అధ్యక్షుడు పళనిస్వామి స్పష్టం చేశారు.మొత్తానికి టీవీకే విజయ్ పార్టీ తమిళనాడు రాజకీయాల్లో గెలిచినా, ఓడినా ప్రభావం మాత్రం ఉంటుందని సర్వేలు చెబుతున్నాయి. మరి చూడాలి పొత్తుల రాజకీయంలో విజయ్ సింగిల్‌గా దిగుతాడా, మింగిలవుతాడా అన్నది వేచి చూడాలి..!

# వెలుతురు


# cinema




## మరోమారు జంటగా శివాజీ, లయ

### నేరుగా ఓటిటిలోకి సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'.

టాలీవుడ్ సీనియర్ నటీనటులు శివాజీ, లయ చాలా కాలం తర్వాత జంటగా నటించిన క్రైమ్ కామెడీ చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లకు రాకుండా నేరుగా డిజిటల్ వేదికగా విడుదలవుతోంది. అయితే ఈ సినిమా హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఈటీవీ విన్ దక్కించుకోగా.. తాజాగా స్ట్రీమింగ్ వివరాలను వెల్లడించింది. ఈ సినిమాను ఫిబ్రవరి 12 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు ప్రకటించింది.ఒకప్పుడు వెండితెరపై సూపర్ హిట్ జోడీగా పేరు తెచ్చుకున్న శివాజీ, లయ కాంబినేషన్ అనగానే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. 'స్వయంవరం', 'టాటా బిర్లా మధ్యలో లైలా' వంటి చిత్రాల్లో వీరి కెమిస్ట్రీకి మంచి గుర్తింపు దక్కింది. ఇప్పుడు మళ్ళీ ఒక వెరైటీ టైటిల్‌తో, క్రైమ్ ఎలిమెంట్స్ కలిసిన కామెడీ ఎంటర్‌టైనర్‌తో వీరు రాబోతుండటం విశేషం. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని పెంచాయి.





## సూర్య, వెంకీ సినిమా థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్..!

కోలీవుడ్ యాక్టర్ సూర్య వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరితో చేస్తున్న సూర్య 46 (ాబతీఅఋ 46). ఈ చిత్రంలో ప్రేమలు ఫేం మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తుండగా.. సీనియర్ యాక్టర్లు రాధికా శరత్ కుమార్, రవీనా టాండన్లు కీలక పాత్ర పోషిస్తోంది. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. ఇంకా టైటిల్ ఫిక్స్ కానీ ఈ మూవీ ఏప్రిల్‌లో థియేటర్లలోకి వస్తుందంటూ ఇప్పటికే న్యూస్ నెట్టింట రౌండప్ చేస్తుండగా.. ఈ మూవీని జులై 2026లో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తున్నారంటూ తాజాగా మరో అప్‌డేట్ తెరపైకి వచ్చింది. దీనిపై సూర్య టీం నుంచి అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని ఇన్‌సైడ్ టాక్. తాజా కథనాల ప్రకారం గజినీలో సంజయ్ రామస్వామి పాత్ర లైన్‌లో ఈ చిత్రంలో సూర్య రోల్ ఉండబోతుందని తెలుస్తోంది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రం 45 ఏండ్ల వ్యక్తికి 20 ఏండ్ల యువతికి మధ్య రిలేషన్ షిప్ నేపథ్యంలో ఉండబోతుందట.. ఏజ్ గ్యాప్ ఎక్కువగా ఉన్న వీరిద్దరి మధ్య ప్రేమ చిగురిస్తుందా..? ఇద్దరి మధ్య ట్రాక్ ఎలా ఉండబోతుందనే నేపథ్యంలో సినిమా సాగనున్నట్టు సూర్య 46 చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశి, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో సూర్య టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సూర్య మరోవైపు సుధాకొంగర డైరెక్షన్‌ల సూర్య 47లో నటిస్తున్నాడని తెలిసిందే.

## చిత్రపరిశ్రమలో సెక్స్ వేధింపులు

### తమ్మారెడ్డి వ్యాఖ్యలతో కుదుపు

చిత్రసీమలో మరోమారు క్యాసింగ్ కౌచ్ దుమారం రేపుతోంది. తాజగా నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేసిన వ్యాఖ్యలు ఒక్కరిగా చిత్ర పరిశ్రమను కుదిపేశాయి. క్యాస్టింగ్ కౌచ్ లేదని చిరంజీవి అనగనే, గాయని చిన్మయి ఉందనేశారు. 'కాస్టింగ్ కౌచ్' లేదని మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై సీనియర్ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో వేధింపులు లేవని కొట్టిపారేయలేమని ఆయన స్పష్టం చేశారు. అంతే కాదు ఒకప్పుడు జమిందారులు, రాజులు కేవలం అమ్మాయిలను అనుభవించడానికే సినిమాలు తీసేవారని, ఆ పరిస్థితి ఇప్పటికీ కొందరిలో కొనసాగుతోందని ఆయన కుండబద్దలు కొట్టారు. ప్రస్తుతం ఏడాదికి 200 సినిమాలు వస్తున్నాయని, అందులో కొందరు ఎందుకు సినిమాలు తీస్తున్నారో వాళ్లకే తెలియదని.. కేవలం అమ్మాయిలను లోబర్చుకోవడానికే అలాంటి వారు ఇండస్ట్రీలోకి వస్తుంటారని తమ్మారెడ్డి విమర్శించారు. అయితే, సీరియస్‌గా సినిమాలు తీసే పెద్ద దర్శకులు, నటులు వీటికి దూరంగా ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. గాయని చిన్మయి గురించి మాట్లాడుతూ.. ఆమె వేధింపులపై పోరాడితే నిషేధం విధించడం దారుణమని, ఆమెను చూసి మహిళలు స్ఫూర్తి పొందాలని సూచించారు. పరిశ్రమలో వేధింపులు ఉన్న మాట వాస్తవమే అని, కానీ టాలెంట్ ఉంటే ఎవరూ తొక్కలేరని ఆయన పేర్కొన్నారు. ఎవరికైనా సమస్య వస్తే తాము అండగా ఉంటామని, అందరం కలిసి ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు.



## శ్రీవారిని దర్శించుకున్న అనిల్ రావిపూడి

### తదుపరి చిత్రం వివరాలు త్వరలోనే వెల్లడిస్తా

టాలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయన దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా వచ్చిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం భారీ విజయం పట్ల కృతజ్ఞతగా స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడానికి ఆయన తిరుమల వచ్చారు. శ్రీవారి



దర్శనం అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడిన అనిల్ రావిపూడి తన తదుపరి ప్రాజెక్ట్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన నెక్స్ట్ మూవీపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని, మరో 10 నుంచి 15 రోజుల్లో అధికారికంగా అప్‌డేట్ ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. ఫిల్మ్ నగర్ సమాచారం ప్రకారం, అనిల్ తన తదుపరి చిత్రాన్ని విక్టరీ వెంకటేష్‌తో చేసే అవకాశం ఉంది. ఇది ఒక భారీ మల్టీస్టారర్ అని, ఇందులో తమిళ స్టార్ కార్తీ లేదా మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ నటించే ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటివరకు ఎక్కువగా ఎంట్టంల్గ÷న్మెంట్ చిత్రాలే అందించిన అనిల్, ఈసారి పూర్తిగా కొత్త జానర్‌లో ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ వేగంగా జరుగుతోంది.

## నా రాజకీయ ప్రవేశం ప్రభావం పడుతుందనుకున్నా

### జన నాయగన్ విడుదలపై నటుడు విజయ్



విజయ్ హీరోగా నటించిన 'జన నాయగన్' చిత్రం వివాదాల్లో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే దర్శక నిర్మాతలు దీనిపై స్పందించగా.. తాజాగా విజయ్ ఈ విషయంపై మాట్లాడారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'జన నాయగన్'కు ఇలా జరగడం చాలా బాధగా ఉందన్నారు. నా నిర్మాతల గురించి నాకు బాధగా ఉంది. నేను రాజకీయాల్లోకి రావడం వల్లే నా సినిమాకు ఇలా చేస్తున్నారు. నా కారణంగా నిర్మాతలు ఇబ్బంది పడుతున్నారు. రాజకీయరంగంలోకి రాకముందే వీటన్నిటికీ సిద్ధమయ్యాను. నా సినిమాపై ఈ ప్రభావం పడుతుందని ముందే ఊహించాను' అని తెలిపారు. ఈ సినిమా నిర్మాత వెంకట్ కె.నారాయణ కూడా దీని విడుదల ఆలస్యం కావడంపై ఇటీవల బాధపడ్డారు. దశాబ్దాల పాటు అభిమానులను అలరించిన విజయ్‌కు సినిమాల నుంచి మంచి వీడ్కోలు దక్కాలని ఆయన ఆకాంక్షించినట్లు చెప్పారు. కానీ, పరిస్థితి తమ చేయి దాటిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. సెన్సార్ సమస్య వల్ల ఈనెల 9న విడుదల కావాల్సిన 'జన నాయగన్' వాయిదా పడింది. ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు అదే తేదీన మద్రాస్ హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై న్యాయస్థానం తాత్కాలిక స్టే విధించగా.. నిర్మాణసంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సినిమా విడుదల విషయంలో జోక్యానికి నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం మద్రాసు డివిజన్ బెంచ్‌నే ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. ఈనెల 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. మరోసారి దీనిపై విచారణ జరపాలని ఆదేశించింది.

## అమ్మానాన్నల విడాకులు పాఠం నేర్పాయి

### నటి శృతిహాసన్ భావోద్వేగం

కమల్ హాసన్ వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శృతి హాసన్, ప్రస్తుతం స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అయితే, వెండితెరపై ఆమె గ్లామర్ వెనుక ఎంతో కష్టం..



భావోద్వేగమైన గతం ఉందని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో బయటపెట్టారు. తన తల్లిదండ్రులు కమల్ హాసన్, సారిక విడిపోవడం తన జీవితాన్ని ఎలా మార్చేసిందో శృతి వివరించారు. తల్లిదండ్రుల విడాకుల తర్వాత తన జీవితం ఒక్కసారిగా తలకిందులైందని శృతి చెప్పారు. 'చెన్నైలో మెర్సిడెస్ బెంజ్ కార్లలో తిరిగిన నేను, అమ్మతో కలిసి ముంబై వచ్చాక లోకల్ ట్రైన్లలో ప్రయాణించాల్సి వచ్చింది. లగ్జరీ జీవితాన్ని, అలాగే కష్టాలను కూడా చూశాను' అని ఆమె తెలిపారు. అయితే, ఈ విడాకులు తనకు ఒక గొప్ప జీవిత పాఠాన్ని నేర్పాయని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఒక స్త్రీ ఆర్థికంగా, మానసికంగా స్వతంత్రంగా ఉండటం ఎంత ముఖ్యమో తనకు అప్పుడే అర్థమైందని చెప్పుకొచ్చింది.. 'ఇద్దరు వ్యక్తులు కలిసి సంతోషంగా ఉండలేనప్పుడు, బలవంతంగా ఒకే ఇంట్లో ఉండి నరకం అనుభవించడం కంటే.. విడిపోయి విడిగా సంతోషంగా ఉండటమే మంచిది. అందుకే వారు విడిపోయినందుకు నేను ఒక రకంగా సంతోషించాను' అని శృతి హాసన్ కుండబద్దలు కొట్టారు. మొదట్లో 'ఐరన్ లెగ్' అని విమర్శలు ఎదుర్కొన్నా, తన కష్టంతో నేడు దేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణుల్లో ఒకరిగా నిలవడం విశేషం. ప్రజంట్ ఈ మాటలు వైరల్ అవుతున్నాయి.

## పల్లెటూరి అమ్మాయిగా ఫిరయా అబ్దుల్లా

### భగవంతుడి మూవీలో డిఫరెంట్ రోల్



'జాతిరత్నాలు'తో ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఫరియా అబ్దుల్లా పేరు చెబితే ఇప్పటికీ చాలామందికి చిట్టి పాత్రే గుర్తొస్తుంది. ఆ సినిమాతో వచ్చిన క్రేజ్ తర్వాత ఆమె కెరీర్ గ్రాఫ్ ఊహించినంత వేగంగా ముందుకెళ్లకపోయినా, ఫరియా మాత్రం తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తూనే ఉంది. మధ్యలో కొన్ని సినిమాలు చేసినా అవి పెద్దగా వర్కౌట్ కాలేదు. అయితే వెండితెరపై బ్రేక్ లేకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం ఆమె యాక్టివిటీ ఎప్పుడూ తగ్గలేదు. గ్లామరస్ ఫోటోలు, వీడియోలతో ఫ్యాన్స్‌కు దగ్గరగానే ఉంటూ తన పాపులారిటీని కంటిన్యూ చేస్తోంది.ఇప్పటికే తిరువీర్ హీరోగా నటిస్తున్న 'భగవంతుడు' సినిమా టీజర్ విడుదల కావడంతో ఫరియా మళ్లీ చర్చలోకి వచ్చింది. ఈ టీజర్‌లో ఆమె లుక్, పాత్ర డిజైన్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. ఒకవైపు సంప్రదాయ పల్లెటూరి అమ్మాయిలా లంగా ఓణీలో కనిపిస్తూనే, మరోవైపు కథ డిమాండ్ మేరకు బోల్డ్ షేడ్స్ ఉన్న సీన్స్‌లోనూ ఆమె కనిపించడం హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా రొమాంటిక్ సీన్స్, లిప్‌లాక్ షాట్, చివర్లో రౌడీలకు ఎదురెళ్లే ధీటైన ఎక్స్‌ప్రెషన్స్ చూస్తే, ఫరియాను ఇప్పటివరకు చూసిన ఇమేజ్‌కు పూర్తిగా భిన్నంగా చూపించారని చెప్పొచ్చు.కంటెంట్ బలంగా ఉంటే గ్లామర్ రోల్స్ చేయడంలో తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఫరియా ఇప్పటికే పలుమార్లు చెప్పింది. అదే మాటకు తగ్గట్టుగానే రూరల్ డ్రామాలో ఆమె పాత్రను డిజైన్ చేసినట్లు టీజర్ ద్వారా అర్థమవుతోంది. గ్లామర్‌ను మాత్రమే కాకుండా, ఎమోషన్, ఆగ్రహం, అమాయకత్వం అన్నీ కలిపిన పాత్రగా ఇది కనిపిస్తోంది. ఈ సినిమాలో ఆమెకు నటన పరంగా కూడా మంచి స్కోప్ ఉన్నట్టు టీజర్ స్పష్టంగా చెబుతోంది. ఒకవైపు ప్లలెటూరి అమ్మాయి అమాయకత్వం, మరోవైపు ధైర్యంగా నిలబడే మహిళగా ఆమె చూపించబోయే షేడ్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి.జిజి విహారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాతో ఫరియా మళ్లీ ఫామ్‌లోకి వస్తుందా లేదా అన్నది చూడాలి.

# కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో కాల్పుల కలకలం

**- ఎటీఎం వద్ద ఆరు లక్షలు ఎత్తుకెళ్లిన దుండగులు**




**హైదరాబాద్, జనవరి31( వెలుతురు):**
కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. ఎస్‌బిఐ ప్రధాన కార్యాలయం వద్ద శనివారం ఉదయం ఈ ఘటన జరిగింది. తుపాకీతో కాల్పులు జరిపిన దుండగులు రూ.6 లక్షలు ఎత్తుకెళ్లారు. ఉదయం 7 గంటలకు ఏటీఎంలో డబ్బులు డిపాజిట్ చేసేందుకు రిషద్ అనే వ్యక్తి వచ్చాడు. అతడిని దుండగులు వెంబడించి.. కాల్పులు జరిపారు. రూ. 6 లక్షల నగదు ఎత్తుకెళ్లారు. ఘటనలో రిషద్ కాలికి తూటా గాయమైంది. అతడిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి.. ఘటనాస్థలిలో సీసీటీవీ ఫుటేజీని సుల్తాన్ బజార్ పోలీసులు పరిశీలిస్తున్నారు. బైకుపై వచ్చిన ఇద్దరు దుండుగులు కాల్పులు జరిపి డబ్బు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు రిషద్‌ను నాంపల్లిలోని వస్త్ర వ్యాపారిగా గుర్తించారు. ఘటనాస్థలిని డీసీసీ శిల్పవల్లి పరిశీలించారు. క్లూస్ టీమ్స్ ఇప్పటికే ప్రాథమిక వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఉదయం 6:30 నుంచి 7 గంటల మధ్య ఘటన జరిగినట్లు మాకు సమాచారం అందింది. కాల్పులు జరిగిన వెంటనే అలర్ట్ అయ్యాం. నిందితుల కోసం ఐదు బృందాలు గాలిస్తున్నాయి. రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఇలా జరగడం దురదృష్టకరం. నిందితులు తప్పించుకోలేరని అన్నారు.

# చర్లపల్లి వద్ద విషాద ఘటన

**- తల్లీ ఇద్దరు పిల్లలు ఆత్మహత్య**

**- రైలుకింద పడి బలవన్మరణం**



**హైదరాబాద్,జనవరి31( వెలుతురు):**
నగరంలో విషాద ఘటన చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. రైలుకింద పడి ఓ కుటుంబం బలవన్మరణానికి పాల్పడింది. శనివారం తెల్లవారుజామున చర్లపల్లి – ఘట్కేసర్ రైల్వేస్టేషన్ల మధ్య ఈ ఘటన జరిగింది. ఎంఎంటీఎస్ డౌన్‌లైన్‌లో తల్లి, ఇద్దరు పిల్లలు ఆత్మహత్య చేసుకున్నట్టుగా రైల్వే పోలీసులు గుర్తించారు. మృతులు బోడుప్పల్ హరితహారం కాలనీకి చెందిన పిన్నింటి విజయశాంతి రెడ్డి, విశాల్ రెడ్డి, చైతన్య రెడ్డిగా తెలుస్తోంది. గూడ్స్ రైలు లోకో పైలట్ సమాచారంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం అందిన వెంటనే రైల్వే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని.. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుల వద్ద రైల్వే టికెట్లు, విలువైన వస్తువులు లేవని జీఆర్పీ పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబం ఆత్మహత్యకు గల కారణాలు ఏంటి? ఆర్థికపరమైన ఇబ్బందులేమైనా ఉన్నాయా? ఇంకా ఇతర కారణాలా? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కుటుంబం ఆత్మహత్యతో బోడుప్పల్ హరితహారం కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# దర్శి మున్సిపల్ కమిషనర్ ఇంట్లో ఎసిబి సోదాలు




**ఒంగోలు,జనవరి31( వెలుతురు):**
ప్రకాశం జిల్లా దర్శి మున్సిపల్ కమిషనర్ యాదల మహేశ్వర రావు ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. శనివారం తెల్లవారుజామున 4 గంటల నుంచి ఏసీబీ సోదాలు చేపట్టింది. దర్శి, నరసరావుపేటలోని మహేశ్వర రావు ఇళ్లలో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. అలాగే ఆయన బంధువులు, స్నేహితుల నివాసాల్లోనూ సోదాలు చేపట్టారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడగట్టుకున్నారని మున్సిపల్ కమిషనర్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే సోదాలు కొనసాగుతున్నాయి. దర్శి, నరసరావుపేట, గుంటూరు, వినుకొండ, సత్తెనపల్లి ప్రాంతాల్లో ఆరు ప్రత్యేక బృందాలతో ఏకకాలంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు ఏసీబీ అధికారులు. ఈ సోదాల్లో పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ డాక్యుమెంట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. మహేశ్వర రావు ఎంత మొత్తంలో అక్రమార్జన చేశారన్న వివరాలను ఏసీబీ అధికారులు వెలువరించే అవకాశముంది.

# గ్రూప్ వన్‌లోనూ సత్తా చాటిన సురేశ్



**అన్నమయ్య,జనవరి31( వెలుతురు):**
గ్రూప్–2 ఫలితాల్లో సత్తా చాటిన సురేష్ అనే యువకుడు శుక్రవారం రాత్రి విడుదలైన గ్రూప్–వన్ ఫలితా ల్లోనూ విజయకేతనం ఎగురవేశారు. అన్నమయ్య జిల్లా పెద్దతిప్పసముద్రం మండలం రాపూరివాండ్లపల్లి పంచాయతీ కొత్తపల్లికి చెందిన యదశంద్రం సిద్ధప్ప, సిద్ధమ్మ దంపతుల కుమారుడు సురేష్. ఈయన గత ప్రభుత్వంలో సచివాలయ కార్యదర్శిగా ఎంపిక య్యారు. ఆ ఉద్యోగం చేస్తూనే గ్రూప్ పరీక్షలకు సిద్ధమయ్యారు. తొలుత గ్రూప్–2 పరీక్షలు రాసి డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. అలాగే గ్రూప్–1 పరీక్షలూ రాసిన సురేష్ విజయం సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యారు.

# బడ్జెట్ ఆమోదంలో కాంగ్రెస్ విఫలం

**- మరోమారు అమెరికాకు తప్పని షట్‌డౌన్**

**వాషింగ్టన్,జనవరి31( వెలుతురు):**
అమెరికా ప్రభుత్వం మరోసారి షట్ డౌన్ అయింది. 2026 బడ్జెట్ ఆమోదానికి విధించిన గడువు అర్ధరాత్రితో ముగియడంతో ప్రభుత్వ కార్యకలాపాలు పాక్షికంగా నిలిచి పోనున్నట్లు అంతర్జాతీయ మీడియా శనివారం వెల్లడించింది. అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలను ఆమోదించడంలో కాంగ్రెస్ విఫలం కావడంతో ప్రభుత్వం మరోసారి షట్ డౌన్ లోకి వెళ్లిపోయింది. 2026 సంవత్సరానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను ఆమోదించడానికి అర్ధరాత్రి వరకూ గడువు ఉన్నా.. ఆ లోపు దాన్ని కాంగ్రెస్ ఆమోదించలేకపో యింది. ఈ నేపథ్యంలో నిర్ణీత గడువును కాంగ్రెస్ దాటవేయడంతో ప్రభుత్వం శనివారం పాక్షికంగా షట్ డౌన్ అయింది. దీంతో పలు సేవలు నిలిచిపోబోతు న్నాయి. షట్‌డౌన్ స్వల్పకాలికంగా ఉండవచ్చని సెనేటర్లు చెబుతు న్నారు. మరోవైపు గడువుకు ముందు బడ్జెట్ పై ఎలాంటి ఒప్పందం కుదరకపోవడంతో, తాత్కాలిక లేదా పూర్తి–సంవత్సర నిధుల చర్యను కాంగ్రెస్ ఆమోదించే వరకు కీలకం కాని పలు ప్రభుత్వ కార్యకలాపాల్ని నిలిపేస్తున్నారు. సభ తిరిగి సమావేశం అయ్యాక సెనేట్ మద్దతు ఉన్న ఒప్పందాన్ని ఆమోదించడానికి తగినంత మద్దతును కూడగట్టడానికి చట్టసభ సభ్యులు ప్రయత్నాలు




కొనసాగిస్తున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో ?. అమెరికాలో దాదాపు మూడో వంతు ప్రభుత్వ కార్యకలాపాలు ప్రభావితమయ్యాయి. విద్య, ఆరోగ్యం, గృహ నిర్మాణం, రక్షణను నిర్వహించే అనేక ఏజెన్సీలలో షట్‌డౌన్ చర్యలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ విభాగాలు రాత్రికి రాత్రే షట్‌డౌన్ ప్రణాళికలను అమలు చేయడం ప్రారంభించాలని భావించాయి. కానీ ఇది తాత్కాలికమేనన్న అంచనాలతో ఆ ప్రతిపాదన విరమించుకున్నాయి. వచ్చే వారం ప్రారంభంలో కాంగ్రెస్ ఊహించిన విధంగా ప్యాకేజీని ఆమోదిస్తే, కొన్ని రోజుల్లో నిధుల పునరుద్ధరణ ఉంటుందని అంచనా వేస్తున్నారు. షట్‌డౌన్ కొనసాగితే మాత్రం పదివేల మంది ప్రభుత్వ కార్మికులు జీతం లేని సెలవును ఎదుర్కోవలసి రావచ్చు, లేదా నిధులు అందేవరకు జీతం లేకుండా పని చేయాల్సి రావచ్చు.

# అమెరికాతో ఒప్పందంపై తొందరలేదు

**- ఇయూతో ఒప్పందంతో దేశానికి మేలు**

**- అమలయ్యే తేదీని త్వరలో ప్రకటిస్తాం**

**- వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ వెల్లడి**

**న్యూఢిల్లీ,జనవరి31( వెలుతురు):**
ఇటీవల భారత్ యూరోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ పరిణామం తర్వాత అమెరికాతో కూడా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారత్ కుదుర్చుకుంటుందా? అనే ప్రశ్నకు భారత వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ లేదని జవాబిచ్చారు. ఆయన ఓ జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు. రష్యాతో చమురును కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై అమెరికా 50 శాతం పన్నుల్ని విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అమెరికా బెదిరింపులకు లొంగి.. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి భారత్ లొంగిపోయిందనే వార్తలొచ్చాయి. అయితే.. అమెరికాతో వాణిజ్య ఒప్పందం ముగింపు దిశగా సాగుతుందని పీయుష్ గోయల్ తాజాగా అన్నారు. ఇయుతో భారత్ కుదుర్చుకున్నది మంచి ఒప్పందం. ఈ ఒప్పందం విషయంలో మేము చాలా చురుగ్గా పాల్గొన్నాము. ఈ ఒప్పందం విషయంలో ఇరుపక్షాలు సంతృప్తి చెందాయి. ఈ ఒప్పందం ఎప్పుడు అమల్లోకి వస్తుందో తేదీని త్వరలో



ప్రకటించనున్నట్లు ఆయన ఈ ఇంటర్వ్యూలో చెప్పారు. ÷ాగా, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం చేసుకుం టుందా? అని ప్రశ్నించగా.. అమెరికాతో ఒప్పందం విష యంలో కానీ.. ఆ దేశంతో పరిష్కరించుకోవాల్సిన సమస్య లు కానీ ఏమీ లేవని నేనకుటున్నాను. కానీ ప్రస్తుతం మేము అమెరికాతో ఒప్పందం చేసుకోకూడదని అనుకుంటున్నాము. ఆ దేశంతో ఒప్పందం ముగించాలనే ఆలోచిస్తున్నాము అని గోయల్ అన్నారు. ÷నడా ప్రధాని మార్క్ కార్నీ ఈ ఏడాది మార్చిలో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో కెనడాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే అవకాశముందని గోయల్ తెలిపారు.

# వందశాతం ఇంటిపన్ను వసూలు

**- గ్రామకార్యదర్శిని అభినందించిన అధికారులు**

**కోనసీమ,జనవరి31( వెలుతురు):**
గ్రామపంచాయతీ ఇంటి పన్నుల వసూళ్లలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ఆ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ చెల్లింపు విధానం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ప్రతి ఇంటి యజమానికి ఒక ప్రత్యేక అసెస్మెంట్ నెంబర్ కేటాయించి నేరుగా చెల్లింపు జరిపే ఈ విధానం 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టారు. అయితే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలోని నవాబుపేట గ్రామం నూరు శాతం ఆన్ లైన్ లో పన్నులు వసూలు చేసి జిల్లాలో ప్రధమ స్థానంలో నిలిచింది. గ్రామం చిన్నదైనప్పటికీ అందర్నీ ఒప్పించి ఇలా వసూలు చేయగలిగారు. ఆ గ్రామ పంచాయతీ గ్రేడ్–4 కార్యదర్శి వాతాడ హనుమ ఈ పన్నుల వసూళ్ళలో కీలక పాత్ర పోషించారు. 318 ఇళ్లు గల ఆ గ్రామంలో ఈ ఏడాది ఇంటిపన్ను డిమాండ్ రూ.2,06,560 కాగా అంతకు ముందు సంవత్సరాల బకాయిలు మరో రూ. 52,711 ఉన్నాయి. మొత్తం ఈ సొమ్ము రూ.2,59,271 లను జనవరి 8 నాటికే వసూళ్లు చేశారు. అందుకనే గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆ గ్రామాన్ని ఉత్తమ పంచాయతీగా ఎంపిక చేసారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ చేతుల మీదుగా పంచాయతీ కార్యదర్శి హనుమ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. అయితే ఆ గ్రామ సర్పంచ్ సూరంపూడి ముత్యాలమ్మ ఈనెల 6న అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఉప సర్పంచ్ నూకపెయ్య సురేఖకు ఇంచార్జ్ సర్పంచ్ బాధ్యతలు ఇవ్వనున్నారు. ఇది ఇలా ఉండగా నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేసి జిల్లాకే ఆదర్శంగా నిలిచిన పంచాయతీ కార్యదర్శి హనుమను ఉపసర్పంచ్ సురేఖతో పాటు మాజీ సర్పంచ్ బక్కా గురుచంద్ర స్వరూప్, మాజీ ఉప సర్పంచ్ నామాల సత్తిబాబు, నేత సూరంపూడి ఆనంద్, ఎంపీడీవో ఏ.రాజు,డిప్యూటీ ఎంపిడివొ(జిఎస్‌డబ్ల్యుఎస్) ఎస్.వీర్రాజు, తదితరులు శనివారం అభినందించారు.

# హెడ్ కానిస్టేబుల్ కూతురు డిఎస్పీ

**- గ్రూప్ వన్‌లో విజయం సాధించిన అంజన**



**భీమవరం,జనవరి31( వెలుతురు):**
పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన గురుజు లక్ష్మీ అంజన గ్రూప్ 1 లో విజయం సాధించి డిఎస్పీ గా ఎంపికయ్యారు. తండ్రి దివాకర్ హెడ్ కానిస్టేబుల్ గా ప్రస్తుతం భీమవరం రూరల్ సర్కిల్ కార్యాలయంలో రైటర్ గా పని చేస్తున్నారు. తల్లి హేమలత ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తున్నారు. అంజన భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేసి సివిల్స్ కు శిక్షణ పొందుతున్నారు. గతంలో ఇంటర్వ్యూ వరకు వెళ్లి 13 మార్కుల తేడాతో అవకాశం కోల్పోయారు. అయినా పట్టుదలతో ఇప్పుడు గ్రూప్ 1 లో విజయం సాధించారు. తను పనిచేసే పోలీస్ శాఖలో కుమార్తె డిఎస్పీ గా ఎంపిక కావడం పట్ల దివాకర్ అమితానందం వ్యక్తం చేస్తున్నారు. ఈమెను పలువురు పోలీసు అధికారులు అభినందిస్తున్నారు.

# పవార్ ఫ్యామిలీ ఒక్కటవుతుందా

**ముంబై, జనవరి31( వెలుతురు):**
ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ అకాల మరణంతో మహారాష్ట్ర రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ లోని అజిత్ పవార్ వర్గం, శరద్ పవార్ వర్గం విలీనం త్వరలో జరుగుతుందని భావిస్తున్నారు. పవార్ కుటుంబం తీసుకున్న చర్య దీనిని సూచిస్తుంది. అజిత్ పవార్ రాజకీయ వారసుడికి సంబంధించిన నిర్ణయం ఇప్పుడు పవార్ కుటుంబ స్థాయిలో జరుగుతుందని వర్గాలు తెలిపాయి. తదుపరి మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎవరు అనేది శరద్ పవార్ నిర్ణయిస్తారని సమాచారం.ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకోవడానికి రెండు కుటుంబాలు కలిసి సమావేశం కావడానికి సన్నాహాలు చేస్తున్నాయి. ఈ అంశంపై నేడు లేదా రేపు, అంటే రాబోయే రెండు రోజుల్లో వివరణాత్మక చర్చ జరిగే అవకాశం ఉంది. రెండు పార్టీల మధ్య విలీనం కూడా ప్రకటించవచ్చని భావిస్తున్నారు. మరోవైపు, పార్టీ ఆదేశాన్ని సునేత్రా పవార్‌కు అప్పగించాలనే డిమాండ్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకుల నుండి తీవ్రమైంది. ఈ విషయంలో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు ప్రతిపాదన ఇవ్వడానికి ఎన్‌సిపి నాయకులు సిద్ధమయ్యారు.ఎన్‌సిపి నాయకులు అందరు కలిసి మధ్యాహ్నం ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ నివాసంలో కలుసుకున్నారు. ఈ విషయంలో సీనియర్ నాయకుడు ఛగన్ భుజ్‌బల్ కూడా ముఖ్యమంత్రిని కలుశారు. ఇక్కడ భవిష్యత్తు రాజకీయ వ్యూహం, నాయకత్వం గురించి చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ప్రస్తుత వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్ పటేల్‌ను ఎన్‌సిపి జాతీయ అధ్యక్షుడిగా నియమించాలని ఎన్‌సిపి నాయకులు ప్రతిపాదించారు. ఇదిలావుంటే, అజిత్ పవార్ బతికి ఉంటే, మహారాష్ట్రలో పెద్ద రాజకీయ మార్పు వచ్చి ఉండేది, సన్నాహాలు కూడా పూర్తయ్యాయిమరోవైపు పవార్ కుటుంబం అంగీకరించిన పేరు భవిష్యత్ రాజకీయ నిర్ణయాన్ని నిర్ణయిస్తుందని భావిస్తున్నారు. మహాయుతి ప్రభుత్వంలో అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు ఆర్థిక, ఎక్సైజ్, క్రీడా శాఖలను కూడా నిర్వహించారు. ఇప్పుడు, ఈ శాఖల బాధ్యతలను ఎవరికి అప్పగించాలి. పార్టీ జాతీయ నాయకత్వం ఎవరికి అప్పగించాలనే దానిపై నాయకులలో చర్చలు జరుగుతున్నాయి.

# వైఎస్ ఫ్యామిలీ లో పాలిటిక్స్

## అన్నా, చెల్లెల్ల పాదయాత్ర

**కడప, జనవరి31( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ రాజకీయ క్షేత్రం త్వరలో ఒక అరుదైన మరియు అత్యంత ఆసక్తికరమైన ఘట్టానికి వేదిక కాబోతోంది. వైఎస్సార్ వారసత్వ పోటీలో ఉన్న అన్నాచెల్లెళ్లు జగన్ మోహన్ రెడ్డి , వైఎస్ షర్మిల పోటాపోటీగా పాదయాత్రలకు సిద్దమవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పాదయాత్ర అనేది కేవలం ఒక ప్రచారం మాత్రమే కాదు, అది అధికార పీఠాన్ని అధిరోహించడానికి ఒక సెంటిమెంట్ , బలమైన అస్త్రం. గతంలో వైఎస్సార్, ఆ తర్వాత జగన్, షర్మిల , లోకేష్ అందరూ దీని ద్వారానే ప్రజలకు దగ్గరయ్యారు.మరోసారి అధికారం కోసం జగన్ తన పాదయాత్రను ఏడాదిన్నర ముందే ప్రకటించడం వెనుక వ్యూహాత్మక కారణాలు ఉన్నట్లు కనిపిస్తోంది. షర్మిల ఏపీ కాంగ్రెస్ పగ్గాలు చేపట్టినప్పటి నుండి వైఎస్సార్ అభిమానులను తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. షర్మిల కూడా పాదయాత్రకు సన్నద్ధమవుతున్నారనే సమాచారంతోనే, జగన్ ముందస్తుగా తన యాత్రను ప్రకటించి హైప్ ను తన వైపుకు తిప్పుకోవాలని చూస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.సాధారణంగా ఏదైనా భారీ కార్యక్రమాన్ని ముందుగా ప్రకటిస్తే దానికి ఉండే క్రేజ్ తగ్గుతుంది. అయినప్పటికీ జగన్ ఈ సాహసం చేయడం



వెనుక షర్మిల అడుగులను నియంత్రించే ఉద్దేశం ఉండవచ్చని చర్చ జరుగుతోంది. జగన్ యాత్రను ప్రకటించిన తర్వాత షర్మిల కూడా అదే బాట పడితే, ఆమె జగన్‌ను అనుసరిస్తున్నారనే ముద్ర పడే అవకాశం ఉంది. అయితే, షర్మిల ఈ విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. జగన్ ప్రకటించారనే నెపంతో ఆగిపోకుండా, తనదైన శైలిలో ప్రజల్లోకి వెళ్లేందుకు ఆమె ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఒకే సమయంలో అన్నాచెల్లెళ్లు ఇద్దరూ రోడ్లపైకి వస్తే ఏపీ రాజకీయం రెండు గ్రూపులుగా విడిపోయే అవకాశం ఉంది.జగన్ పాదయాత్ర ప్రధానంగా గత ఎన్నికల్లో కోల్పోయిన ప్రజాధారణను తిరిగి సంపాదించుకోవడానికి, అలాగే తన కేడర్‌లో ఉత్సాహం నింపడానికి ఉద్దేశించినది. కానీ షర్మిల వ్యూహం వేరుగా ఉంది. ఆమె జగన్ వైఫల్యాలను ఎండగట్టడమే కాకుండా, నిజమైన వైఎస్సార్ వారసురాలు నేనే అని నిరూపించుకోవాలని చూస్తున్నారు. తాజాగా ఆమె విజయవాడలో జగన్ నైజంపై చేసిన విమర్శలు దీనికి సంకేతం. జగన్ యాత్ర ప్రకటించడంపై ఆమె వేసిన సెటైర్లు చూస్తుంటే, పాదయాత్రలో ఆమె జగన్‌ను మరింత వ్యక్తిగతంగా, రాజకీయంగా ఇరకాటంలో పెట్టే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. జగన్ తన పాదయాత్ర ద్వారా తన సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేయాలని చూస్తుంటే, షర్మిల మాత్రం ఆ పథకాల అమలులో జరిగిన లోపాలను, జగన్ పాలనలోని లోపాలను ఎత్తిచూపే అవకాశాలు ఉన్నాయి. ఒకప్పుడు జగన్ కోసం షర్మిల పాదయాత్ర చేశారు. జగనన్న వదిలిన బాణాన్ని అని గర్వంగా చెప్పుకున్నారు. కానీ ఇప్పుడు అదే బాణం జగన్‌ను గురి పెడుతోంది. ఒకే రాష్ట్రంలో, ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు నేతలు, ఒకే లక్ష్యం కోసం వేర్వేరుగా పాదయాత్రలు చేయడం భారత రాజకీయ చరిత్రలో ఒక అరుదైన ఘట్టం కాబోతోంది. వీరిద్దరి మధ్య పోరాటమే రాబోయే ఎన్నికల వరకు ఏపీ రాజకీయాల్లో హైలైట్ కానుంది. ప్రజలు ఎవరికి వారసత్వం కట్టబెడతారో వేచి చూడాలి.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com